ఎమ్మిగనూరులో అంతర్రాష్ట్ర ఎద్దుల బండలాగుడు పోటీలు

ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి.. నీలకంఠేశ్వరుడి జాతరను పురస్కరించుకుని..



ఒంగోలు ఎద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

7

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

కర్నూలు

16

శనివారం 6 జనవరి 2018



బాదేస్తున్నారు



» జీఎస్టీ పేరిట ఎమ్మార్పీపై అదనంగా వసూలు

» మోసం చేస్తున్న కొందరు వ్యాపారులు

» నామమాత్రంగా అధికారుల తనిఖీలు

● సిద్ధరామయ్య ఓ ప్రైవేట్ ఉద్యోగి. డీవీడీ ప్లేయర్‌ను కొనుగోలు చేశాడు. దానిపై ఎమ్మార్పీ రూ.5.500 ఉంది. ఎమ్మార్పీలోనే జీఎస్టీ కలిసి ఉంటుందని కేంద్రం పోర్టల్‌లో స్పష్టంగా పేర్కొంది. అయితే దుకాణదారుడు మాత్రం ఎమ్మార్పీపై 5 శాతం జీఎస్టీ పేరిట రూ.275 అదనంగా ముక్కుపిండి వసూలు చేశాడు.

● చిన్నమాదన్న గుమస్తా. సరుకుల కోసం సూపర్‌మార్కెట్‌కు వెళ్లాడు. ప్రతిసారీ సరుకులకు దాదాపు రూ.1350 అయ్యేది. ఈసారి రూ.1425 అయింది. ఇదేమని అడిగితే జీఎస్టీ వేశామని నిర్వాహకుడు చెప్పాడు. బిల్లు అడిగినా ఇవ్వలేదు. మాదన్న ఇంటికెళ్లి యజమానికి చెబితే.. బిల్లు కావాలంటూ ఎగిరిపడ్డాడు.

జీఎస్టీ ప్రారంభమై ఏడు నెలలు అవుతున్నా విధివిధానాలపై ఇప్పటికీ స్పష్టత లేదు. దీంతో కొందరు వ్యాపారులు వినియోగదారులను అడ్డంగా దోచుకుంటున్నారు. ఎమ్మార్పీపై అదనంగా వసూలు చేస్తున్నారు.

8



పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఏర్పాట్లు పకడ్బందీగా 6

చేయాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్
- ఎస్పీతో కలిసి ఏర్పాట్ల పరిశీలన
- డ్రోన్ కెమెరాలతో పటిష్ఠమైన నిఘా
- జాగిలాలతో విస్తృత తనిఖీలు

పిచ్చికుక్క 3
స్వైరవిహారం



క్షతగాత్రులు

సంపద సృష్టి కేంద్రాలకు అవరోధాలు.. చెత్త రహిత గ్రామాల లక్ష్యం ఎప్పుడో?

హరిత కేంద్రాలుగా మార్పు కలే.. అడుగడుగునా పనులకు ఆటంకాలు

బిల్లుల చెల్లింపులోనూ ఎనలేని జాప్యం.. 10 శాతం కూడా పూర్తికాని నిర్మాణాలు

నంద్యాల మండలం రైతునగరం పంచాయతీలో చెత్తతో సంపద సృష్టి కేంద్రం పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. గత ఏడాది జూలై 13న గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్ దీనికి భూమి పూజ చేశారు. వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిలప్రియ, ప్రస్తుత శాసన మండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ భూమి పూజలో పాల్గొన్నారు. నలుగురు మంత్రులు భూమి పూజ చేసిన ఈ కేంద్రం ఏడు నెలలు గడిచినా పూర్తి కాలేదు. జాతీయ రహదారి పక్కనే నిర్మిస్తున్న ఈ కేంద్రం సమీపంలో నివాస, వాణిజ్య పరమైన కట్టడాలు లేకున్నా కొందరు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ అడ్డంకులు తొలగించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టకపోవడంతో పిల్లర్లు దిష్టిబొమ్మల్లా కనిపిస్తున్నాయి. జిల్లాలో చెత్తతో సంపద సృష్టి కేంద్రాలు పది శాతం కూడా పూర్తి కాలేదు. దీంతో లక్ష్యం సాధించడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

9

పూర్తయ్యేదెన్నడు?



నార్లపురం సమీపంలోని వంక ఇసుక



3

ఇసుకాసురులు!

- మాఫియా గుప్పిట్లో వంకల ఇసుక
- అనుమతులు లేకున్నా తవ్వకాలు
- రెచ్చిపోతున్న అక్రమార్కులు
- తమ్ముళ్ల మధ్య చిచ్చురేపిన ఇసుక
- వెల్దుర్తి మండలంలో వ్యక్తిపై వేటకొడవళ్లతో హత్యాయత్నం

ఒక టీఎంసీ ఇచ్చారు

తుంగభద్ర డ్యాం నుంచి విడుదలకు ఉత్తర్వులు

నేటి నుంచి రోజూ వెయ్యి క్యూసెక్కులు

6

గీతా వ్యాఖ్యాత

- ఆధ్యాత్మిక ప్రవచనాల్లో దిట్ట గురూజీ రామశేషయ్య
- 18 ఏళ్లుగా భగవద్గీత, భజ గోవిందం వ్యాఖ్యానం
- ధార్మిక ప్రవచనాలతో గురూజీగా గుర్తింపు

బనగానపల్లె రూరల్, జనవరి 5: సకల కర్తవ్య కర్మలను నాకు సమర్పించినన్నే శరణు కోరుము. అన్ని పాపాల నుంచి నిన్ను విముక్తి చేసెదను. ఇక నీకు శోకించే అవసరముండదు.. అని శ్రీకృష్ణుడు భగవద్గీత చివర చెప్పాడు.. 18 అధ్యాయాలు.. 700 శ్లోకాలు ఉన్న భగవద్గీత భారతీయ ఆధ్యాత్మికతకు చిరునామా.. భారతదేశంలోని అన్ని సిద్ధాంతాల, సాంప్రదాయాల కూడలి. అలాంటి గీతా సారాన్ని 18ఏళ్లుగా ప్రజలకు వివరిస్తూ, తన ఆధ్యాత్మిక ప్రసంగాలతో ప్రజలను భక్తి వైపు అడుగులు వేయిస్తున్నారు రామశేషయ్య. అందరినీ ఆకట్టుకొనేలా ధార్మిక ప్రవచనాలు వినిపిస్తూ గురూజీ అని పిలిపించుకుంటున్నారు.

ఆధ్యాత్మిక సేవలో 18 ఏళ్లు : జిల్లాలోని సంజామల మండలం ఆకుమల్ల గ్రామానికి చెందిన వైష్ణవ బాలశేషయ్య, వేంకటరమణమ్మ దంపతుల కుమారుడు వైష్ణవ రామశేషయ్య. తిరుపతి వేంకటేశ్వర యూనివర్శిటీలో ఎం.ఎ(హిందీ) చదివారు. బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ లెక్చరర్‌గా పని చేస్తూ 1999లో పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి ఆధ్యాత్మిక సేవ మొదలు పెట్టారు. ఆయనకు ధార్మిక సాహిత్యం, సంస్కృత భాషపై మంచి పట్టు ఉంది. ఎన్నో ఆధ్యాత్మిక గ్రంథాలు, జగద్గురు శంకరాచార్య స్వామి అద్వైత వేదాంతాన్ని నిశితంగా అధ్యయనం చేశారు. దీంతో 18 ఏళ్ల నుంచి నిరంతరాయంగా ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తూ అందరి మన్నన పొందుతున్నారు. బనగానపల్లె కేంద్రంగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా భగవద్గీత, ఉపనిషత్తులు, వివేకచూడామణి, భజగోవిందం, రామాయణం, మహా భాగవతాలపై ప్రవచనాలు వినిపిస్తూ గుర్తింపు సంపాదించుకున్నారు. ప్రతి ఆదివారం బనగానపల్లెలో వీరబ్రహ్మం గారి చింతమానుమఠంలో, ప్రతి సోమవారం రవ్వల కొండలోని మునుస్వామి మఠం, ఆంజనేయస్వామి, అయ్యప్పస్వామి దేవాలయాల్లో, మహానంది జన శంకర్ తపోవన ఆశ్రమం, ఆళ్లగడ్డ శంకరానంద ఆశ్రమం, గుళ్లదూర్తి చిన్నమ్మ ఆశ్రమంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపిస్తున్నారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూ ధర్మ ప్రచార పరిషత్తులో ఉపన్యాసకులుగా గ్రామాల్లో ధార్మిక ప్రవచనాలు చేస్తున్నారు.


ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న గురూజీ రామశేషయ్య


రామశేషయ్యను సన్మానిస్తున్న భక్తులు

రచనలు.. సమీక్షలు: రామశేషయ్య గీతా మందారాలు అనే పుస్తకం రాశారు. ఆధ్యాత్మిక పాటలు రాశారు. చాగలమర్రి శివరామరాజు మహర్షి దయానంద ప్రబంధం, తిరుపతి రామాచారి భక్తి గ్రంథాలు, హైదరాబాద్ జనార్దన స్వామి భక్తి శతకాలపై సమీక్షలు చేశారు. 72 గంటలపాటు భగవద్గీత వ్యాఖ్యానం, భజగోవిందం వ్యాఖ్యానాలతో సీడీలు రూపొందించారు. అలాగే బనగానపల్లె అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థలో కార్యదర్శిగా సేవలందిస్తున్నారు.

గురూజీగా బిరుదు: గురుపూజోత్సవం రోజు రామశేషయ్యకు సన్మానం చేసి గురూజీ అనే బిరుదు ఇచ్చారు. అప్పటి నుంచి అందరూ ఆయన్ను గురూజీ రామశేషయ్యగా పిలుస్తున్నారు. మునిస్వామి మఠంలో రూపాయ నాణేలతో ఒకసారి, భగవద్గీత పుస్తకాలతో మరోసారి రామశేషయ్యకు తులాభారం నిర్వహించి సత్కరించారు.

ఆధ్యాత్మిక భావాలు పెంచడమే లక్ష్యం



ఉద్యోగ బాధ్యతల నుంచి 1999లో పదవీవిరమణ పొందాను. సమాజంలో అసమానతలు, పరస్పర ద్వేష భావాలు, స్వార్థచింతన, స్త్రీల పట్ల అమానుషత్వం, అమానవీయత పెరిగిపోతున్నాయి. ఆధ్యాత్మిక భావాలు పెంచడం వల్ల కనీసం ఒక శాతం మేరకైనా మార్పు తీసుకరావచ్చనే ఆలోచనతో అటువైపు అడుగులు వేశాను. ధార్మిక, ఆధ్మాత్మిక సేవలందించడానికి భగవద్గీత ప్రవచనాలు చాలా మంచి మార్గం.

- గురూజీ రామశేషయ్య

నేటి నుంచి శివదీక్షలు

- ఫిబ్రవరి 6 నుంచి శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం, జనవరి 5: శ్రీశైలంలో శివదీక్షలు ఆరంభం కానున్నాయి. శనివారం నుంచి 40రోజుల(మండలం)శివదీక్ష, 26నుంచి 21రోజుల(అర్ధ మండలం)శివదీక్ష స్వీకరించే తేదీలు శ్రీశైలదేవస్థానం ఖరారు చేసింది. శివ స్వాములు ఫిబ్రవరి 15వ తేదీ మహా శివరాత్రి పర్వదినం రోజున దీక్షా విరమణ చేస్తారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల భక్తులు సైతం లక్షలాదిగా మల్లన్న దీక్ష స్వీకరిస్తారు. ఫిబ్రవరి 6నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా లక్షలాది మంది భక్తులు శనివారం నుంచి 40 రోజుల శివదీక్ష స్వీకరించనున్నారు.

రేపటినుంచి చెన్నైలో మల్లన్న ధర్మప్రచార కార్యక్రమం


మల్లన్న ధర్మప్రచార రథానికి ప్రత్యేక పూజలు

శ్రీశైలం, జనవరి 5: శ్రీశైలదేవస్థానం ఆదివారం చెన్నై నగరంలో హిందూధర్మప్రచార కార్యక్రమం నిర్వహించనుంది. ఈమేరకు మల్లన్న ధర్మప్రచార రథం శుక్రవారం శ్రీశైలం నుంచి బయలుదేరి వెళ్లింది. ఈమేరకు ఆలయ గంగాధర మండపం వద్ద ఉదయం ధర్మప్రచార రథానికి దేవస్థానం అధికారులు, అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకళ్యాణార్థం ఆదివారం చెన్నైలో శివపార్వతుల కల్యాణోత్సవం, భ్రమరాంబదేవి కుంకుమ పూజ, ద్వంద్వ దైవకార్యాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.

అనర్గళం

- మధుర వాక్ వసంతుడు దీవి హయగ్రీవాచార్యులు
- వెయ్యికిపైగా వ్యాఖ్యానాలు, ప్రవచనాలు
- నవ విధ పురస్కారాలు ఆయన సొంతం


2016లో సీఎం చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటూ..

నంద్యాల(కల్చరల్), జనవరి 5: దీవి హయగ్రీవాచార్యులు మాటలతో వసంతాలు కురిపిస్తారు. శ్రోతలను మంత్ర ముగ్ధులను చేస్తారు. మూడు దశాబ్దాలుగా సంస్కృత ఉపన్యాసకుడిగా పనిచేసి నంద్యాల నేషనల్ జూనియర్ కళాశాలలో 2017 ఆగస్టు 31న పదవీ విరమణ చేశారు.

విద్య, ఉద్యోగం: డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు 1957 ఆగస్టు 15న పుష్పవల్లి, శ్రీకృష్ణస్వామి అయ్యంగార్ దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య గుంటూరు జిల్లా రేపల్లి మండలము నల్లూరులో చదివారు. ఎంఏ తెలుగు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి, సంస్కృతంలో ఎంఏ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి, సంస్కృతంలో బీఈడీ తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠంలో చేశారు. వైఖానస ఆగమం అనే అంశంపై ఆచార్య టి.ప్రతాప్ ఆధ్వర్యంలో ఎస్వీయూ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 1987 నుంచి నేషనల్ జూనియర్, డిగ్రీ కళాశాలలో 2017 వరకు పని చేసి ఆగస్టు 31న పదవీ విరమణ చేశారు.

నవ విధ పురస్కారాలు

- నంద్యాలలో చండీయాగంలో వ్యాఖ్యానం చేసినందుకు పెసరవాయి సిద్ధాంతిచే మధుర వాగ్ వసంతుడనే బిరుదు అందుకున్నారు.
- గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ సాహిత్య సమ్మేళనాలలో గెలివి వెంకటసుబ్బయ్యచే ప్రవచన సుధాకర బిరుదు అందుకున్నారు.
- తెనాలి లలిత కళా సమాఖ్య ఆధ్వర్యంలో వ్యాఖ్యాన రత్నాకర బిరుదు పొందారు.
- నంద్యాల బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో వాక్ సుధానిధి బిరుదు అందుకున్నారు.

పురస్కారాలు

- శ్రీనాథ పీఠం గుంటూరు మారెళ్ళ హనుమంతరావుచే సాహితీ పురస్కారం
- పొన్నూరు రసజ్ఞ సేవా సమితివారిచే ఉపన్యాస సుధాసింధు పురస్కారం పొందారు.
- టీటీడీ వారి ఆస్థాన మండపంలో మడంచాకం శ్రీనివాస్ భట్టాచార్యులచే మధురోపన్యాసిక బిరుదు పొందారు.

పలు ప్రసంగాలు

తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాలు, శ్రీశైలం, మహానంది, ద్వారకా తిరుమల, యాదగిరిగుట్ట, అహోబిలం లాంటి క్షేత్రాల్లో దేవతల కళ్యాణోత్సవాల్లో వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

వ్యాసాలు

సప్తగిరి, శ్రీశైలప్రభ, వైభానస ప్రజ్ఞ, సుధావాణి ఇలా 100కుపైగా మాసపత్రికలలో వ్యాసాలు రాశారు. విజయవాడ, కర్నూలు, కడప, విశాఖపట్నం రేడియో కేంద్రాల్లో 15కుపైగా కవి సమ్మేళనాల్లో పాల్గొన్నారు.

బంగారు కంకణం

2017లో పదవీ విరమణ సందర్భంగా నేషనల్ కళాశాలల పూర్వ విద్యార్థుల తరపున కళాశాల చైర్మన్ డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ చేతుల మీదుగా బంగారు కంకణం అందుకున్నారు.




వ్యాఖ్యాతగా దీవి హయగ్రీవాచార్యులు, ఎంపీ ఎస్పీవైరెడ్డి చేతుల మీదుగా సన్మానం అందుకుంటూ.. డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్‌చే బంగారు కంకణ ప్రదానం

కానాలలో కొండచిలువలు

కర్రలతో కొట్టి చంపిన గ్రామస్థులు

సంజామల, జనవరి 5: సంజామల మండలం కానాల గ్రామంలో శుక్రవారం రెండు కొండ చిలువలు కన్పించాయి. బీసీ కాలనీ వద్ద మునిరెడ్డి అనే రైతు బీడు భూమిలో దాదాపు 12 అడుగుల పొడవు ఉన్న ఇవి కోళ్లను మింగి కదలలేకుండా ఉండిపోయాయి. కాలనీవాసులు చూసి వాటిని కట్టెలతో కొట్టి చంపారు. కాలనీ మధ్యలో ఉన్న బీడు భూముల్లో పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రంగా ఉంచాలని గ్రామస్థులు కోరుతున్నారు.



కొండ చిలువలను చూపుతున్న గ్రామస్థులు

14 మందిని కరిచిన పిచ్చికుక్క

● బాధితులను పరామర్శించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత



ఆసుపత్రికి వచ్చిన బాధితులు

కల్లూరు, జనవరి 5: కల్లూరు మండలం ఏ.గోకులపాడులో శుక్రవారం తెల్లవారుజామున పిచ్చికుక్క గ్రామస్థులను కరిచింది. బహిర్భూమికి బయటికి వచ్చిన వారిని, పనులకు వెళ్తున్న వారిపై దాడి చేసింది. తీవ్ర గాయాలు కావడంతో వారిని గ్రామస్థులు 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గ్రామంలో ఓ రైతుకు చెందిన రెండు ఆవులను కూడా పిచ్చికుక్క కరిచింది. చివరకు గ్రామస్థులు దాన్ని వెంటాడి చంపి, గ్రామపొలిమేరలో పాతిపెట్టారు.

బాధితులను పరామర్శించిన గౌరు చరిత

పిచ్చికుక్క దాడిలో గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పరామర్శించారు. ఆమె మాజీ ఎంపీపీ బాలవెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ ఎం.లక్ష్మివరదారెడ్డి ఉన్నారు.



గాయపడ్డవారిని పరామర్శిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

అంగన్‌వాడీ టీచర్ ఆత్మహత్యాయత్నం

ఆదోని, జనవరి 5: మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో పోలీస్ స్టేషన్ ఎదుట అంగన్‌వాడీ టీచర్ అనంతలక్ష్మి తన వెంట తెచ్చుకున్న పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కానిస్టేబుల్ ఖాజా ఆమెను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యుడు పురుగుమందును కక్కించి మెరుగైన వైద్యం కోసం ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. డీలర్ హుసేనమ్మ తనను వేధిస్తుండడంతో భరించలేక ఆత్మహతాయత్నానికి పాల్పడ్డాడని సూసైడ్ నోట్‌లో పేర్కొంది. హుసేనమ్మపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హుసేన్‌బాషా తెలిపారు.

ఇసుకాసురులు!

» మాఫియా గుప్పిట్లో వంకల ఇసుక
» అనుమతులు లేకున్నా తవ్వకాలు
» వెల్దుర్తిలో రెచ్చిపోతున్న అక్రమార్కులు

డోన్, జనవరి 5: ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. అనుమతులు లేకున్నా.. వంకల ఇసుకను ఖాళీ చేస్తున్నారు. వెల్దుర్తి ప్రాంతంలో ఇసుక అక్రమ తరలింపునకు అడ్డుఅదుపూ లేకుండా పోయింది. ప్రతి నెలా రూ.లక్షలు అక్రమార్జిస్తున్నారు. అయినా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. వెల్దుర్తి సమీపంలోని నార్లపురం, బొమ్మిరెడ్డిపల్లె, మల్లెపల్లి గ్రామాలకు ఇసుక వంకలు ఉన్నాయి. ఈ వంకలు హంద్రీ వరకు విస్తరించి ఉన్నాయి. ఈ ఇసుకే ఇసుకాసురులకు కాసులు కురిపిస్తోంది. వంకల ఇసుకను తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేవు. అయినా ఎంత పిండితే.. అంత ఇసుక అన్న చందంగా వంకల ఇసుకను మింగేస్తున్నారు. వంకల్లో లభించే ఇసుక ట్రాక్టర్‌కు రూ.2,200 నుంచి రూ.2,800 వరకు రేటు నిర్ణయించారు. ప్రతిరోజూ అక్కడి వంకల నుంచి 30 నుంచి 40ట్రాక్టర్ల ఇసుక తరలిపోతోంది. వెల్దుర్తితోపాటు బేతంచెర్ల ప్రాంతాలకు తరలిస్తున్నారు. రహస్య ప్రదేశాల్లో నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు అడ్డదారుల్లో తరలిస్తున్నారన్న విమర్శలున్నాయి.

చోద్యం చూస్తున్న అధికారులు

వంకల ఇసుకను మాఫియా కొల్లగొడుతున్నా.. సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగానే ఇసుకను ఇవ్వాలని నిర్ణయించింది. అయితే ఉచిత ఇసుక ఎక్కడా లభించడం లేదు. మాఫియా నిర్ణయించిన రేటు ప్రకారం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారిని కాదని వంకల్లోకి వెళితే.. దాడులకు తెగబడుతున్నారు. ఇందుకు శుక్రవారం బొమ్మిరెడ్డిపల్లె వంకలో ఇసుకకు వెళ్లిన వారిపై దాడులకు పాల్పడిన ఉదంతమే నిదర్శనం.

పట్టపగలే చోరీ

» రూ. 2 లక్షల నగదు,
» లక్ష విలువ చేసే నగలు అపహరణ



చెల్లచెదురుగా పడిన దుస్తులు

మంత్రాలయం రూరల్, జనవరి 5: మండల పరిధిలోని మాధవరంలో శుక్రవారం పట్టపగలు రెండు ఇళ్లలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కమ్మరి ఉరుకుంద, తెలుగు రామాంజి రోజులాగే పొలం పనులకు వెళ్లారు. దొంగలు శుక్రవారం మధ్యాహ్నం రెండు ఇంటి తాళాలను పగలగొట్టి బీరువాలో నగదు, అభరణాలను అపహరించారు. కమ్మరి ఉరుకుంద ఇంట్లో రూ. 1.88 లక్షలు, అరతలం బంగారం, తెలుగు రామాంజిని ఇంట్లో రూ. 13 వేలు నగదు, రూ. 90 వేలు విలువ చేసే బంగారు అభరణాలు చోరీ అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

తమ్ముళ్ల మధ్య ఇసుక చిచ్చు - వ్యక్తిపై హత్యాయత్నం

వెల్దుర్తి, జనవరి 5: వెల్దుర్తి మండలంలో తెలుగు తమ్ముళ్ల మధ్య ఇసుక వివాదం తారస్థాయికి చేరింది. ఎంపీపీ భర్త సుబ్బరాయుడు వర్గీయులు మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వరగౌడ్ వర్గీయుడిపై వేటకొడవళ్లతో హత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. నార్లపురం, బొమ్మిరెడ్డిపల్లె, మల్లెపల్లె గ్రామాల సమీపంలో వంకల ఇసుక ఉంది. ఈ ఇసుకను సుబ్బరాయుడు వర్గీయులు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఇసుక అవసరం కావడంతో మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వరగౌడ్ వర్గీయుడు క్రిష్ణుడుకు చెందిన ట్రాక్టర్లు నార్లపురం సమీపంలోని వంకలోకి వెళ్లాయి. దీంతో ఆగ్రహించిన సుబ్బరాయుడు క్రిష్ణుడుకు ఫోన్ చేసి బెదిరించారు. అయితే శుక్రవారం ఉదయం క్రిష్ణుడు ట్రాక్టర్లు మళ్లీ ఆ ప్రాంతంలోకి వెళ్లాయి. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ నరేష్‌పై సుబ్బరాయుడు వర్గీయులు దాడి చేశారు. విషయం తెలుసుకున్న క్రిష్ణుడు ఘటన స్థలానికి వెళ్లి ఎందుకు దాడి చేశారని ప్రశ్నించారు. కోపోద్రిక్తులైన సుబ్బరాయుడు అన్న కుమారుడు గిరి, మరికొంత మంది క్రిష్ణుడుపై వేటకొడవళ్లతో దాడి చేశారు. గాయపడిన క్రిష్ణుడు పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. బాధితుడిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



గాయపడిన క్రిష్ణుడు

శతాధిక వృద్ధురాలి మృతి

ఫోన్‌లో మంత్రి, ఎమ్మెల్యే సంతాపం



మృతి చెందిన గంగమ్మ (ఫైల్)

చాగలమర్రి, జనవరి 5: మండల కేంద్రంలోని సంత మార్కెట్ సమీపంలో టీడీపీ మహిళా కార్యకర్త, శతాధిక వృద్ధురాలు గంగమ్మ అనారోగ్యంతో శుక్రవారంమృతి చెందారు. ఈమె మూడుతరాలను చూసిన వృద్దురాలు. గంగమ్మకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మనవళ్లు, మనవరాళ్ల వివాహాలను కూడా చూశారు. భర్త గోపాలకృష్ణ మూర్తితో కలిసి జీవనం సాగించారు. గోవుల పెంపకంతో జీవనం కొనసాగించారు. జొన్న రొట్టె, పప్పు, కారెం, మజ్జిగ, పాలు తీసుకునేవారు నెల క్రితం గంగమ్మ గొంతు నొప్పితో అనారోగ్యానికి గురై మృతి చెందాడు. గంగమ్మ కుటుంబంలో 60 మంది దాకా ఉన్నారు. ఈమె మృతిపై పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిలప్రియ, నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఫోన్‌లో కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపా రు. డోన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సల్లా రాజగోపాల్, టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, మాజీ సర్పంచు అన్సర్‌బాషా ,సర్పంచు నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు మాబులాల్, శ్యాబుల్, అజిమ్, ఇమామ్‌హుసేన్, సల్లా నాగరాజు, చోటు మృతదేహానికి నివాళి అర్పించారు.

ఆంధ్రజ్యోతి 4
కర్నూలు • శనివారం 6 జనవరి 2018
www.andhrajyothy.com

నంద్యాల టౌన్



మాజీ సర్పంచ్ మృతి

గోస్పాడు, జనవరి 5: మండలంలోని ఎం.కృష్ణాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మణిగిరి నాగలక్ష్మమ్మ(57) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమె 1995 నుంచి 2001 వరకు గ్రామ సర్పంచ్‌గా పని చేసి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించి ప్రజల మన్నలను పొందారు. నాగలక్ష్మమ్మ మృతిపై గ్రామ ప్రజలు, మండల టీడీపీ నాయకుడు బాలీశ్వరరెడ్డి సంతాపం తెలిపారు. ఆమె సేవలు గ్రామస్థులు ఎన్నటికీ మరిచిపోరన్నారు.

సంక్షిప్తం

నంద్యాల పెద్ద మార్కెట్‌లో కూరగాయల ధరలు (కిలో. రూ.)

బంగాళాదుంప	-	20
క్యాబేజీ	-	30
క్యారెట్	-	50
పచ్చిమిర్చి	-	20
బీన్స్	-	35
కాకరకాయలు	-	25
బెండకాయలు	-	30
బీట్రూట్	-	45
వంకాయలు	-	25
టమోటాలు	-	05
దొండకాయలు	-	10
మట్టికాయలు	-	25
చిక్కుడుకాయలు	-	30
బీరకాయలు	-	30
ముల్లంగి	-	40
ఉల్లిగడ్డలు	-	50

నంద్యాలలో సినిమాలు

ప్రతాప్	: హలో
మినీ ప్రతాప్	: ది లాస్ట్ హర్రర్
సంగీత్	: 2 కంట్రీస్
రామనాథ్	: ఎంసీఏ
అభిరామ్	: ఎంసీఏ
నిధి	: సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
ఖలీల్	: టైగర్ జిందాహై
రాజ్	: గరుడవేగ

పాణ్యం మండల అధికారుల సమాచారం

ఎంపీడీవో	- 9949603399
తహసీల్దార్	- 8333988957
పశువైద్యాధికారి	- 9966368818
ప్రభుత్వ వైద్యాధికారి	- 9492759499
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	- 9440105233
ఉపాధి ఏపీవో	- 7702074563
పాణ్యం సీఐ	- 9121101095
ఎస్ఐ	- 9121101096

త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు



శాస్త్రీయ సంగీత కచేరిలో పాడుతున్న శ్రీరంజని, శృతిరంజని

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 5: నంద్యాలలో సద్గురు శ్రీత్యాగరాజ స్వామి 251వ జయంతి, 171వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం త్యాగరాజ సంగీత, సాంస్కృతిక అకాడమీ నిర్వాహకుడు రామాయణ త్యాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కోటవీధిలో కొలువైన పార్వతి చంద్రమౌళీశ్వర హనుమత్ లక్ష్మణ సీతారామ సహిత త్యాగరాజ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయం నుంచి స్వామివారి స్వర్ణ విగ్రహంతో త్యాగరాజ స్వామి వారికి ఇష్టమైన ఊంఛవృత్తి (బిక్షాటన)ని, గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన కె.శ్రీరంజని, కె.శృతిరంజనిలతో శాస్త్రీయ సంగీత కచేరిని నిర్వహించారు. ఈ కచేరీ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

రుణం తీర్చుకుందాం: ఎన్ఎండీ ఫరూక్

» చంద్రన్న బీమాతో ఆర్థిక భరోసా: జన్మభూమిలో ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల టౌన్, జనవరి 5: జన్మభూమి రుణం తీర్చుకోవడానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు వస్తున్నదని శాసనమండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 15,16,17,18,19,20,21,22 వార్డుల్లో సభలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ ఫరూక్, ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఫరూక్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు, పింఛన్ల కోసం వినతిపత్రాలు ఇవ్వాలన్నారు. ఉగాది పండుగ రోజున 2 వేల గృహాల్లో నూతన ప్రవేశాలు నిర్వహిస్తామన్నారు. గోరుకల్లు, వెలుగోడు రిజర్వాయర్ నుంచి తెలుగుగంగ, ఎస్ఆర్‌బీసీ కాలువలకు నీరు ఇస్తామని తెలిపారు. ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ చంద్రన్న బీమాలో రూ.15 వచ్చి నమోదు చేసుకుంటే ఆ కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి రూ.1200 ఉపకార వేతనం ఇస్తారన్నారు. ఇళ్ల కోసం ఇప్పటికే 12,500 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

ఎన్‌జీవో కాలనీలో రోడ్డుపైన బండ్లు పెట్టుకొని వ్యాపారం చేసుకునే వారికి ఐడీ కార్డులు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావు, వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ జయచంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



రేషన్ కార్డులు అందిస్తున్న శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యే

దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని సాధించవచ్చు: డీఎస్పీ

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 5: విద్యార్థులు ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని సాధించవచ్చని నంద్యాల డీఎస్పీ గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామకృష్ణా పీజీ కళాశాలలో యాజమాన్య విభాగం ఆధ్వర్యంలో స్ప్రింగ్ ఫెస్ట్ 2కె 18 కార్యక్రమాన్ని నిర్వహించారు. రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించగా నంద్యాల డీఎస్పీ గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత పరీక్షలు, ఉద్యోగ అన్వేషణలో ఒత్తిడికి, భయానికి గురికాకూడదని, శారీరక మానసిక సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో, ప్రణాళికాబద్ధంగా సిద్ధమవ్వాలని అన్నారు. స్ప్రింగ్ ఫెస్ట్ కార్యక్రమానికి 16 కళాశాలల నుంచి 300 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్‌రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివారెడ్డి, పీడీ విజయకుమారి, కో-ఆర్డినేటర్ హేమంత్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ గోపాలకృష్ణ

జస్ట్ డాన్స్ అకాడమీ ప్రారంభం

నంద్యాల (కల్చరల్), జనవరి 5: నంద్యాలలోని బొమ్మలసత్రం వద్ద నంది సూపర్ మార్కెట్ పైన శుక్రవారం జస్ట్ డాన్స్ అకాడమీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ నటరాజస్వామి విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం నంది సంస్థల నిర్వాహకులు శ్రీధర్‌రెడ్డి, సురేష్ కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, డాన్స్ మాస్టర్ యూసఫ్ యువత పాల్గొన్నారు.

సమన్వయంతో సాగునీరు పారించుకోండి: కాటసాని

గడివేముల, జనవరి 5: తూడిచెర్ల కేసీ కెనాల్ చివరి ఆయకట్టు రైతులు పంటలు ఎండిపోకుండా సమన్వయంతో సాగునీరు పొలాలకు పారించుకోవాలని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పెసరవాయి సమీపంలోని కరిమద్దెల- ఎర్రగుంట్ల చానల్, చిందుకూరు చానల్‌కు నీటి పంపిణీ చేసే సిస్టంను పరిశీలించారు. కరిమద్దెల -ఎర్రగుంట్ల చానల్‌కు సబంధించిన నాలుగు లాకులు తెరవాల్సి ఉండగా డీఈ చెన్నపరెడ్డి ఒక లాకును మూసి వేశారని రైతులు కాటసాని దృష్టికి తీసుకెళ్లారు. కేసీ కెనాల్‌కు వచ్చే నీటి పరిమాణాన్ని కేసీ కెనాల్ అధికారులను కాటసాని అడిగి తెలుసుకున్నారు. చానల్ కింద సాగయ్యే ఆయకట్టు విస్తీర్ణం ప్రకారం నీటి పంపిణీ ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. రెండు చానళ్ల ఆయకట్టు రైతులతో, కేసీ కెనాల్ అధికారులతో చర్చించి కరిమద్దెల, ఎర్రగుంట్ల చానల్ కింద ఉన్న రైతులు నష్టపోకుండా మూసి ఉన్న లాక్‌ను 11 రింగులు బయటకు వచ్చేలా తెరిచారు. ప్రభుత్వం త్వరగా వెలగమాను ఫీడర్ చానల్ కోసం టెండర్లు పిలవాలని కోరారు. నంద్యాల మార్కెట్ యార్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ ఆర్‌బీ చంద్రశేఖర్‌రెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ వెంకటరమణారెడ్డి, కరిమద్దెల ఈశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గడివేముల సర్పంచ్ జమాల్‌బాషా, ఎల్లారెడ్డి, ఏఈ సాయిగీతావాణి, జేఈ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.



రైతులు, అధికారులతో మాట్లాడుతున్న కాటసాని

ఉర్దూ పోస్టుల భర్తీకి చర్యలు: అకాడమీ చైర్మన్

నంద్యాల, జనవరి 5: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండీ నౌమాన్ తెలిపారు. శుక్రవారం ఉర్దూ పాఠశాలల్లో పోస్టుల భర్తీ, మౌలిక వసతుల కల్పన చేపట్టాలని అకాడమీ చైర్మన్‌కు ఆవాజ్ కమిటీ ప్రతినిధులు వినతిపత్రాన్ని అందించారు. ఈ విషయంపై డాక్టర్ నౌమాన్ మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ ద్వారా భాషాభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉర్దూ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడంతో పాటు అప్‌గ్రేడ్ అయిన పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించేందుకు సీఎం చంద్రబాబునాయుడుతో ప్రత్యేకంగా సమావేశమై చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ముర్తుజా, సమ్మద్, షకూర్ పాల్గొన్నారు.



నౌమాన్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆవాజ్ నాయకులు

ఉర్దూ పాఠశాలల స్థాయి పెంపు

పాణ్యం, జనవరి 5: మండలంలోని పాణ్యం, గోరుకల్లు గ్రామాల్లోని ప్రాథమిక ఉర్దూ బాలికల పాఠశాలలను అప్పర్ ప్రైమరీ పాఠశాలలుగా మార్చినట్లు శుక్రవారం ఎంఈవో కోటయ్య ప్రారంభించారు. అనంతరం పాణ్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెరగడానికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తోందన్నారు. స్థాయి పెరిగిన పాఠశాలలకు మూడు అదనపు గదులు మంజూరయ్యాయన్నారు. నిర్మాణానికి రూ.6.75 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఉపసర్పంచ్ ఆటోమాబు, కో-ఆప్షన్ సభ్యుడు జాకీర్, హెచ్ఎం షాజహాన్, జాకీర్ హుసేన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 5: నంద్యాలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్‌వీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఆర్‌వీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయుడు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

అలంకార ప్రియుడికి అష్టోత్తర కలశాభిషేకం

నంద్యాల (కల్చరల్), జనవరి 5: మహా విష్ణువు అలంకార ప్రియుడు, ప్రసాద ప్రియుడు, ధనుర్మాసం సందర్భంగా స్వామివారికి శుక్రవారం ఉదయం భగవత్ సేవా సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో 108 నామాలతో పూజలు చేశారు. అష్టోత్తర కలశాభిషేకంతో శ్రీనివాసుని సేవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సముద్రాల సూరయ్య, సభ్యులు దేవరశెట్టి శ్రీనివాసులు, వంకదార మధు, సుబ్బలక్ష్మయ్య, అర్చకులు శ్రీకాంత్‌శర్మ, రవిశర్మ, భక్తులు పాల్గొన్నారు.



కలియుగ వైకుంఠ వాసుడికి అష్టోత్తర కలశాభిషేకం

మహానందిలో గుంటూరు డీఐజీ వేణుగోపాల్‌రావు



నంద్యాల టౌన్, జనవరి 5: మహానందిలో గుంటూరు రేంజ్ డీఐజీ, శ్రీశైలం నియోజకవర్గ జన్మభూమి పరిశీలకుడు వేణుగోపాల్‌రావు దైవదర్శనం చేసుకున్నారు. మహానంది మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని పరిశీలించి మహానందికి వెళ్లారు. దేవస్థానం అధికారులు డీఐజీ వేణుగోపాల్ రావుకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.

కొనసాగుతున్న జన్మభూమి సభలు







నంద్యాల మండలం చాపిరేవులలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, గోస్పాడు మండలం పసురపాడులో అధికారుల ప్రతిజ్ఞ, బండిఆత్మకూరు మండలం జి.లింగాపురంలో బహుమతి ప్రదానం

నంద్యాల రూరల్,టౌన్ జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని నంద్యాల మండల నోడల్ అధికారి జయకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని చాపిరేవుల, పాండురంగాపురం గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయరామిరెడ్డి, ఆర్ఐ శివప్రసాద్ రెడ్డి, డీఎఫ్‌వో శివప్రసాద్, ఈవోఆర్డీ దౌళ, సర్పంచ్ జూపల్లె వాణి, ఎంఈవో బ్రహ్మం, నాయకులు సూర్యచంద్రారెడ్డి, యశోదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో..

విద్యతో మానసిక వికాసం పెరుగుతుందని మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గోపవరంలో సమావేశం నిర్వహించారు. గ్రామంలో విద్యావికాసం అనే అంశంపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ, ఎంఈవో రామసుబ్బయ్య, హౌసింగ్ ఏఈ షఫీఉల్లా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాణ్యంలో..

సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చిందని పాణ్యం ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోనవరం, అనుపూరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు 27 రేషన్, 6 ఇంటి స్థలాలు, 44 గృహాలు, 12 పింఛన్ల దరఖాస్తులు అందాయి. కొత్తగా 35 పింఛన్లు మంజూరైనట్లు కార్యదర్శి శ్రీరాములు తెలిపారు. 33 పొదుపు గ్రూపులకు రూ.1.94 లక్షల వడ్డీలేని రుణాలు, పసుపుకుంకుమ పథకం కింద 44 గ్రూపులకు రూ.14 లక్షలు, 75 మంది విద్యార్థులకు రూ.90 వేలు మంజూరైనట్లు ఏపీఎం శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శంకర్, సర్పంచ్ భాస్కర్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

గోస్పాడులో..

ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందించేందుకు చేపట్టిన జన్మభూమి-మాఊరు వరం లాంటిదని మండల నోడల్ అధికారి నాగరాజు అన్నారు. శుక్రవారం పసురపాడు, ఎస్ నాగులవరం గ్రామాలలో సర్పంచ్‌లు పుండరీకాక్షరెడ్డి, సుందరమ్మల అధ్యక్షతన జన్మభూమి -మాఊరు కార్యక్రమం జరిగింది. ప్రజలు ఎన్టీఆర్ గృహాలు, ఇంటి స్థలాలు, పింఛన్లు కావాలని దరఖాస్తులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ, తహసీల్దార్ సుధాకర్, ఏఈలు సుగాలన్న, భాస్కర్, అశోక్‌కుమార్, ఏపీఎం ఎల్లయ్య, డీటీ రామనాథ్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు తులశీశ్వరరెడ్డి, బాలకృష్ణ, గౌడ్, అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్మలమ్మ, సారమ్మ పాల్గొన్నారు.

బండిఆత్మకూరులో..

దేశ సమగ్రాభివృద్ధి చదువుతోనే సాధ్యమని శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకులు, డీఐజీ గోపాలరావు అన్నారు. శుక్రవారం మండలంలోని జి లింగాపురంలో సర్పంచ్ బీబీ, జీసీ పాలెం గ్రామంలో ఉపసర్పంచ్ చిన్న లింగారెడ్డిల అధ్యక్షతన జన్మభూమి సభలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. అధికారుల వద్దకు సమస్యను తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో సుబ్బమ్మ, ఏవో నాగేశ్వరరెడ్డి, సీడీపీవో లీలావతి, ఏఈలు వాసుదేవుడు, జ్ఞాన సూర్యుడు, సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, డాక్టర్లు రూపేంద్రనాథ్‌రెడ్డి, యశోదర, ఏపీవో సుందరం, ఏపీఎం శ్రీకళ, ఆర్ఐ సుప్రియ, సూపర్ వైజర్ సరస్వతి పాల్గొన్నారు.

అధికారుల తీరుపై సర్పంచ్ భర్త ఆగ్రహం

బండిఆత్మకూరు మండలంలోని జి లింగాపురం గ్రామంలో జన్మభూమి సభలో సర్పంచ్ బీబీ భర్త బాబు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి ఎదుట ఆయన మాట్లాడుతూ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితా పంచాయతీ కార్యాలయాల్లో ప్రకటించలేదని ఎంపీడీవోపైన, నాలుగు జన్మభూముల్లో హైస్కూల్ గ్రౌండ్ లోతట్టు స్థలానికి మట్టి పూడిక తోలాలని విజ్ఞప్తి చేసినా ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు పట్టించుకోలేదన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల మండల అధికారుల కొలతల ప్రకారం రూ.15 వేలకు నిర్మించటం సాధ్యం కాదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

గడివేములలో..

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకే ప్రతి గ్రామంలో జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు గడివేముల మండలం ప్రత్యేక అధికారి అంజాద్ ఆలీ తెలిపారు. శుక్రవారం కొరటమద్ది, తిరుపాడు, గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు అధికారులు వివరించారు. సమస్యలపై కొరటమద్ది గ్రామంలో 45 అర్జీలు, తిరుపాడు గ్రామంలో 97 అర్జీలు వచ్చాయన్నారు. కొరటమద్దిలో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దినందుకు కొరటమద్ది సర్పంచ్‌ను అధికారులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ వెంకటేష్‌నాయక్, ఏపీవో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





గడివేముల మండలం తిరుపాడులో రేషన్ కార్డుల పంపిణీ, మహానంది మండలం గోపవరంలో విద్యార్థుల ర్యాలీ

'ఆదర్శ పాఠశాలల వసతులపై నివేదిక'



రికార్డులు పరిశీలిస్తున్న సుగుణాకర్‌రావు

నంద్యాల టౌన్, జనవరి 5: రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలలను పరిశీలించి మౌలిక వసతుల ఏర్పాట్లపై ఢిల్లీ అధికారులకు నివేదికను పంపిస్తామని రాష్ట్ర ఫైనాన్స్ అకౌంట్స్ ఆఫీసర్ సుగుణాకర్‌రావు అన్నారు. మహానంది మండలం ఎం.తిమ్మాపురంలోని ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సుగుణాకర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్‌లోని గదులను శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులను కోరారు. పాఠశాల సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి నెలలో ఢిల్లీలో జరిగే సమావేశంలో ఆదర్శ పాఠశాలలు, హాస్టళ్ల పని తీరుపై నివేదిక ఇస్తామన్నారు. అధికారి వెంట ఐడీఎస్ఎస్‌సీ కో-ఆర్డినేటర్ జనార్దన్ గౌడ్ ఉన్నారు.

వ్యభిచార గృహ నిర్వాహకుల అరెస్టు



నిర్వాహకులను అరెస్టు చేసిన దృశ్యం

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 5: నంద్యాల టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌జీవో కాలనీలో ఓ గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ గోపాలకృష్ణ తెలిపారు. ఎన్‌జీవో కాలనికి చెందిన వంశీకృష్ణ, ఆయన భార్య గత కొంతకాలంగా వ్యభిచారం నిర్వహిస్తుండేవారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి యువతులను రప్పించి వ్యభిచారం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. పోలీసు దాడుల్లో నిర్వాహకులు వంశీకృష్ణను, ఆయన భార్యను, ఏలూరుకు చెందిన మహిళను అదుపులోకి తీసుకున్నామన్నారు.

వాసవీ మాతకు పుష్పయాగం

నంద్యాల (కల్చరల్), జనవరి 5: నంద్యాల పట్టణంలోని మెయిన్ బజార్‌లోని వాసవీ కల్యాణ మండపంలో వాసవీ దీక్షాధారులు, వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వాసవీ మాతకు 102 మంది మహిళలచే వాసవీ మాతకు జలాభిషేకం చేశారు. అనంతరం మహా పుష్పయాగం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వాసవీ దీక్షాధారులు, భక్తులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు.. 9 బైకులు స్వాధీనం



బైక్‌లతో దొంగలను చూపిస్తున్న డీఎస్పీ

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 5: వేర్వేరు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలు దొంగిలించిన ఇద్దరు దొంగలను నంద్యాల టూటౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు డీఎస్పీ గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. పట్టణంలోని దేవనగర్ వీధికి చెందిన రాగిమను నారాయణ నాగేంద్ర అలియాస్ వాసు, చాంద్‌బాడ వీధికి చెందిన సాయిశంకర్‌లు శుక్రవారం ఎస్‌బీఐ కాలనీ సెంటర్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. ఇరువురు దొంగిలించిన 9 నలుపు రంగు ఫ్యాషన్ ప్రో బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐలు అస్రార్‌బాషా, శ్రీనివాసులు, దేవేంద్రకుమార్, ఎస్ఐ ప్రియతమ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అంతా పకడ్బందీగా ఉండాలి

- సీఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే



సభాస్థలిని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

ఆత్మకూరు, జనవరి 5: సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ఆరంభించేందుకు ఆదివారం సిద్ధాపురం గ్రామానికి రానున్న సీఎం చంద్రబాబు పర్యటనకు జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ శుక్రవారం పర్యవేక్షించారు. సీఎం పర్యటన షెడ్యూల్డ్‌ను దృష్టిలో వుంచుకుని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, భోజన సదుపాయం తదితర ఏర్పాట్లు శుక్రవారం ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సభా ప్రాంగణానికి నాలుగు రహదారులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు. స్థభాస్థలికి 500మీటర్ల దూరంలోనే వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్ నిర్మాణాలను ఏర్పాటు చేస్తున్నారు. హెలికాప్టర్ నుంచి సీఎం చంద్రబాబు దిగిన వెంటనే అక్కడి నుంచి నేరుగా స్టేజ్-2 పంప్‌హౌస్ వద్ద ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి ఆ తర్వాత చెరువులోకి నీరు చేరుకునే ప్రదేశం వద్ద జలాలకు జలహారతిని నివేదించనున్నారు. అనంతరం ఆత్మకూరు అర్బన్ హౌసింగ్ నిర్మాణాలకు, మహిళా ఐటీఐ కళాశాలకు అక్కడే శంకుస్థాపనలు చేస్తారు. ఈ ఏర్పాట్లన్నింటిని కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్ జెట్టి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డితో వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం పూర్తయిన వెంటనే సభాస్థలిలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సీఎం పాల్గొనడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. చెరువు కట్ట దిగి స్థభాస్థలికి సీఎం ఎద్దుల బండిపై వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి సంబరాల్లా రంగ వల్లికలు, హరిదాసులు, చెంచుల సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలు, నాట్యప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. సభా వేదికపై ఎంత మంది హాజరుకానున్నారనే విషయాన్ని కూడా వారు చర్చించారు. ఇదిలా వుంటే శుక్రవారం కూడా ఎత్తిపోతల ట్రయల్ నిర్వహించి చెరువులోకి నీరు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు. వీరి వెంట జల వనరులశాఖ సీఈ నారాయణరెడ్డి, ఐటీడీఏ పీవో రామశేషు, ఏపీ ఎంఐపీ పీడీ పుల్లారెడ్డి, జేడీ ఉమా మహేశ్వరమ్మ, ఆర్‌డీవో హుసేన్‌సాహేబ్, డీఎస్పీలు బాబుప్రసాద్, మాధవరెడ్డి, వెంకటేష్, గంగయ్య ఉన్నారు.

సీఎం భద్రత అధికారుల పరిశీలన

చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను శుక్రవారం సీఎం భద్రత అధికారులు పర్యవేక్షించారు. రాజారెడ్డి నేతృత్వంలో హెలిప్యాడ్, సభాస్థలి, భోజన వసతి, పార్కింగ్ వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు.

డ్రోన్ కెమెరాల నిఘా

- పోలీసు జాగిలాలు, బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు
- ముఖ్యమంత్రి పర్యటనపై ఎస్పీ గోపినాథ్ జెట్టీ

కర్నూలు, జనవరి 5: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గోపినాథ్ జెట్టీ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరెడ్ మైదానంలో పోలీస్ సిబ్బంది వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిద్ధాపురం గ్రామంలో సీఎం పర్యటనకు డ్రోన్ కెమెరా, బాడీ ఓన్ కెమెరాల నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు పోలీస్ జాగిలాలు, బాంబు స్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. బందోబస్తు పర్యవేక్షణ బాధ్యతలను అడిషనల్ ఎస్పీలు షేక్షావలి, వెంకటేష్, ఓఎస్డీ రవి ప్రకాష్‌లకు అప్పగించారు. 12 మంది డీఎస్పీలు, 31 మంది సీఐలు, 89 మంది ఎస్సైలు, 144 మంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, 500 మంది కానిస్టేబుళ్లు, 65 మంది మహిళా కానిస్టేబుళ్లు, 260 మంది హోంగార్డులు, 6 స్పెషల్ పార్టీ బృందాలు, 6 ప్లటూన్ల ఏఆర్ సిబ్బందిని బందోబస్తుకు కేటాయించామన్నారు.

అప్రమత్తంగా ఉండండి

- సీఎం పర్యటనపై అధికారులను ఆదేశించిన కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 5: విధులు అప్రమత్తంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఆదివారం ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధాపురం ప్రాజెక్టు వద్ద జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. సర్వమత ప్రార్ధనలు ఇక్కడ చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పువ్వులు, మామిడి తోరణాలు, కొబ్బరి మట్టలతో సభా స్థలిని అలంకరించాలని అన్నారు. ఆటల పోటీలు, సాం స్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. హరిదాసులు, గంగిరెద్దులు, కోలాటాలు ఏర్పా టు చేయాలన్నారు. జలవనరులు డ్వామా, ఏపీఎంఐపీ, ఆటవీ, తదితరశాఖలు ఫొటో ప్రద ర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జేసీ ప్రసన్న వెంకటేష్, డీఆర్వో శశిదేవి, జలవనరులశాఖ సీఈ నారాయణరెడ్డి, జడ్పీ సీఈవో ఈశ్వర్, సీపీవో ఆనందనాయక్ పాల్గొన్నారు.






సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

టీఎంసీ ఇచ్చారు

- టీబీ డ్యాం నుంచి నీటి విడుదలకు ఉత్తర్వులు
- నేటి నుంచి రోజూ 1,000 క్యూసెక్కులు



కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 5: జిల్లాలోని కేసీ ఆయకట్టుకు తుంగభద్ర డ్యాం నుంచి 1000 క్యూసెక్కుల నీటి విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం నుంచి టీబీ నుంచి ఆర్డీఎస్ ద్వారా 1500 క్యూసెక్కులు, కేసీ వాటాకు 1,000 క్యూసెక్కుల నీటి విడుదలకు ఇండెంట్ పెట్టినట్లు మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ రామచంద్రమూర్తి తెలిపారు. దీంతో పంటలు ఎండిపోతాయేమోనని ఆందోళన చెందుతున్న కేసీ ఆయకట్టు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కేసీ కెనాల్ కింద కర్నూలు, కడప జిల్లాల్లో 2 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈ పంటలు రైతుల చేతికి రావాలంటే మార్చి వరకు నీరు అందించాలని రెండు నెలల కిందటే కర్నూలు మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. దీన్ని ఇంత వరకు ప్రభుత్వం పట్టించుకోలేదు. కేసీ కెనాల్‌కు తుంగభద్ర డ్యాంలో 5 టీఎంసీల వాటా ఉంది. ఈ నీరు విడుదల చేసుకునేందుకు ఏటా కర్ణాటక నీటి పారుదల అధికారులతో ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తోంది.

కర్ణాటకకు చెక్ పెట్టేందుకే..

గత మూడేళ్లుగా కర్నాటక ప్రభుత్వం టీబీ డ్యాం నుంచి కేసీ కెనాల్, ఎల్లెల్సీ వాటా సక్రమంగా రాకుండా కొర్రీలు వేస్తూ వస్తోందని జిల్లా నీటి పారుదల అధికారులు ఆరోపిస్తున్నారు. 2015లో 2 టీఎంసీలు, 2016లో 1.50 టీఎంసీల నీటిని కర్నాటక ప్రభుత్వం వివిధ కారణాలతో తానే వాడేసుకుంది. అయితే గత సంవత్సరం వర్షాభావం వల్ల జిల్లా ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో మన వాటా నీరు తప్పనిసరిగా విడుదల చేయాలని అప్పటి కలెక్టర్ విజయమోహన్, ఎస్ఈ చంద్రశేఖర్‌రావు బళ్లారికి వెళ్లి అక్కడి కలెక్టర్, టీబీ బోర్డు అధికారులను కోరారు. అయినా ఫలితం కనిపించలేదు. దీనివల్ల కర్నూలు నగర ప్రజలకు వారానికి ఓసారి నీరు విడుదల చేసే దుస్థితి ఏర్పడింది. ఈసారి కూడా కర్ణాటక ప్రభుత్వం కేసీ కోటా 5 టీఎంసీలలో 4 టీఎంసీలు తామే వాడుకుంటామని ఏపీ ప్రభుత్వానికి ఉత్తరం రాసింది. అయితే దీనికి ఏపీ ప్రభుత్వం అంగీకరించలేదు. ఎలాగైనా నీరు విడుదల చేయించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా నీటి పారుదల శాఖా అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే గురువారం నీటిపారుదల ముఖ్య కార్యదర్శి శశికుమార్‌భూషణ్ ప్రస్తుతం 1 టీఎంసీ నీరు టీబీ డ్యాం నుంచి విడుదల చేసుకునేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్ఈ రామచంద్రమూర్తి ధ్రువీకరించారు. తెలంగాణకు ఆర్డీఎస్ కాల్వ ద్వారా 1500 క్యూసెక్కులు, మన జిల్లాలో కేసీ కెనాల్‌కు రోజు 1,000 క్యూసెక్కుల నీరు శనివారం నుంచి విడుదలవుతాయని అధికారులు తెలిపారు. టీబీ డ్యాం నుంచి మరో 4 టీఎంసీల నీటిని దశల వారీగా విడుదల చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్ఈ తెలిపారు.

సీఎంలా పని చేయాలి

- పట్టుదలతో కృషి చేస్తేనే రాష్ట్రాభివృద్ధి
- జిల్లాకు 15వేల ఇళ్లు మంజూరు
- చుక్కల భూముల రైతులు దరఖాస్తు చేసుకుంటే నెలకే ఎన్‌వోసీ
- ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న కేఈ కృష్ణమూర్తి

తుగ్గలి, జనవరి 5: అధికారులు, ప్రజా ప్రతినిధులు సీఎంలా పట్టుదలతో పని చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని బొందిమడుగుల, రాంపల్లి గ్రామాల్లో నాగలక్ష్మి, లక్ష్మీదేవి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ముందుగా బొందిమడుగులలోని పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ భవనం, సీసీ రోడ్లను ప్రారంభించి సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే రాంపల్లిలో నీటి పథకం, పైపులైన్, ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద జిల్లాకు 15వేల ఇళ్లు మంజూరయ్యాయన్నారు. చుక్కల భూముల రైతులు దరఖాస్తు చేసుకున్న నెలరోజులకే ఎన్‌వోసీ వస్తుందన్నారు. అలాగే కుటుంబం వికాసం కింద రాష్ట్ర ముఖ్యమంత్రి 15అంశాలను ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టారన్నారు. రేషన్, గ్యాస్, పింఛన్ వంటి పథకాలు పేదలందరికీ అందేలా అధికారులు చూడాలని అన్నారు. రాంపల్లి గ్రామస్థులు ఎస్సీ కాలనీలో నీటి సమస్య, విద్యుత్ తీగలు కిందికి వేలాడటం, బొందిమడుగులలో ఉపాధి వేతనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు, స్పెషల్ కలెక్టర్ సుబ్బారెడ్డి, ఆర్డీవో ఓబులేసు, డీఈ సుధాకర్‌గౌడ్, ఇన్‌చార్జి ఎంపీడీవో అమృతరాజ్, తహసీల్దార్ గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల సంక్షేమమే సీఎం ధ్యేయం

- పాఠశాలలు, వైద్యశాలల అభివృద్ధి కోసం కృషి
- మైనార్టీ, బీసీల కోసం పెళ్లికానుకలు: మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ, జనవరి 5: రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని మంత్రి అఖిలప్రియ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు రైతాంగం కోసం కేసీ, కుందూ, ఎస్సార్బీసీ కాలువలకు సాగునీరు సరఫరా చేసి రైతన్నలను ఆదుకున్నారని చెప్పారు. విభజన తరువాత రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలుసుకున్న సీఎం సాగునీరు, విద్యుత్ పొదుపు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి ఆదుకున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే తెలుగుతోపాటు ఇంగ్లీషు బోధన చేసేందుకు చర్యలు తీసుకున్నారని, గ్రామాల్లోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీ యింబర్స్‌మెంట్, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. గ్రామాల్లోని వైద్యశాలల్లో సైతం సిబ్బంది నియామకంతోపాటు అవసరమైన మందులను, శస్త్ర చికిత్సలకు అవసరమయ్యే భవనాలను నిర్మించి వైద్య సేవలు అందిస్తామన్నారు. గ్రామాల్లోని నిరుపేద ముస్లిం ఆడ పిల్లల వివాహానికి సీఎం చంద్రబాబు దుల్హన్ పథకం చేపట్టి రూ. 50 వేలు వారి ఖాతాల్లో జమ అయ్యేలా చేశారని అన్నారు. ఈ ఏడాది నుంచి బీసీల కుటుంబాల ఆడ పిల్లలకు పెళ్లి కానుక కింద రూ.35 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని మహిళలకు నెలకు రూ.10 వేలు సంపాదించుకునేలా ఉపాధి పథకాలు ఎంచుకోవాలని, ఇందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వస్తుందని అన్నారు. హరివరం గ్రామంలోని ఉన్నత పాఠశాలకు ప్రహరీ, అదనపు గది, శ్మశాన వాటిక రహదారి, పొలాల రహదారులకు నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి తెలిపారు. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి, టీడీపీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, హరివరం టీడీపీ నాయకుడు పల్లె మహేశ్వర్ రెడ్డి, దొర్నిపాడు జడ్పీటీసీ వీరభద్రారెడ్డి పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు : మంత్రి

దొర్నిపాడు, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందరికీ అందిస్తోందని మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో సర్పంచ్ సుద్దమల్లదేవి అధ్యక్షతన నోడల్ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కరించాలనే ఉద్దేశంతో సీఎం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్‌లు, పక్కా గృహాలు, మహిళలకు వడ్డీలేని రుణాలు, దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో రూ.1.50 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. నూతనంగా 18 రేషన్ కార్డులు, 12 పింఛన్లు, 53 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, పశు వైద్య సిబ్బంది, వ్యవసాయాధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సభలో ప్రజలకు కుర్చీలు ఏర్పాటు చేయక పోవటం పట్ల ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మిల్క్ డెయిరీ చైర్మన్ భూమా నారాయణరెడ్డి, జడ్పీటీసీ భూమా వీరభద్రారెడ్డి, ఎంపీపీ గుర్రెడ్డియాదవ్, తహసీల్దార్ తిరుపతి సాయి పాల్గొన్నారు.

విదేశీ ఉద్యోగాలకు పోటీపడాలి

- పొదుపు మహిళలకు రూ.28.50 కోట్ల వడ్డీలేని రుణాలు
- కలెక్టర్ సత్యనారాయణ



బ్రాహ్మణకొట్కూరు జన్మభూమి సభలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

నందికొట్కూరు రూరల్, జనవరి 5: విదేశాల్లో ఉద్యోగాలు సంపాదించుకునేలా విద్యార్థులో పోటీతత్వం పెరగాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. నందికొట్కూరు మండలంలోని బ్రాహ్మణకొ ట్కూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించి ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో పెనుమార్పులు వచ్చాయని, ప్రతి ఒక్కరు చదువుకొని విదేశాల్లో ఉద్యోగాలు సంపాదించుకోడానికి పోటీ పడాలని అన్నారు. వ్యక్తిత్వ వికాసం, సామాజిక వికాసానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బీసీలకు చంద్రన్న పెళ్లికానుక కింద కింద రూ.35వేలు, ఎస్సీలకు రూ.40వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పొదుపు మహిళలకు రూ.28.50 కోట్ల వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బ్రాహ్మణకొట్కూరు బీసీ హాస్టల్‌లో మంచినీటి వసతిని మెరుగుపర్చేందుకు నిధులు మంజూరు చేస్తామని, బ్రాహ్మణకొట్కూరు, కోళ్లబావాపురం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

అనంతరం విద్యార్థులకు ఉపకార వేతనాలు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రాజశేఖర్, టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, ఎంపీపీ ప్రసాదరెడ్డి, ఆర్డీవో ఉసేన్‌సాహెబ్ పాల్గొన్నారు.

రైతు ఔన్నత్యం చాటిన ఎన్టీఆర్: ఎమ్మెల్యే బీవీ

- అట్టహాసంగా ప్రారంభమైన అంతర్ రాష్ట్ర ఒంగోలు ఎద్దుల బండలాగుడు పోటీలు
- పాలపళ్ల సైజు విభాగానికి 24 జతలు హాజరు





బీవీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు, బండను లాగుతున్న ఎద్దులు

ఎమ్మిగనూరు, జనవరి 5: రైతు ఔన్నత్యాన్ని చాటిన మహోన్నత వ్యక్తి దివంగత నేత ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే బీ.వీ. జయనాగేశ్వరరెడ్డి అన్నారు. నీలకంఠేశ్వర స్వామి జాతరను పురస్కరించుకొని పట్టణంలోని వైడబ్ల్యూసీఎస్ మైదానంలో దక్షణాది రాష్ట్రాల ఒంగోలు ఎద్దుల బండలాగుడు బలప్రదర్శన పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే బీ.వీ.జయనాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ రైతాంగానికి సాగునీరందించిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. ఆయన బాటలోనే నేడు సీఎం చంద్రబాబు పయనిస్తూ అనేక సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నారన్నారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. త్వరలో పులికనుమ ప్రాజెక్టును కూడా సీఎం ప్రారంభిస్తారని తెలిపారు. ఆర్డీఎస్ కుడికాలువ సర్వే కోసం రూ. 3 కోట్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాకనే పులికనుమ పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంకరయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు శివశంకర్, నాయకులు కొండయ్య, రాందాస్ గౌడ్, హరి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్ష మరుగుదొడ్లు నిర్మించాం: కలెక్టర్

- మరో లక్ష నిర్మాణాల్లో ఉన్నాయి
- కేవలం 18 వేలు గ్రౌండింగ్ కావాల్సి ఉంది
- రూ.55 కోట్లతో అంగన్‌వాడీ కేంద్రాల భవనాలకు సీఎం శంకుస్థాపన

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 5: స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా జిల్లాలో మూడు నెలల్లో లక్ష వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేశామని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ బంగ్లాలో జన్మభూమి - మా ఊరు నాల్గవ రోజు నిర్వహణపై విలేఖరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడీఎఫ్ జిల్లాగా కర్నూలును ప్రకటించాలంటే 2.18 లక్షల మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు. ఈ మూడు నెలల్లో లక్ష మరుగుదొడ్లు నిర్మించామని, మరో లక్ష నిర్మాణదశలో ఉన్నాయని, మిగిలిన 18 వేలకు గ్రౌండింగ్ చేయాల్సి ఉందని తెలిపారు. జన్మభూమి - మాఊరులో నాలుగో రోజు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి 40,545 అర్జీలు వచ్చాయన్నారు. శుక్రవారం 94 గ్రామాలు, 33 వార్డుల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. ఇద్దరు మంత్రులు, 4 మంది ఎమ్మె ల్యేలు, ఒక ఎమ్మెల్సీలు, జిల్లాపరిషత్ చైర్మన్, మార్కెటింగ్ చైర్మన్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. నాలుగో రోజులలో 489 వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి 34,146 మందికి వైద్య సేవలు అందించామని తెలిపారు. 930 అత్యవసర కేసులను ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశామన్నారు. 390 పశువైద్య శిబిరాల ద్వారా30,985 పశువులకు, 49,903 గొర్రెలు, మేకలకు వైద్యం అందించామన్నారు.

● బాలసాయిబాబాకు కేటాయించిన భూములపై విచారిస్తాం

బాలసాయిబాబా ట్రస్టుకు 1990లో రూ.12000లకు రెండెకరాల భూమి ప్రభుత్వం కేటాయించిందని కలెక్టర్ తెలిపారు. అదే క్రమంలో బోయ లక్ష్మికి కూడా భూమి కేటాయించిందని తెలిపారు. లక్ష్మికి కేటాయించిన భూమిని సాగు చేసుకుంటున్నారు. కాగా బాలసాయిబాబా ట్రస్టు వారు ఆమె పొలంలోకి వెళ్లారని, ఈ విషయంపై విచారణ జరుపుతామని తెలిపారు. బోయ లక్ష్మికి ఇచ్చిన భూమి వివరాలను ఆన్‌లైన్‌లో తొలగించే ప్రయత్నం ఎవరు చేసిందీ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సీపీవో ఆనందనాయక్ పాల్గొన్నారు.

బాదేస్తున్నారు





కర్నూలు(న్యూసిటీ), జనవరి 5: రామరాజు ఆటో డ్రైవర్. నిత్యావసర సరుకులు కొన్నాడు. దుకాణదారుడు బిల్లు ఇవ్వకుండా వాటిపై జీఎస్టీ పేరిట అందనంగా వసూలు చేశాడు. కుమార్ విద్యార్థి. ఆన్‌లైన్‌లో షర్టు కొన్నాడు. దాని ధర రూ.1000 మాత్రమే. కానీ సర్వీసు చార్జీతో పాటు సీజీఎస్టీ, ఎస్‌జీఎస్టీ పేరిట అదనంగా రూ.28 వసూలు చేశారు. జీఎస్టీ పరిధిలోకి రాని వస్తువుల విక్రయాల్లో కూడా కొందరు వ్యాపారులు వినియోగదారుల్ని మోసం చేస్తున్నారు. ఎలక్ట్రికల్ సామగ్రి, ప్లాస్టిక్, పప్పులు, నూనెలు, నిత్యావసరాలు కొన్నప్పుడు వ్యాపారులు బిల్లులు ఇవ్వకుండా తాము అనుకున్న ధర వసూలు చేస్తున్నారు. జీఎస్టీ వల్ల కొన్ని నిత్యావసరాల ధరలు గతం కంటే తగ్గాయి. దుకాణ దారులు ధర తగ్గించడం లేదు. అవగాహన లేక వినియో గదారులు నష్టపోతున్నారు.

- జీఎస్టీ పేరిట ఎమ్మార్పీపై అదనంగా వసూలు
- వినియోగదారులను మోసం చేస్తున్న వైనం
- నామమాత్రంగా అధికారుల తనిఖీలు
- ఆరు నెలలు గడిచినా అవగాహన శూన్యం

ధ్రువీకరణ పత్రాల ప్రదర్శన

గతంలో వ్యాట్ ఉన్న సమయంలో వ్యాపారులు వాణిజ్య పన్నుల శాఖ ధ్రువీకరణపత్రాన్ని పొందేవారు. ప్రస్తుతం జీఎస్టీ ధ్రువీకరణను వ్యాపారులు పొందాలి. గతంలో వ్యాట్ నుంచి జీఎస్టీ పోర్టల్లోకి వచ్చిన 16115 మంది డీలర్లలో 15215(95శాతం) మంది జీఎస్టీ పరిధిలో రిజిస్టర్ చేసుకున్నారు. అయితే జూలై 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు కేవలం జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు కేవలం 15,250 మాత్రమే. డిజిటల్ సంతకాల ధ్రువీకరణ సుమారు 14,657 మంది పొందారు. జూలై 1వ తేదీ నుంచి డిసెంబరు వరకు సుమారు 228 మంది కొత్తగా జీఎస్టీ కోసం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాల్లో దరఖాస్తులను పెట్టుకుని అనుమతి పొందారు.

ఆచరణలో విఫలం..

జీఎస్టీపై ప్రజల్లో, వ్యాపారుల్లో అవగాహన పెరగలేదు. వాణిజ్యపన్నుల శాఖాధికారులు మొక్కుబడిగానే అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. దీనిపై కరపత్రాలు పంచాలి. వాల్‌పోస్టర్లు వేయాలి. ఈ పనులేవీ జరగడం లేదు. ఏదైనా సందేహం ఉంటే ఉచిత సహాయ నంబరుకు కాల్ చేస్తే వివరాలు చెప్పాలి. ఇది కూడా సక్రమంగా జరగాలి. జీఎస్టీ పరిధిలో ఉన్న వ్యాపారులంతా తప్పనిసరిగ్గా తాము జీఎస్టీ వ్యాపారులమని దుకాణం వద్ద బోర్డు పెట్టుకోవాలి. దీనిపై ఏ వస్తువుకు ఎంత పన్ను? ఇందులో కేంద్ర, రాష్ట్ర పన్నులు ఎంతెంత? అనే సమాచారం ఉండాలి. కానీ ఈ నిబంధనలను పాటించడంలో వ్యాపారులు నిర్లక్ష్యంగా ఉన్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు నామమాత్రంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా వినియోగదారులకు అవస్థలు తప్పడం లేదు.

● 2015-16 సంవత్సరానికి ప్రభుత్వ ఆదాయం రూ.490 కోట్లు వచ్చిం ది. అయితే 2016-17 సంవత్సరానికి రూ.575 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ లెక్కన 2016-17 సంవత్సరానికి 20 శాతం వృద్ధి పెరిగింది. అయితే ఈ సంవత్సరం జీఎస్టీపై పూర్తి అవగాహన లేకపోవడంతో ఏ విధంగా పన్ను చెల్లించాలో తెలియకపోవడంతో ప్రభుత్వానికి ఆదాయం తగ్గే అవకాశం ఉంది. అంతే కాకుండా సెప్టెంబర్ వరకు వ్యాపారుల లావాదేవీలను తనిఖీ చేయరాదని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీని వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. గతంలో అయితే వ్యాపారుల లావాదేవీలకు ఆడిట్ చేసేవారు. అందులో ఏదైనా తేడా వస్తే పన్నుతో పాటు అపరాధ రుసుం వసూలు చేసేవారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం పెరిగేది.




నామమాత్రంగా తనిఖీలు

వాణిజ్యపన్నుల శాఖ, విజిలెన్స్, తూనికలు, కొలతల శాఖ, మున్సిపల్ ఆరోగ్య విభాగం అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేస్తున్నారు. దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా మారింది. ప్రధానంగా హోటళ్లు, రెస్టారెంట్లు, షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్లు, షోరూంలలో పలు వస్తువులపై ఎలాంటి జీఎస్టీ లేకున్నా బిల్లుపై అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదనపు వసూలుకు రశీదు ఇవ్వడం లేదు. వ్యాపారుల కోసం కేంద్రం ఇటీవల ప్రత్యేకంగా ఇన్‌పుట్ టాక్స్(ఐటీసీ) పద్ధతి ప్రవేశపెట్టింది. దీని కింద పన్నులు చెల్లించిన మొత్తాన్ని వ్యాపారులు రిటర్న్స్ కింద దరఖాస్తు చేసుకొని ఆ మొత్తాన్ని తిరిగి పొందే సౌకర్యం కల్పించారు. ఇందులో వ్యాపారులపై జీఎస్టీ అదనపు భారం ఉండదని మేధావులు అభిప్రాయపడుతున్నారు.




● జీఎస్టీ రిజిస్ట్రేషన్ లేని వారు ఇతర రాష్ట్రాల నుంచి సరుకు తెప్పించుకునే అవకాశం లేదు. ఎందుకంటే ఇతర రాష్ట్రాల నుంచి సరుకు తెప్పించుకోవాలంటే తప్పకుండా జీఎస్టీ నెంబరు ఉండాల్సిందే. జీఎస్టీ నెంబరు కావాలంటే కనీసం సంవత్సరానికి రూ.20 లక్షల టర్నోవర్ దాటాలి. అయితే చిన్న వ్యాపారులు ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఒక వ్యాపారికి సంవత్సరానికి రూ.10 లక్షల లోపే టర్నోవర్ ఉంటుంది. అయితే అతనికి ఇతర రాష్ట్రాల నుంచి సరుకు తెప్పించుకోవాలంటే జీఎస్టీ నెంబర్ ఉంటేనే సరుకు ఇస్తామని ఖరాఖండిగా చెప్పేస్తారు. దీంతో దగ్గరిలోని హోల్‌సేల్ దుకాణం నుంచి సరుకు కొనుగోలు చేస్తాడు.



రూ.20లక్షలు వార్షికాదాయం దాటితే లైసెన్సు

వార్షికాదాయం రూ.20 లక్షలు దాటితే వ్యాపారులు తప్పనిసరిగా జీఎస్టీ లైసెన్సు తీసుకోవాలి. వార్షిక ఆదాయం రూ.70 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉన్న వ్యాపారులు ఒక్క శాతం పన్ను చెల్లించాలి. ప్రతి వ్యాపారి నెలకు మూడు రిటర్న్‌లను సమర్పించాలి. లైసెన్సు పొందని, పన్నులు సకాలంలో చెల్లించని సుమారు 100 మందికి పైగా వ్యాపారుల బ్యాంక్ ఖాతాలకు అటాచ్‌మెంట్ చేస్తూ అధికారులు లేఖలు పంపించారు.







ఎంత పన్ను చెల్లిస్తున్నామో అర్థం కావడం లేదు

జీఎస్టీ వల్ల కొంటున్న వాటిపై ఎంత పన్ను చెల్లి స్తున్నామో అర్థం కావడం లేదు. అందులో సీజీఎస్‌టీ, ఎస్ జీఎస్‌టీ అని రెం డు పన్నులు వసూ లు చేస్తున్నారు. గతంలో అయితే ఒక్క పన్ను మాత్రమే చెల్లించే వాళ్లం. ఇప్పుడు అదే రెండు పన్నులు చెల్లించాల్సి వస్తోంది. మరి వేటికి పన్ను శాతం తగ్గిందో అర్థం కావడం లేదు.

- వేణుగోపాల్, ప్రభుత్వ ఉద్యోగి



ఫైనాన్స్‌లో వడ్డీకి జీఎస్టీ చెల్లించాను

నేను బజాజ్ ఫైనాన్స్‌లో కొంత నగదు తీసుకున్నాను. ప్రతి నెలా క్రమం తప్పకండా వడ్డీ చెల్లిస్తూ వచ్చాను. జూన్ వరకు వడ్డీ ఒక్కరోజు గడువు ముగిసినా కేవలం వడ్డీ మాత్రమే కట్టిం చుకునే వారు. అయితే జూలై నుంచి ఒక్కరోజు గడువు దాటితే వడ్డీ రూ.500 తో పాటు జీఎస్టీ రూ.100 కలిపి మొత్తం రూ.600 వసూలు చేస్తున్నారు. ఇదే మిటని అడిగితే తమ ఫైనాన్స్ సంస్థ కూడా జీఎస్టీ చెల్లిస్తోందని అంటున్నారు. గతంలో డ్రస్ సర్కిల్లో దుస్తులు కొంటే 5 శాతం వ్యాట్ వసూలు చేసేవారు. ఇప్పుడు 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు. **- పి.దస్తగిరిబాబు, ప్రభుత్వ ఉద్యోగి**



పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తాం

వ్యాపారులకు, వినియోగదారులకు జీఎస్టీపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తాం. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన కొన్ని నిబంధనలు వ్యాపారులకు, వినియోగదారులకు అర్థం కాకపోవడం వాస్తవమే. ముఖ్యంగా జిల్లా సరిహద్దు కేంద్రాల్లో తనిఖీ కేంద్రాలను పూర్తిస్థాయిలో తీసేశాం. అయితే మొబైల్ వాహనం ద్వారా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఈ నేపథ్యంలో రవాణా చేసే సరుకు విలువ రూ.50 వేలు దాటితే తప్పకుండా ఆన్‌లైన్‌లో ఈ-వేబిల్లు వేయాలి. అయితే కొంతమంది వ్యాపారులు ఒకే డీలరు నుంచి కొనుగోలు చేసే సమయంలో రూ.49,900 కు కేవలం ఇన్ వాయిస్ బిల్లు మాత్రమే వేసి సరుకును రవాణా చేస్తున్నారు. తనిఖీ సమయంలో ఇటవంటి వాటిని పరిశీలించి వాటి మీద పన్నుతో పాటు అపరాధ రుసుం కూడా వసూలు చేస్తున్నాం.

- టి.తాతారావు, జాయింట్ కమిషనర్, వాణిజ్య పన్నులశాఖ, కర్నూలు.

- సంపద సృష్టి కేంద్రాలకు అవరోధాలు
- చెత్త రహిత గ్రామాలు లక్ష్యం ఎప్పుడో?
- అడుగడుగునా పనులకు ఆటంకాలు
- బిల్లుల చెల్లింపులోనూ ఎనలేని జాప్యం
- 10 శాతం కూడా పూర్తికాని నిర్మాణాలు

పూర్తయ్యేదెన్నడు?



నంద్యాల మండలం రైతునగరంలో చెత్తతో సంపద సృష్టి కేంద్రానికి భూమి పూజ చేస్తున్న మంత్రులు(ఫైల్)

నంద్యాల న్యూస్‌నెట్‌వర్క్, జనవరి 5: మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో సంపద సృష్టి కేంద్రాలు (సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్లు) ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని 53 మండలాలు 889 గ్రామ పంచాయతీ కేంద్రాలలో చెత్తను ఆదాయ వనరుగా మార్చే ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. సంపద సృష్టి కేంద్రాల నిర్మాణానికి గ్రామాల జనాభా ప్రాతిపదికన రూ.3 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఖర్చు చేయాలని నిర్ణయించింది. ప్రజలు వేసిన చెత్తను పంచాయతీ సిబ్బంది సంపద సృష్టి కేంద్రాలకు తరలిస్తారు. ఇక్కడ తడి, పొడి చెత్త, ప్లాస్టిక్, గాజు.. ఇలా వ్యర్థాలను వేరు చేస్తారు. వీటిని శుభ్రం చేయడం ద్వారా రీసైక్లింగ్‌కు ఎగుమతి చేయడం, తడి చెత్తను కుళ్లబెడుతారు. వర్మీ కంపోస్టు తయారు చేసి కిలోల లెక్కన అవసరం ఉన్నవారికి అమ్మడం ద్వారా పంచాయతీలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వ సంకల్పం. గ్రామ పంచాయతీకి కిలోమీటరు దూరం లోపే కనీసం 5 సెంట్ల స్థలం తక్కువ కాకుండా ప్రత్యేకంగా కేటాయించింది. అయితే సంపద సృష్టి కేంద్రాల నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు కలుగుతుండటంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందా? అన్న ప్రశ్న వ్యక్తమవుతోంది.

ఎక్కడి చెత్త అక్కడే..



గ్రామాల్లో సేకరించే చెత్తను ఊరి ముందర, మధ్యలో, ఖాళీ ప్రదేశం ఎక్కడుంటే అక్కడ సిబ్బంది పడేస్తున్నారు. గ్రామాల పరిసరాలన్నీ మురికి కంపు, చెత్త కుప్పలతో దర్శనమిస్తున్నాయి. పశువులు, పందులు, కుక్కలు ఆహారం కోసం కుప్పలను చెల్లాచెదురు చేయడం, దుర్వాసన మరింత పెరిగేలా చేస్తుండటం వల్ల దోమలు, విష పురుగుల బెడద తీవ్రంగా ఉంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటికి శాశ్వతంగా చెక్ పెట్టేందుకు చెత్తను సంపద సృష్టి కేంద్రాలకు తరలించి, రీసైక్లింగ్ చేసి, సేంద్రీయ ఎరువులను తయారు చేయాలన్న సంకల్పానికి ఆదిలోనే అవాంతరాలు ఎదురవుతున్నాయి. సంపద సృష్టి కేంద్రాలను హరిత కేంద్రాలుగా మార్చాలన్న ప్రభుత్వ ఆశయం కూడా నెరవేరేలా లేదు.



ఈ ఫొటో పాణ్యం మండలం గోనవరంలోనిది. రూ.4.48 లక్షలతో చేపట్టిన చెత్త సంపద కేంద్రం బిల్లులు రాక నిలిచిపోయింది. గత ఏడాదిలో పనులు ప్రారంభించారు. పిల్లర్ల వరకు పనులు పూర్తయ్యాయి. అయితే మూడు నెలలుగా ఒక్క రూపాయి కూడా బిల్లు రాకపోవడంతో పనులు ఆగిపోయాయి. మండలంలోని 17 గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది.

పది శాతం కూడా పూర్తికాని నిర్మాణాలు

చెత్త సంపద సృష్టి కేంద్రాల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. 889 గ్రామ పంచాయతీల్లో కేంద్రాలను నిర్మించాల్సి ఉంది. ఇప్పటికి 43 మాత్రమే పూర్తి కావడం గమనార్హం. 346 కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం నిర్మాణాల్లో ఉన్న వాటికి బిల్లుల చెల్లింపుల్లో సైతం తాత్సారం వల్ల కాంట్రాక్టర్లు పనులను వేగవంతం చేయడం లేదని తెలుస్తోంది. దీనికితోడు అధికారులు కూడా పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదు. వివాదాలతో నిలిచిన వాటి గురించి పట్టించుకోకపోవడం లేదు. అడ్డంకులు సృష్టించే వారిపై చర్యలు తీసుకోకపోవడం లేదు. ఇప్పటికైనా జిల్లాలో నిలిచిపోయిన చెత్తతో సంపద సృష్టికేంద్రాల పూర్తికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఈ ఫొటో గోస్పాడులోని చెత్త సంపద కేంద్రం. బిల్లులు సకాలంలో అందకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. గ్రామంలో చెత్త ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారు. ప్రభుత్వం డంపింగ్ యార్డుకు రూ.4.15 లక్షలు కేటాయించింది. ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కాంట్రాక్టర్ ఇప్పటివరకు రూ.3.5లక్షలు ఖర్చు చేశారు. బిల్లులు సరిగ్గా రాకపోవడంతో చాలా గ్రామాల్లో వీటిని నిర్మించడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో నాలుగింటిలో మాత్రమే డంపింగ్ యార్డుల నిర్మాణం జరుగుతున్నాయి.



ఈ నిర్మాణం గడివేముల మండలం కొరటమద్ది గ్రామంలోని కేంద్రం. దీనికోసం ప్రభుత్వం రూ.4.59 లక్షలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ 18 పిల్లర్లును నిర్మించారు. కంపోస్టు తొట్టిల నిర్మాణం కోసం ఇటుకలు లభించక పనులు నిలిచిపోయాయి. సిమెంట్ ఇటుకలు దొరకడంతో షెడ్ నిర్మాణం చేపట్టారు. ఇటుకలు దొరికిన వెంటనే కంపోస్టు తొట్టిల పనులు మొదలు పెడతామని అధికారులు తెలిపారు.



ఇది మహానంది మండలం బుక్కాపురం పంచాయతీకి కేటాయించిన చెత్త సంపద కేంద్రం స్థలం. మండల అధికారులు స్థలాన్ని సేకరించారు. రూ.5 లక్షలతో నిర్మించాలని నిర్ణయించారు. పనులు చేపట్టకపోవడంతో స్థలం నిరుపయోగంగా మారింది. మండలంలోని 7 గ్రామాల్లో స్థలం చూపినా పనులు చేపట్టలేదు. దీంతో ప్రజలు ప్లాస్టిక్, చెత్త, గడ్డిని రోడ్లపై వేస్తున్నారు.



ఇది బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామంలోనిది. ఘన వ్యర్థ పదార్థాల సేకరణ కేంద్రం పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీంతో చెత్తాచెదారం దిబ్బలుగా మారిపోయాయి. జనాభా ప్రాతిపదికన ఒక్కో షెడ్డుకు రూ.3.50 లక్షల నుంచి రూ.4.50 లక్షల వరకు ఖర్చు చేయవచ్చు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలకుగాను బండిఆత్మకూరు షెడ్డు పూర్తయింది. 8 గ్రామాల్లో షెడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మిగిలిన 10 గ్రామాలలో నిర్మాణాలే ప్రారంభం కాలేదు.

What is myopia?



N. Sunilkumar
Senior Faculty

Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. **Define focal length and radius of curvature of a concave lens.**

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. **What are the laws of reflection through curved mirrors?**

Ans: Laws of reflection:
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. **Define 'power' of a convex lens. What is its unit?**

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P=\frac{1}{f}$
SI unit of power of lens is dioptre (D).

4. **What is dispersion? Which composite colour gets relatively more dispersed?**

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. **What is myopia? How can it be corrected?**

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.


6. **What is hypermetropia? How can it be corrected?**

Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia.
Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. **Define critical angle. Explain total internal reflection using a neat diagram.**


Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.
When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.




Explanation:
When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.
The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).
As the angle of incidence increases the angle of refraction also increases and finally becomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.
Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.

8. **With a neat labelled diagram explain the formation of image in a simple microscope.**

Ans: A simple microscope is a converging lens of small focal length.
In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. **(a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.**
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: Snell's law: The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$$\frac{\sin i}{\sin r}=\text{constant} \quad \text{or} \quad \frac{\sin i}{\sin r}=\mu_{21}$$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR
$\angle A+\angle QNR=180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)
From triangle QNR, $r_1+r_2+\angle QNR=180^0$ ...(ii)
from Eq. (i) and (ii), $r_1+r_2=A$ ...(iii)
As total deviation δ is external angle in triangle QMR
$\delta=(i-r_1)+(e-r_2)$
$\delta=i+e-A$ ...(iv)
From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i=e$ the ray will have same deviation for two values of i and e
At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.
When $\delta=D_m$ we have $i=e$ and $r_1=r_2$
$\therefore$ from Eq. (iii) $2r=A$ or $r=\frac{A}{2}$
from Eq. (iv) $D_m=2i-A$ or $i=\frac{A+D_m}{2}$
The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21}=\frac{\mu_2}{\mu_1}=\frac{\sin i}{\sin r}=\frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21}=\frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i=45^0$
angle of refraction $r=90^0$
refractive index $n=?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu=\frac{\sin r}{\sin i}=\frac{\sin 90^0}{\sin 45^0}=\frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)}=\sqrt{2}=1.414$$

10. **(a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.**
(b) An object is placed at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$$\frac{1}{v}+\frac{1}{u}=\frac{1}{f}$$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$$\frac{B'A'}{PM}=\frac{B'F}{FP} \quad \text{or} \quad \frac{B'A'}{BA}=\frac{B'F}{FP} \quad (\because PM=AB) \quad ...(i)$$

Also as $\angle APB=\angle A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$$\therefore \frac{B'A'}{BA}=\frac{B'P}{BP} \quad ....(ii)$$

From Eq.(i) and (ii)

$$\frac{B'F}{FP}=\frac{B'P}{BP} \quad ....(iii)$$

But $B'F=B'P-FP$

$\therefore$ Eq. (iii) becomes, $\frac{B'P-FP}{FP}=\frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention
$B'P=-v, FP=-f$ and $BP=-u$

$$\frac{-v-(-f)}{-f}=\frac{-v}{-u} \quad \text{or} \quad \frac{v}{f}-1=\frac{v}{u}$$

$$\frac{v}{f}=1+\frac{v}{u} \quad \therefore \frac{1}{f}=\frac{1}{v}+\frac{1}{u}$$

This relation is mirror equation.
Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$$m=\frac{h'}{h}=-\frac{v}{u}$$

(b) Object distance $u=-5cm$
focal length $f=15cm$
image distance $v=?$
from lens formula, $\frac{1}{v}-\frac{1}{u}=\frac{1}{f}$

$$\frac{1}{v}+\frac{1}{5}=\frac{1}{15}$$

$$\frac{1}{v}=\frac{1}{15}-\frac{1}{5}=\frac{1-3}{15}=\frac{-2}{15} \quad \therefore v=-7.5cm$$

Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?


ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000
2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు
3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు
4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ
5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు
6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా
7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ
8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు
9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు
10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్
11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ
12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి
14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం
16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం
17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ
19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.
1. కల్ప ఎ. సక్రమ ఉచ్చారణ
2. శిక్ష బి. సూత్రాలు
3. నిరుక్త సి. స్వర ఉచ్చారణ
4. చందస్సు డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం ఇ. భవిష్యత్ తరం
ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి
20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ
21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు
23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుధాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు
24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన
25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు
26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి
27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం
28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ
29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం
30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు
31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ
32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు
33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ
34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురచరిస్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు
35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు
36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ
37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం
38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా
39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు
40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు
41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు
42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) ఆశ్విని దేవతలు డి) అగ్ని
43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు
44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథీయిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు
45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ
46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం
48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం
49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ
50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు
52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఎ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఎ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ:
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 26

వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

ఆళ్లగడ్డ టౌన్

ఆళ్లగడ్డ - రుద్రవరం - చాగలమర్రి - శిరివెళ్ల - ఉయ్యాలవాడ - దొర్నిపాడు

పప్పుదినుసుల సాగుపై అవగాహన

శిరివెళ్ల, జనవరి 5: జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా మండలంలోని గుంప్రమాన్‌దిన్నె రైతులకు నంద్యాల వ్యవసాయాధికారి సుందరం పప్పుదినుసుల సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. శనగ, వేరుశనగ, పొద్దుతిరుగుడు, కొర్ర, సజ్జ తదితర పప్పుదినుసు పంటల సాగులో పాటించాల్సిన మెలకువలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

'సీపీఎస్‌ను రద్దు చేయాలి'

ఆళ్లగడ్డ, జనవరి 5: ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు శాపంగా మారిన కొత్త సీపీఎస్ విధానం రద్దు చేయాలని ఎస్టీవో సంఘం జిల్లా నాయకుడు దస్తగిరిరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని బాలుర వసతి గృహంలో సీపీఎస్ విధానాన్ని రద్దు కోరుతూ ఐక్య కార్యాచరణ సంఘం నాయకుడు వరప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పెన్షన్ విధానాన్ని అమలులోకి తేవటంతో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల జీవితం దుర్భరంగా మారిందన్నారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు రోడ్డున పడుతున్నారని అన్నారు. ఈనెల 9న జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టాలని కోరారు. 11న జిల్లా కేంద్రాలలో ధర్నాకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఐజయ్య, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి భార్గవరామయ్య, ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, ఎస్టీయూ నాయకుడు శివశంకర్, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు శివారెడ్డి, ఎన్‌జీవో సంఘం నాయకులు సుబ్బారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

రుద్రవరం, జనవరి 5: మండలంలోని టి.లింగందిన్నె గ్రామంలో రూ.65 లక్షలతో సీసీ రోడ్డు పనులను శుక్రవారం సర్పంచ్ లక్ష్మీదేవి ప్రారంభించారు. సర్పంచ్, టీడీపీ నాయకుడు చిన్ని కృష్ణ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం, పంచాయతీ నిధులతో రూ.65 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు.

ప్రజా చైతన్యానికి సైకిల్ ర్యాలీ

» ఏపీ ఎస్‌పీఎఫ్ రాయలసీమ జోన్ ఎస్పీ రామిరెడ్డి

చాగలమర్రి, జనవరి 5: ప్రజల్లో చైతన్యం కోసం సైకిల్ ర్యాలీ చేపట్టినట్లు ఏపీ ఎస్‌పీఎఫ్ రాయలసీమ జోన్ ఎస్పీ రామిరెడ్డి తెలిపారు. ఇంధనం పొదుపు, ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యం, పలు విషయాల గురించి ప్రజలకు తెలియజేస్తూ వారిలో చైతన్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ ర్యాలీ చేస్తున్నామని చెప్పారు. మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల నుంచి చేపట్టిన సైకిల్‌యాత్ర ర్యాలీని ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి, రాయలసీమ జోన్ ఎస్పీ రామిరెడ్డి ప్రారంభించారు. ఈ ర్యాలీ చాగలమర్రి గ్రామంలోని 40వ జాతీయ రహదారిపై కొనసాగింది. 60 మంది రక్షక దళ సిబ్బంది, విద్యార్థులు సైకిల్ తొక్కుతూ కడప జిల్లాకు తరలివెళ్లారు. వీరిలో ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి మైదుకూరు వరకు సైకిల్ తొక్కారు. ఆళ్లగడ్డ సీఐ దస్తగిరి, ఎస్‌ఐ మోహన్‌రెడ్డి దువ్వూరు వరకు సైకిల్ తొక్కి రక్షకదళ సిబ్బందికి వీడ్కోలు పలికారు. ముందుగా సెయింట్‌ఆన్స్ ఉన్నత పాఠశాలలో సైకిల్ ర్యాలీపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు ఈ సదస్సులో బాలుర పాఠశాల విద్యార్థులు, కస్తూర్బా, సెయింట్స్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, రక్షకదళ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. ఈ సభలో ఏపీ ఎస్‌పీఎఫ్ ఎస్పీ రామిరెడ్డి మాట్లాడుతూ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా 13 జిల్లాల్లో రక్షకదళ సిబ్బంది సైకిల్ ర్యాలీ చేపట్టామని తెలిపారు. గత నెల 27న శ్రీకాకుళంలో ఈ ర్యాలీని ప్రారంభించామని చెప్పారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు 1,168 కి.మీ. సైకిల్ యాత్ర చేస్తామని తెలిపారు. రోజు 100 కి.మీ. సైకిల్ ర్యాలీ ఉంటుందని తెలిపారు. చాగలమర్రి నుంచి కడప వరకు 62 కి.మీ. సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నామని, ఈ ర్యాలీని చాగలమర్రి నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈనెల 7న అనంతపురం చేరుకొని సైకిల్ ర్యాలీ ముగుస్తుందని తెలిపారు. సైకిల్ తొక్కటం వల్ల ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ ఏపీ ఎస్‌పీఎఫ్ చేపట్టిన సైకిల్ ర్యాలీ అభినందనీయమన్నారు. ఎస్పీ రామిరెడ్డి, డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐలను సన్మానించారు. కార్యక్రమంలో రక్షకదళ డీఎస్పీ శంకర్‌రావు, సీఐ అశోక్‌కుమార్‌రెడ్డి, ఆళ్లగడ్డ సీఐ దస్తగిరిబాబు, ఎస్‌ఐ మోహన్‌రెడ్డి, హెచ్ఎంలు అజరయ్యబాబు, స్మిత, విక్టోరియా, ఎస్ఐలు, రక్షకదళ సిబ్బంది పాల్గొన్నారు.



సైకిల్ ర్యాలీలో ఎస్పీ రామిరెడ్డి, ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి, సీఐ దస్తగిరిబాబు తదితరులు

హెల్మెట్ ధరించండి: ఎస్‌ఐ

చాగలమర్రి, జనవరి 5: ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోవాలని ఎస్‌ఐ మోహన్‌రెడ్డి సూచించారు. హెల్మెట్ వాడకంపై కోటగడ్డ మసీదులో ముస్లింలకు అవగాహన కల్పించారు. అతి వేగం ప్రమాదకరమని, పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ఆయన అన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామని తెలిపారు. అందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆళ్లగడ్డ, జనవరి 5: జనసేన పార్టీ క్యాలెండర్‌ను నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మునయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు క్యాలెండర్‌ను ఆవిష్కరించామని అన్నారు. ఇప్పటికే పార్టీ విధి విధానాలపై కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన చెప్పారు.

యువత దేశాభివృద్ధికి పాటుపడాలి: మంత్రి

ఆళ్లగడ్డ, జనవరి 5: యువత దేశాభివృద్ధికి పాటుపడాలని మంత్రి అఖిలప్రియ సూచించారు. శుక్రవారం ఆమె స్వగృహంలో ఏబీవీపీ 36 రాష్ట్ర మహాసభల బ్రోచర్‌ను విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ యువత గ్రామ, రాష్ట్రాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఏబీవీపీ రాష్ట్ర మహాసభల్లో విద్యార్థులకు ఉపయోగపడే వాటిపై తీర్మానాలు చేసి ఆచరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ అంబటి మహేశ్వర్‌రెడ్డి, అనంత విద్యా సంస్థల అధినేత రామసుబ్బారెడ్డి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గౌస్, బాగ్ కన్వీనర్ క్రాంతి, పట్టణ అధ్యక్షుడు రమణ, కార్యకర్తలు సునీల్, రఫి, మహబూబ్‌బాషా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఏబీవీపీ మహాసభల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మంత్రి

మహిళా రక్షణకు బాసటగా నిలుద్దాం: డీఎస్పీ

ఆళ్లగడ్డ, జనవరి 5: మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టి మహిళల రక్షణకు బాసటగా నిలుద్దామని ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి పిలుపునిచ్చారు. సావిత్రి బాయి జయంతి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి డీఎస్పీ చక్రవర్తి శుక్రవారం విద్యార్థినులతో ర్యాలీని ప్రారంభించారు. డీఎస్పీ మాట్లాడుతూ మహిళలకు అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే అడుగుజాడల్లో మహిళలు నడవాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, నంద్యాల డివిజన్ ఉపాధ్యక్షుడు చాకరాజువేముల రమణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, సీఐ దస్తగిరిబాబు, ఎస్‌ఐ రామయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి అధ్యక్షుడు నరసింహ, దొర్నిపాడు బత్తుల కృష్ణయ్య, విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్, ప్రజ్ఞ, కేవీ సుబ్బారెడ్డి, ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎస్పీ చక్రవర్తి

టీడీపీలో చేరిన వైసీపీ మహిళా నాయకులు

ఉయ్యాలవాడ, జనవరి 5: మండలంలోని హరివరం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు సుంకమ్మ, అంజలి, మరి కొంత మంది మహిళలు టీడీపీలో చేరారు. మంత్రి అఖిలప్రియ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసమే టీడీపీలో చేరుతున్నామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని వారు అన్నారు.

'ప్రజా సంక్షేమానికి పాదయాత్ర'

ఆళ్లగడ్డ, జనవరి 5: గ్రామాల్లోని ప్రజల క్షేమం కోరుతూ తిరుమలకు కాలినడకన బయలుదేరినట్లు ఆర్.పాంపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి తెలిపారు. ప్రతి ఏడాది జనవరి మాసంలో కాలినడకన వెళ్తున్నట్లు తెలిపారు. తిరుమలకు వారం రోజుల్లో చేరుకుంటామని ఆయన తెలిపారు. గ్రామాల్లో ప్రజలు పాడి పంటలతో కళకళలాడాలని కోరారు. కార్యక్రమంలో కర్నాటి రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రగా వెళ్తున్న పాంపల్లె గ్రామస్థులు

విద్యా వికాసంపై అవగాహన



విద్యావికాసంపై అవగాహన సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని బీబీఆర్ పాఠశాలలో 'విద్య' ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
భవాని:	హలో!
శ్రీరామ మినీ:	ప్రాజెక్ట్ జెడ్
ఏవీ:	ఒక్క క్షణం
లక్ష్మీప్రసన్న:	తొలి పరిచయం
రామలక్ష్మి:	కంట్రీస్

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోటా	10
వంకాయలు	30
బంగాళాదుంప	20
మట్టికాయలు	40
బీన్స్	40
కాకరకాయలు	40
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	40
క్యారెట్	40
క్యాబేజీ	30
ముల్లంగి	40
బీరకాయలు	30
దొండకాయలు	30
బీట్‌రూట్	30
పచ్చిమిర్చి	30
ఉల్లిగడ్డలు	40
చిక్కుడు కాయలు	40
అల్లం	85

వెదురు, కలప ఆదాయం రూ.9 లక్షలు

రుద్రవరం, జనవరి 5: రుద్రవరం కలప డిపోలో నంద్యాల లాగింగ్ డీఎఫ్‌వో అశోక్‌కుమార్ శుక్రవారం వెదురు, కలప వేలం నిర్వహించారు. రెండవ తరగతి 5 లాట్లు, మూడవ తరగతి ఒక లాటు మొత్తం 31,500 వెదుర్లు వేలం వేశారు. ఈ వెదురు వేలంలో రూ.8,66,600లఆదాయం వచ్చింది. అలాగే కలప వేలంలో రూ.33,900లు ఆదాయం వచ్చింది. ఈ వేలంలో రేంజర్ నాసిర్‌జా, సెక్షన్ ఆఫీసర్లు సత్యనారాయణ, అన్వర్‌ఉసేన్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

- జన్మభూమిలో మంత్రి అఖిలప్రియ
- వెల్లువెత్తుతున్న వినతులు


గోవిందపల్లెలో అన్నప్రాసన నిర్వహిస్తున్న అధికారులు


ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి అఖిలప్రియ


మర్రిపల్లెలో ముగ్గులను పరిశీలిస్తున్న అధికారులు

ఉయ్యాలవాడ, జనవరి 5: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పర్యాటక మంత్రి భూమా అఖిలప్రియ ప్రజలకు సూచించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హరివరం గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఓబులేసు అనే వ్యక్తికి రూ.2 లక్షలు చంద్రన్న బీమా పత్రాన్ని అందజేశారు. ఆమె మాట్లాడుతూ చంద్రన్న బీమా పేదలకు వరమని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో నాయకులు, ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే రోజులు వస్తాయని ఆమె అన్నారు. కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థినుల నృత్యం అందరినీ ఆకట్టుకుంది. వ్యవసాయాధికారులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మంత్రి పరిశీలించారు. తైవాన్ స్ప్రేయర్లను పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో రామసుందర్‌రెడ్డి, బీవి రామిరెడ్డి, జడ్పీటీసీ సుభద్ర, ఎంపీపీ మల్లిశ్వరి, మండల టీడీపీ అధ్యక్షుడు కూడాల నారాయణ రెడ్డి, గ్రామ సర్పంచు మురళి, బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, నర్సిరెడ్డి, కర్నాటి ప్రభాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, గడ్డం దస్తగిరిరెడ్డి, పేరెడ్డి మోహన్‌రెడ్డి, అల్లూరి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ రాజగోపాల్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో..

మండలంలోని మిట్టపల్లె, మర్రిపల్లె గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నోడల్ అధికారి వెంకటరమణ శర్మ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో రాముడు, ఈవోపీఆర్డీ మధుసూదన్‌రెడ్డి, ఏవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఏపీవో నర్సిరెడ్డి, ఎంఈవో శోభావివేకవతి తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టనట్లు నోడల్ అధికారి సంజీవ రాజు తెలిపారు. శుక్రవారం పెద్దవంగలి, చిన్న వంగలి గ్రామాల్లో గ్రామ సర్పంచులు కల్యాణి, పాములేటి అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. రేషన్ కార్డులు, పెట్టుబడి నిధి పత్రాలు భూసార పరీక్ష ఫలితాల పత్రాలు పంపిణీ చేశారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఐజయ్యబాబు, తహసీల్దార్ మాలకొండయ్య, ఎంపీడీవో రాణెమ్మ, ఎంఈవో అనూరాధ, ఏసీడీపీవో సావిత్రి, వైద్యాధికారి భార్గవి, ఏఈలు కొండా రెడ్డి, సిద్ధారెడ్డి, సత్యనారాయణమూర్తి, కాంప్లేక్స్ చైర్మన్ అజరయ్యబాబు, సూపర్‌వైజర్లు పద్మావతి, హసనమ్మ, రామలింగారెడ్డి, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, ఏపీవో రామసుబ్బయ్య, కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్, కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, వీఆర్వో ఇమామ్‌బాష పాల్గొన్నారు. 18 గ్రామ పంచాయతీల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అలాగే క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

శిరివెళ్లలో..

గ్రామాల్లోని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించటమే ధ్యేయమని మండల నోడల్ అధికారి సాంబశివరావు అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గోవిందపల్లె గ్రామంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్‌లు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. గ్రామస్థుల నుంచి వచ్చిన అర్జిలను అధికారులు తీసుకున్నారు. అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన విద్యా వికాసం అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో సద్గుణబాయి, తహసీల్దార్ ఇంద్రాణి, ఈవోపీఆర్డీ సాల్మన్, ఎంఈవో మహబూబ్‌బాషా, సర్పంచ్ లక్ష్మీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రుద్రవరంలో..

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల చెంతకే వెళ్లాలన్న లక్ష్యంతో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తోందని టీడీపీ నాయకులు గంధం భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని టి.లింగందిన్నె, నాగులవరం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు సర్పంచ్ లక్ష్మీదేవి, సుభద్రల అధ్యక్షతన జరిగాయి. నోడల్ ఆఫీసర్ సోమ శివారెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీఎం సందేశం చదివి వినిపించారు. నాగులవరంలో చంద్రన్న కానుకలను టీడీపీ నాయకులు గంధం భాస్కర్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్, ఎంపీడీవో పంపిణీ చేశారు. టి.లింగందిన్నెలో తహసీల్దార్ శివరాముడు పంపిణీ చేశారు. రెండు గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. నాగులవరంలో 65 రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోగా 16 మంజూరు కావటంతో ప్రజలు రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. నోడల్ ఆఫీసర్ జోక్యం చేసుకొని ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. రెండు గ్రామాల్లో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈలు రామకృష్ణనాయక్, రాజారఘువర్మ, మదన్‌మోహన్, చంద్రశేఖర్, ఏపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం నాగమ్మ, ఏపీవో ప్రసాదరావు, టీడీపీ నాయకులు చిన్నికృష్ణ, ఆర్ఐ మహబూబ్‌బాషా, బీట్ ఆఫీసర్ రామేశ్వరి, ఈవోపీఆర్డీ రామకృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.


ఆర్.నాగులవరంలో చంద్రన్న కానుకల పంపిణీ

‘అప్రమత్తంగా ఉండాలి’

చాగలమర్రి, జనవరి 5: ప్రజలు కంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నంద్యాల శాంతిరామ్ వైద్యశాల కంటి వైద్య నిపుణుడు సంజీవకుమార్ సూచించారు. చాగలమర్రి గ్రామంలో సల్లా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటివైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటి వైద్య పరీక్షలను వైద్యుడు సంజీవ కుమార్ నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 150 మందికి కంటి పరీక్షలు చేశారు. వైద్యుడు మాట్లాడుతూ ఏ మాత్రం అనారోగ్యంగా ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కంటి సంబంధిత వ్యాధుల పట్ల మరింత జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యుడు నరసింహప్రసాద్, కాశీనాయన సేవా సంస్థ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

ఆళ్లగడ్డ, జనవరి 5: మండలంలోని ఆర్.క్రిష్ణాపురం గ్రామానికి చెందిన సహదేవరెడ్డిపై అదే గ్రామానికి చెందిన ప్రతాప్, సుబ్బరాయుడు, నాగేంద్ర, సురేష్, సుధాకర్‌రెడ్డి, ఈరమ్మ, కుమారి దాడి చేశారని రూరల్ పోలీసులకు బాధితుడి భార్య రమణమ్మ ఫిర్యాదు చేశారు. పాత మనస్పర్థలు మనసులో పెట్టుకొని ఇంటి వద్ద ఉన్న తన భర్తపై రోకలి బండతలపై కొట్టారని తెలిపారు. రూరల్ ఎస్ఐ రామయ్య మాట్లాడుతూ ఫిర్యాదు మేరకు దాడికిగల కారణాలను విచారించి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

‘ఉపాధ్యాయులు కీలకం’

శిరివెళ్ల, జనవరి 5: విద్యార్థులను తీర్చిదిద్ది బంగారు భవిషత్తు అందించటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాధికారి మహబూబ్‌బాషా అన్నారు. మండలంలోని ఇసుకపల్లె ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు రాజారావు దంపతులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగసుందరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగసుందరి విద్యా కమిటీ చైర్మన్ గురుమూర్తి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దీక్షాధారుల పాదయాత్ర

చాగలమర్రి, జనవరి 5: చాగలమర్రి గ్రామంలో గోవిందస్వాముల దీక్షాధారులు శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. గాజులపల్లెకు చెందిన దీక్షాదారులు రాముడు, రఘు, మరి కొందరు ఇరుముడితో ఈ పాదయాత్ర చేపట్టారు. 300 కి.మీ. పాదయాత్ర చేస్తున్నట్లు వారు తెలిపారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తమ దీక్షను ముగిస్తామని చెప్పారు.

‘బడిలో చేర్పించండి’

చాగలమర్రి, జనవరి 5: గ్రామాలలో బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలంటూ విద్యార్థులు, అధికారులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. విద్యాహక్కు చట్టం మన అందరి బాధ్యత అనే నినాదంతో పురవీధుల గుండా ర్యాలీ చేశారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు గాంధీ సెంటర్ వద్ద ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి, ఈవో వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం రమాదేవి, సీఆర్పీలు అమీర్‌ఖాన్, కొండయ్య, ఐఈఆర్టీ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎదుగుదల లేని ఆరేళ్ల బాలుడు

- పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని నాయనమ్మ వినతి

రుద్రవరం, జనవరి 5: మండలంలోని టి.లింగందిన్నె గ్రామానికి చెందిన శ్యామల, నరసింహుడు దంపతులకు రెండో సంతానం ప్రభాస్. ఆరేళ్లయినా ఎదుగుదల లేదు. మాటలు రావు. అన్నం పెడితేనే తింటాడని నానమ్మ బాల వెంకటమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమి గ్రామ సభ వద్దకు ఆమె వెళ్లి చాలా ఇబ్బందులు పడుతున్నామని, పింఛన్ ఇప్పించి ఆదుకోవాలని అధికారులను కోరారు.


మనవడితో బాలవెంకటమ్మ

వాసవీమాతకు లక్ష పుష్పార్చన

చాగలమర్రి, జనవరి 5: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీ మాతకు మహిళామండలి సభ్యులు లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో వాసవీ మాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అమ్మవారిని వెండిరథంలో కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు.


అభిషేకాలు చేస్తున్న మహిళలు

‘9న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి’

ఆళ్లగడ్డ, జనవరి 5: కర్నూలు విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట ఈ నెల 9న చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐక్యవేదిక నాయకులు శ్రీనివాసులు, భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మాట్లాడుతూ . విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను సంక్రాంతి లోపే సాధించుకొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుందామని వారు పిలుపునిచ్చారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

భోగాపురం ఎయిర్‌పోర్టు

సీఈగా ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ?

కర్నూలు, జనవరి 5: రాష్ట్ర రోడ్లు భవనాలశాఖలో ఉన్నత స్థాయి అధికారుల పదోన్నతుల ప్రక్రియ ఈ మధ్యకాలంలో జరిగింది. ఈ క్రమంలో కర్నూలు ఆర్ అండ్ బీ ఎస్‌ఈ ఎల్.శ్రీనివాసరెడ్డి కూడా చీఫ్ ఇంజనీరుగా పదోన్నతి పొందినట్లు సమాచారం. అయితే సదరు ఎస్‌ఈ శ్రీనివాసరెడ్డిని విజయనగరం జిల్లా భోగాపురంలో నూతనంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి చీఫ్ ఇంజనీరుగా నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. అయితే సదరు ఎస్‌ఈ టూరిజం శాఖ సీఈగా వెళ్లేందుకు సుముఖత



ఎల్.శ్రీనివాసరెడ్డి

చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా పదోన్నతిపై ఇతర శాఖలకు వెళ్లనున్నట్లు ఆర్ అండ్ బీ అధికారులు చెబుతున్నారు.

రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

▸ నేటి నుంచి ప్రారంభం



పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాంటిస్సోరి పాఠశాలల విద్యాసంస్థల అధినేత రాజశేఖర్

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 5: రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఏ.క్యాంప్ మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో 6, 7, 8 తేదీలలో నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఏ.క్యాంప్ మాంటిస్సోరి పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కే.శ్రీనివాస్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా విద్యార్థులతో శాస్త్రీయ ఆలోచనను పెంపొందించడానికి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. పాఠశాలల స్థాయిలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ ఉత్తమ ప్రదర్శన కనబర్చిన రాష్ట్ర స్థాయిలో జరిగే సంబరాల్లో పాల్గొంటారన్నారు. ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ సత్యనారాయణ ప్రారంభిస్తారన్నారు. ప్రారంభ సభ, సైన్స్ టాక్ కార్యక్రమానికి శాస్త్రవేత్త సీసీఎంబీ పూర్వ సంచాలకులు సీహెచ్ మోహన్‌రావు, ఎన్ఐటీ ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య, మోటారు కృష్ణప్రసాద్ హాజరవుతారన్నారు. 8వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమానికి రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.నరసింహులు, ఎమ్మెల్సీ బాల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్, మున్సిపల్ కమిషనర్ డా.సీబీ హరినాథ్‌రెడ్డి, కేఎంసీ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు చల్లా రవికుమార్ హాజరుతున్నారన్నారు. మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్, డా.విజయశంకర్, విజయకుమార్, పాఠశాల అధ్యాపకులు జేవీవీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్ఠం	గరిష్ఠం
వేరుశనగ	668	2102	4189
ఆముదం	273	3509	3882
వాము	95	2012	10652
ఉల్లి	310	2050	3710
ఎండుమిర్చి	31	1400	9000
శనగ	31	4109	4181
కందులు	126	3412	4382
మొక్కజొన్న	50	1112	1240

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	10983	3601	5337
వేరుశనగ	1286	2166	4090
ఆముదం	207	3421	3952
పొద్దుతిరుగుడు	83	2701	2931

పెద్దాసుపత్రిలో మన ఊయల ప్రారంభం



మన ఊయలను ప్రారంభిస్తున్న రెండో జేసీ రామస్వామి

కర్నూలు, జనవరి 5: పిల్లలు వద్దనుకునే తల్లుల కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలోని చిన్న పిల్లల వార్డులో ఓ ఊయలను ఏర్పాటుచేశారు. దానికి మన ఊయల అని పేరు పెట్టారు. అందులో పిల్లలను వదిలేస్తే వారి బాగోగులను స్త్రీ శిశు సంక్షేమ శాఖ చూసు కుంటుంది. ఇటీవల శిశువులను ఎక్కడ పడితే అక్కడ వదిలేస్తుండడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఊయలను రెండవ జాయింట్ కలెక్టర్ రామస్వామి శుక్రవారం ప్రారంభించారు. రోజూ ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఊయల ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్, సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ శ్రీరాములు, మేనేజర్ భానుకుమార్, కర్నూలు అర్బన్ సీడీపీవో వరలక్ష్మి, డీసీపీవో శారద, శిశు గృహ మేనేజర్ మోహతాజ్ బేగం, ఎన్‌జీవో మోహన్‌రాజు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం

▸ ఒక్కో కుటుంబానికి రూ. 10 వేలు అందజేసిన రైతు స్వరాజ్య వేదిక

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 5: జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న తొమ్మిది రైతు కుటుంబాలకు రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని పొదుపు భవన్‌లో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన అమెరికాలో ఐ ఫర్‌ఫార్మర్ శ్రీనివాస్ జిల్లాలోని రైతుల కష్టాలను తెలుసుకొని, ఆత్మహత్య చేసుకున్న రైతుల పిల్లల చదువుకు అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రైతు స్వరాజ్యవేధిక రాష్ట్ర కమిటీ సభ్యుడు మోహన్ కండింపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో 1598 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే 292 మందికి మాత్రమే ప్రభుత్వం సహాయం అందజేసిందని అన్నారు. ఆత్మహత్యల్లో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో ఉండగా 170 మంది రైతుల ఆత్మహత్యలతో కర్నూలు జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. అయితే ఇప్పటి వరకు 19 మందికి మాత్రమే ఆర్థిక సహాయం అందించిందన్నారు. మరణించిన రైతుల్లో ఎక్కువగా కౌలు రైతులు ఉన్నారన్నారు. జీవో 421, 62 ప్రకారం ఒక్కొక్కరికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

● ఆర్థిక సాయం అందుకున్న రైతు కుటుంబాలు

తుగ్గలి మండలం గిరిగెట్ల గ్రామానికి చెందిన గొర్ల మహానందమ్మ, కల్లూరు మండలం ఆశ్వర్థపురం గ్రామానికి చెందిన నూరంబి, కోడుమూరు మండల కేంద్రంలోని గొల్ల సోమేశ్వరమ్మ, పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన రవికుమార్, గూడూరు మండలం జూలకల్లు గ్రామానికి చెందిన వెంకటమ్మ, కర్నూలు మండలం జొహరాపురం గ్రామానికి చెందిన షేక్ నూర్జహాన్, ఆలూరు మండలం మొలగవెల్లి గ్రామానికి చెందిన బేంగారు రామేశ్వరమ్మ, కర్నూలు మండలం పడిదంపాడు గ్రామానికి చెందిన శ్యామలమ్మకు రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో రూ. 10 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శేషఫణి, రైతు స్వర్జా వేదిక సభ్యులు నవీన్ రామిసెట్టి, పోతుల శేఖర్, మోహన్ కృష్ణ, స్వప్న, దామోదరం రాధాకృష్ణ, డాక్టర్ విజయశంకర్, లింగస్వామి, మోజేస్, సోమశేఖర్ అదితి మిల్లెట్స్‌లు పాల్గొన్నారు.

చిత్ర కళా ప్రదర్శనకు కోటేష్ ఎంపిక

నంద్యాల (కల్చరల్), జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి -మాఊరు కార్యక్రమానికి సంబంధించిన ఊహా చిత్రాలను వేసేందుకు రాష్ట్రానికి చెందిన 35 మంది చిత్రకారులను ఎంపిక చేశారు. వీరిలో కోటేష్ ఒకరు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో చిత్ర కళానైపుణ్యం గల చిత్రకారులను ఎన్నుకున్నారు. వీరికి 8వ తేదీ సోమవారం విజయవాడలోని జీవీఆర్ ప్రభుత్వ సంగీత కళాశాలలో స్పాట్ పెయింగ్స్ వేస్తారు. తర్వాత వీరి చిత్రాలకు ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. వీరికి నగదు,



మెమొంటో, ప్రశంసాపత్రాలతో సన్మానం ఉంటుందని కోటేష్ తెలిపారు.

కర్నూలు సినిమా గైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: జవాన్, హలో, ఖాకీ, టైగర్, ఎంసీఏ, **శ్రీరామ:** హలో, **రాజ్:** ఎంసీఏ, **వెంకటేష్ కాంప్లెక్స్:** రాజుగారి గది 2, మహానుభావుడు, జై లవకుశ, **భరత్ కాంప్లెక్స్:** మళ్లీ రావా, హలో, టెన్ **విక్టరీ:** రాజా ది గ్రేట్



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- ✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
- ✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
- ✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
- ✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.


జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________

జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

ఉజ్జయినిలో శ్రీశైలం

- శివ మహోత్సవాల్లో మల్లికార్జున జ్యోతిర్లింగ ప్రదర్శనశాల
- స్టాల్‌ను సందర్శించిన మధ్యప్రదేశ్ సీఎం శివాజీసింగ్ చౌహాన్
- మల్లన్న క్షేత్ర పోస్టల్ కార్డు విడుదల

శ్రీశైలం, జనవరి 5: మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని మహాకాళేశ్వరం జ్యోతిర్లింగ క్షేత్రంలో శివ మహోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల సంద ర్భంగా భక్తుల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా దేశంలోని మిగిలిన 11 జ్యోతిర్లింగ క్షేత్రాలకు సంబంధించిన ఆధ్యాత్మిక స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శ్రీశైల దేవస్థానం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయ దేవాలయాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనశాల విశేషంగా ఆకట్టుకుంది. దేవస్థానం స్టాల్స్‌ను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివాజీసింగ్ చౌహాన్ సందర్శించి శ్రీశైల క్షేత్రం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈమేర కు దేవస్థానం అధికారులు ఎంపీ



ఉజ్జయిని క్షేత్రంలో శ్రీశైల దేవస్థాన ప్రదర్శనశాల (ఇన్‌సెట్‌లో) సీఎం సందర్శన

సీఎంను స్వామి అమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, క్యాలెండర్, డైరీలు అందజేసి సత్కరించారు. ఉజ్జయిని శివ మహోత్సవాల్లో శ్రీశైల దేవస్థానం నుంచి అధికారులు, అర్చకులు, వేదపండితులు పాల్గొం టున్నారు. ఆయా జ్యోతిర్లింగక్షేత్రాల్లో ఆలయ నిర్వహణ, పూజా విధానాలు, భక్తులకు కల్పిస్తోన్న వివిధ సౌకర్యాలు, ధర్మ ప్రచారం మొదలైన వాటిపై ప్రత్యేక సమావేశాలు, చర్చా వేదికలు నిర్వహిస్తున్నారు. అలాగే ఉజ్జయిని ప్రధాన వీధు ల్లో 12జ్యోతిర్లింగాల శోభయాత్రలు జరుగుతున్నాయి. శ్రీశైల దేవస్థాన ప్రదర్శనశాలలో బుల్లితెర ఏర్పాటు చేసి హిందీ, ఆంగ్ల బాషల్లో శ్రీశైలక్షేత్ర డాక్యుమెంటరీలు, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది మహోత్సవాల విశేషాలు ప్రత్యే కంగా ప్రదర్శిస్తున్నారు.

శ్రీశైల క్షేత్ర పోస్టల్ కార్డు విడుదల...

ఉజ్జయిని శివ మహోత్సవాల్లో శుక్రవారం భారత తపాల శాఖ ఇండోర్ రీజియన్ మధ్యప్రదేశ్ వారు శ్రీశైలం ఆలయ ప్రాంగణం, మల్లికార్జునస్వామివారి జ్యోతిర్లింగ ఛాయా చిత్రాలున్న పోస్టల్‌కార్డును విడుదల చేశారు. ఇలా అన్ని జ్యోతిర్లింగ క్షేత్రాల పోస్టల్‌కార్డులను ఆ రాష్ట్ర తపాలాశాఖ అధికారులు విడుదల చేశారు.

కొనుగోళ్లు బంద్

- వేరు శనగ రైతుల్లో ఆందోళన

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 5: ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రైతుల నుంచి వేరుశనగ కొనుగోలును శనివారం నుంచి నిలిపి వేయమని ఆ సంస్థ ఉన్నతాధికారులు ఆదేశించినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. క్వింటం వేరుశనగ రూ.4,550లకు (రాష్ట్ర ప్రభుత్వ బోనస్ రూ.200లతో కలుపుకొని) ఆయిల్‌ఫెడ్ సంస్థ కొంటోంది. నెల రోజులు కూడా కాక ముందే కొనుగోలును నిలిపి వేయాలని శుక్రవారం ఉన్నతాధికారులు ఆదేశించారు. తాము రైతులకు ఏం సమాధానం చెప్పుకోవాలని జిల్లా ఆయిల్‌ఫెడ్ అధికారులు ఆందోళన చెందుతున్నారు. కనీసం సగం వేరుశనగ కాయలు కూడా కొనక ముందే కేంద్రాలు మూసేయడమేందని రైతులు ప్రశ్నిస్తున్నారు.

కర్నూలు సిటీ

16న ఢిల్లీకి కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 5: కలెక్టర్ సత్యనారాయణ ఈనెల 16న ఢిల్లీకి వెళ్లనున్నారు. 16వ తేదీన ఢిల్లీలో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి విజయవాడకు చేరుకుంటారు. 17, 18 తేదీల్లో రెండురోజుల పాటు ముఖ్యమంత్రితో జరిగే కలెక్టర్ల సమావేశంలో పాల్గొంటారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి, భవిషత్‌లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికలు ముఖ్యమంత్రికి అందజేస్తారు. కలెక్టర్ తిరిగి 19న జిల్లాకు చేరుకుంటారు.

సంక్షిప్తం

'మానసిక వికలాంగులకు న్యాయ సహాయం'



రోగులతో మాట్లాడుతున్న సోమశేఖర్

కర్నూలు (కల్చరల్), జనవరి 5: మానసిక వికలాంగులకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని మానసిక రోగుల వార్డును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులో ఉన్న రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగుల బంధువులతో ఎంఏ సోమశేఖర్ మాట్లాడుతూ మానసిక రోగులకు, మానసిక వికలాంగులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఏ తిరుపతయ్య, కె.రాంపుల్లయ్య, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అక్రముల్లా, డాక్టర్ యతిరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు.

నేటి నుంచి నాటికల ప్రసారాలు

కర్నూలు (కల్చరల్), జనవరి 5: కర్నూలు ఆకాశవాణి కేంద్రం ద్వారా శనివారం నుంచి ఈనెల 18 వరకు 'భారతంలో చిన్న కథలు' పేర నాటికల రూపంలో 13 కథలు ప్రసారం చేస్తున్నట్లు ఆకాశవాణి కర్నూలు కేంద్ర సహాయ సంచాలకులు రొక్కం కామేశ్వరరావు తెలిపారు. ఆకాశవాణి కర్నూలు కేంద్రం ద్వారా ప్రతిరోజూ ఉదయం 7.15 గంటలకు ప్రసారమవుతున్న కాంతిరేఖలు కార్యక్రమంలో భాగంగా ఈ నాటికలు ప్రసారమవుతాయని ఆయన పేర్కొన్నారు. 6వ తేదీన గురుదక్షిణ, 7న ప్రమద్వర, 8న మాతృదేవోభవ, 9న కచదేవయాని, 10న బ్రహ్మర్షి, 11న జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం, 12న గంగావతరణం, 13న పరశురాముడు, 14న సుకన్య, 15న అష్టావక్రుడు, 16న ధర్మవ్యాధుడు, 17న సతీసావిత్రి, 18న దేవేంద్ర పదవి పేర్లతో ప్రసారం అవుతాయని తెలిపారు.

'చర్యలు తీసుకోవాలి'

కర్నూలు(హాస్పిటల్), జనవరి 5: కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో గైనిక్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మాణిక్యరావుపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేశారు. వైద్యవృత్తికి ఎంతో గౌరవం ఉందని, ఆ వృత్తికే కలంకంగా మారిన ఆయన చేష్టలు మితిమీరుతున్నాయని వారు ఆరోపించారు. డబ్బు, పలుకుబడితో ఉన్నతాధికారులు తనపై చర్యలు తీసుకోకుండా నోరు మూయిస్తున్నారని, ఇలాంటి డాక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్‌ను కలిసిన వారిలో ఐద్వా నాయకురాలు నిర్మల, అలివేలమ్మ, ఉమాదేవి ఉన్నారు.

ఎమ్మెల్యే సారూ.. సమస్యలు పరిష్కరించండి

జన్మభూమిలో సీపీఎం నాయకుల వినతి



ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 5: వీధిలైట్లు, మంచినీటి పైపులైను, మురుగు కాలువలు లాంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నాయకులు అబ్దుల్ దేశాయ్, ఇగ్బాల్ హుశేన్, ఇంతియాజ్ తదితరులు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డికి విన్నవించారు. శుక్రవారం నగరంలోని కడక్‌పురా, రెడ్‌క్రాస్ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ఈ మేరకు సీపీఎం నాయకులు ఎమ్మెల్యేకు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ 10వ వార్డు చాకలివీధిలో మంచినీటి పైపుల లీకేజీతో కొళాయి నీరు కలుషితం అవుతున్నాయన్నారు. కాలనీలో వీధిలైట్లు వెలగకపోవడంతో అంధకారం నెలకొందన్నారు. 16వ పేట ఖడక్‌పురాలో చేతికి అందే ఎత్తులోనే కరెంటు వైర్లు కిందికి వేలాడుతున్నాయని, ప్రమాదం జరగక ముందే వాటిని సరిచేయాలని కోరారు. రాధాకృష్ణ టాకీస్ నుంచి ఖడక్‌పురా మైదానం వరకు శిథిలావస్థలో ఉన్న రోడ్డు మరమ్మతు చేయించాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి స్పందిస్తూ సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

'రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలో ప్రతిభ చాటండి'



కుస్తీ విజేతలతో డాక్టర్ శంకర్‌శర్మ

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 5: ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో ప్రతిభ చాటి విజేతలుగా తిరిగి రావాలని ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ శంకర్‌శర్మ ఆకాంక్షించారు. శుక్రవారం కర్నూలు డీఎస్‌ఏ ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లాస్థాయిలో బాలురకు కుస్తీ ఎంపిక జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం కుస్తీని మల్లయుద్ధం అనేవారన్నారు. మహాభారతంలో ఇలాంటి కుస్తీ పోటీలు జరిగాయన్నారు. కుస్తీ క్రీడాకారులకు తన వంతుసాయం నిరంతరం ఉంటుందన్నారు. అనంతరం జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ప్రతి విద్యార్థి తమకు నచ్చిన క్రీడలు ఎంచుకొని సాధన చేస్తే ఫలితం దక్కుతుందన్నారు. అనంతరం అతిథులు కుస్తీ యోధులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహక కార్యదర్శి కే.మల్లికార్జున, కోచ్ ఆంజనేయులు, కుస్తీ సంఘం ప్రతినిధులు అబ్రహాం లింకన్, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

'బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చరాదు'



ధర్నా చేస్తున్న గిరిజన సమాఖ్య నాయకులు

కర్నూలు (ఎక్సైజ్): జనవరి 5: బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చరాదని ఏపీ గిరిజన సమాఖ్య నాయకులు గోవిందు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట గిరిజనులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా గిరిజనులకు న్యాయం జరగడం లేదన్నారు. పైగా బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి మంత్రి మండలిలో తీసుకున్న నిర్ణయం సబబు కాదన్నారు. గిరిజనులకు రాజ్యాంగ ఫలాలు అందడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోసం చేస్తున్న ఎత్తుగడ అని అన్నారు. క్యాబినెట్‌లో తీపుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాముడు, జయరామ్, మల్లి, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణ ఎంపిక



విద్యార్థులతో రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 5: అబ్బాస్ నగర్ రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రాంగణ నియామకాల్లో 31 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.మమత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెంగళూరుకు చెందిన ఐఎల్ఎం సంస్థ ట్రైనర్స్ కోసం ప్రాంగణ నియామకాలు నిర్వహించింది. అన్ని దశల్లో అద్భుతమైన ప్రతిభను కనబరిచి చివరి సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థినులు 31 మంది ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ. 2.16 లక్షల వేతనాన్ని చెల్లిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థినులను రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, సమన్వయకర్త జి.శశికుమార్, అధ్యాపకులు జీవన్ అభినందించారు.

'శివదీక్ష భక్తులకు ఏలోటు రానివ్వం'



శివస్వాములకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 5: శివదీక్ష భక్తులకు ఏ లోటు రానివ్వమని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని పాతబస్తీలోని శ్రీశైలం దేవస్థానం సత్రంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భోజనం వడ్డించారు. స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా సత్రంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. నగరంలోని అయ్యప్ప స్వామి దేవాలయం, సత్యనారాయణ స్వామి ఆలయం తదితర ప్రాంతాల్లో దీక్షాపరులకు నిత్యన్నదానం కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, షరీఫ్ శేఖర్, కళ్యాణ్, చెన్న, రాజ్‌ధార్‌ఖాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా సదరన్ పోటీలకు సిస్టర్ స్టానిస్లాస్ విద్యార్థి

రాష్ట్రస్థాయి పోటీలో ప్రథమ స్థానం కైవసం



మంత్రి నారాయణతో మెమెంటో అందుకుంటున్న విద్యార్థిని పాయల్, టీచర్ శ్రీధర్

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 5: ఈనెల 8-12వ తేదీ వరకు సికింద్రాబాద్‌లో జరిగే సౌత్ ఇండియన్ సదరన్ బాలల వైజ్ఞానిక గణిత పర్యావరణ ప్రదర్శనకు సిస్టర్ స్టానిస్లాస్ 10వ తరగతి విద్యార్థిని ఆర్‌పీ పాయల్ ఎంపికైంది. నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి బాలల గణితం పోటీల్లో విద్యార్థిని ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. రాష్ట్ర నారాయణ చేతుల మీదుగా పాయల్ బహుమతి అందుకుంది. ఈ సందర్భంగా సిస్టర్ స్టానిస్లాస్ పాఠశాల కరస్పాండెంట్ అనూప్, హెచ్ఎం సలోమి విజేతలను అభినందనలు తెలిపారు.

రేపు సాహిత్యోపన్యాసం

కర్నూలు (కల్చరల్), జనవరి 5: తెలుగు భాషా వికాస ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో మహాభారత కథపై ఉపన్యాస కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి జేఎస్ఆర్‌కే శర్మ తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు మద్దూరు నగర్‌లోని పింగళి సూరన తెలుగు తోటలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, ముఖ్య వక్తగా అనంతపురానికి చెందిన భాషావేత్త డాక్టర్ మాడుగుల ఆదినారాయణ శాస్త్రి ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.

ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: ఎమ్మెల్యే ఎస్వీ

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 5: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి కోరారు. శుక్రవారం నగరంలోని 10, 11, 12 వార్డుల పరిధిలోని ఉస్మానియా కళాశాల రోడ్డులోని టీజీవీ షాదీఖానా, ఖడక్‌పురా, రెడ్‌క్రాస్ ఆసుపత్రి ప్రాంతాల్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుదేనన్నారు. నగరంలో ఇళ్లు, పింఛన్, రేషన్ కార్డులు లేకుండా అర్హులెవ్వరూ ఉండరాదన్నదే తన ఆశయమన్నారు. ప్రభుత్వం జగన్నాథగట్టుపై నిర్మిస్తున్న ఇళ్లు పూర్తి నాణ్యతతో కూడినవని ఎమ్మెల్యే తెలిపారు. ఎక్కడా లేని విధంగా నగరానికి ముఖ్యమంత్రి చంద్రబాబు 10 వేల ఇళ్లు మంజూరు చేశారనీ, అవసరమైతే మరో 15 వేల ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అర్హులందరికీ ఉగాదికి పింఛన్లు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వాడరాదనీ, బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదన్నారు. అనంతరం గర్భిణులకు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, అధికారులు సీమంతం నిర్వహించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా కార్డులు అందజేశారు. కార్యక్రమంలో జేసీ- 2 రామస్వామి, మున్సిపల్ ఇంజనీరు రాజశేఖర్, ఎస్ఈ శివరామిరెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు ఎస్ఏ షరీఫ్, రాజధార్‌ఖాన్, సహదేవుడు, ఖలీల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

ప్రజల్లో మార్పు తెద్దాం..

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనేలా ప్రజల్లో మార్పు తెద్దామని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎన్‌ఆర్‌పేట వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎమ్మెల్యే ఎస్వీ, కమిషనర్ హరినాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు తమ ఇళ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోరారు. స్వచ్ఛతపై గ్రామాల్లో చైతన్యం తెచ్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నయ్య, డీఈవో సుబ్రహ్మణ్యం, ఆర్ఐవో పరమేశ్వర రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బృందావన్ కళాశాలకు ఉత్తమ ప్రాజెక్టు అవార్డు



ఉత్తమ ప్రాజెక్టు అవార్డును అందుకుంటున్న బృందావన్ కళాశాల విద్యార్థి బృందం

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 5: శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్‌టీఈ) ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్రాల వార్షిక సమ్మేళనంలో కర్నూలు బృందావన్ కళాశాల మెకానికల్ బ్రాంచ్ విద్యార్థి బృందం ఉత్తమ ప్రాజెక్టు అవార్డును అందుకున్నారు. మెకానికల్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు షారూక్, ఇర్ఫాన్, మాబూబ్‌బాషా, గైడ్స్ బాలసాయిగౌడ్, ఫణికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వాయు కాలుష్యాన్ని తగ్గించే కంప్రెస్డ్ ఎయిర్ వెహికల్ నమూనా తయారు చేసి ప్రదర్శించారు. వేన్స్ మోటార్, ఆక్సిజన్, కంప్రెస్డ్ నైట్రోజన్ ఉపయోగించి వాతావరణంలోని గాలిని ఒత్తిడికి గురిచేసి దానిని సిలిండర్‌లో బంధించి, ఈ గాలిని మోటారులోకి పంపి వాహనం ముందుకు వెళ్లే విధంగా చేశారు. ఈ విధంగా ఆక్సిజన్, నైట్రోజన్‌ను ఉపయోగించి వాహనాన్ని నడపటం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి తోడ్పడుతుందని మెకానికల్ డిపార్టుమెంట్ విభాగాధిపతి డి.యేసుపాదం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీకాంత్‌గౌడ్, డైరెక్టర్ ఎన్.శివప్రసాద్‌రెడ్డి, ప్రొఫెసర్స్ రమేష్‌రెడ్డి, నారాయణరెడ్డి అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కల్లూరు, జనవరి 5: పాణ్యం నియోజకవర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పాణ్యం టీడీపీ ఇన్‌చార్జి ఏరాసు ప్రతాప్‌రెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలోని ఏరాసు నివాసంలో చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న కల్లూరుకు చెందిన కుర్వ లక్ష్మీదేవికి రూ. 1,02,400, ఠాగూర్‌నగర్‌కు చెందిన ఇటిక్యాల రాంప్రసా ద్‌కు రూ.50వేలు, వెంకటాచలపతి నగర్‌కు చెందిన మంచాల రాజేశ్వరికి రూ. 80,010, పాణ్యం మండలం ఆలమూరుకు చెందిన తెలుగు సుబ్బమ్మకు రూ.20వేలు, ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడకు చెందిన కే.రామ కృష్ణకు రూ.30వేలు, ఓర్వకల్లుకు చెందిన బిజ్జుల ఘనశ్యామసుందర్ రెడ్డికి రూ. 95 వేల చెక్కులను అందించారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి ఏరాసు

'మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

కర్నూలు (ఎడ్యుకేషన్) జనవరి 5: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'జన్మభూమి - విద్యా వికాసం' అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ పి. రాజేశ్వరి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపకులపతి వై.నరసింహులు మాట్లాడుతూ మహిళలు, పురుషులకు ఎందులోనూ తక్కువ కాదని, చాలెంజ్‌గా తీసుకుని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ ఎం. పామిదా భేగం, డాక్టర్ ఆర్.వినోలియ, వి.వింధ్యవాసిని దేవి, విజయభారతి, డాక్టర్ ఇందిరా శాంతి, డాక్టర్ శ్రీదేవి, వీరాచారి పాల్గొన్నారు.

ప్రభుత్వ టౌన్ మోడల్ కళాశాలలో..

ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో శనివారం 'జన్మభూమి - విద్యా వికాసం' అంశంపై ఓడీఎఫ్ మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.

కళాశాలల రెండు మరుగుదొడ్ల కాంప్లెక్స్‌లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కళాశాలలో ఆర్ఐఓ వై.పరమేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కే.చెన్నయ్య, అధ్యాపకులు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఎంవీ యాక్ట్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి'

కర్నూలు (రూరల్), జనవరి 5: ఆర్టీసీలో డ్రైవర్లకు ఉరితాడుగా మారిన ఎంవీ యాక్ట్, సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రీజనల్ సెక్రటరీ సంజీవరాయుడు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు కర్నూలు-1 డిపో ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. ఈ ధర్నాకు సంజీవరాముడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2017 ఎంవీ యాక్ట్ సవరణ బిల్లును తక్షణమే నిలిపివేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఆర్టీసీ మనుగడకు ప్రమాదకరంగా మారుతోందన్నారు. డ్రైవర్లను నేరుగా జైలుకు పంపే ఈ చట్టాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. ఈ ధర్నాలో డిపో కార్యదర్శి నాగరాజు, హనుమంతరెడ్డి, శివన్నతో పాటు 40 మంది కార్మికులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

సంక్షిప్తం

రేపు 5కే రన్

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 5: జన్మభూమి సందర్భంగా ఆదివారం నగరంలోని క్రీడాకారులకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి తెలిపారు. విజేతలకు 1-10 వరకు బహుమతులు అందజేస్తామని, ఆసక్తిగల వారు 5కే రన్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. విజేతలకు రూ. 10వేలు, రూ. 7,500, రూ. 5 వేలు, రూ. 3వేలు, రూ. 2వేలు, రూ. 1,500, రూ. 1000, రూ. 800, రూ. 500, రూ. 300 అందజేస్తామని ఆయన తెలిపారు.

8న విలువిద్య పోటీలు

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 5: జిల్లా విలువిద్య సంఘం ఆధ్వర్యంలో కర్నూలు డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో ఈనెల 8వ తేదీన 11 నుంచి 19 సంవత్సరాల వయస్సు విభాగంలో బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి నాగరత్నమయ్య తెలిపారు. ప్రవేశ రుసుం రూ. 50 చెల్లించాలన్నారు. విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు 9393855460 నెంబర్‌ను సంప్రదించాలి.

చిత్రలేఖనం పోటీలు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 05: నెహ్రూ యువకేంద్ర, భారత యువజన సర్వీసుల శాఖ, క్రీడా మంత్రిత్వశాఖ, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ సంయుక్త ఆధ్వర్యంలో 8వ తేదీన స్వామివివేకానంద ఛాయాచిత్రంపై చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకుని ఈ పోటీలు నైస్ కంప్యూటర్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 16 నుంచి 34 సంవత్సరాల్లోపు యువతీ, యువకులు పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. వివరాలకు 9396861308కు సంప్రదించాలన్నారు.

ఆర్టీసీ డీఎంలతో ఆర్‌ఎం సమీక్ష

కర్నూలు(రూరల్), జనవరి 5: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని స్పెషల్ సర్వీసులపై జిల్లాలోని అన్ని డిపో మేనేజర్లతో కర్నూలు రీజనల్ మేనేజర్ చంద్రశేఖర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఆర్టీసీ జోనల్ స్థాయి సిబ్బంది శిక్షణ కళాశాలలో నిర్వహించారు. సంక్రాంతి పండుగకు సుదూర ప్రాంతాల ప్రయాణికుల సౌకర్యార్థం జిల్లా నుంచి సుమారు 450 సర్వీసులను అదనంగా తిప్పేందుకు ఏర్పాటు చేశారు. అందులో రీజియన్ వ్యాప్తంగా డిపోల వారీగా ఎన్ని బస్సులు కేటాయించే అంశంపై చర్చించారు. ఇదే సర్వీసులను ఫిబ్రవరి 14న జరిగే శివరాత్రి ఉత్సవాలకు సైతం కొనసాగించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శైవక్షేత్రాలకు రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సులను పెంచేందుకు ప్రణాళిక రూపొందించారు. వాటితోపాటు నెల సమీక్షలో భాగంగా సంస్థ లాభనష్టాల గురించి చర్చించారు. ఈ సమీక్షలో కర్నూలు, నంద్యాల డిప్యూటీ సీటీఎం శ్రీనివాసులు, మధుసూదన్, సీఎంఈ రమేష్‌బాబు, అన్ని డిపో మేనేజర్లు, మెకానికల్ ఇంజనీర్లు, ట్రాఫిక్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

కర్నూలు సిటీ

నేడు బయోమెట్రిక్ బాధితులకు రేషన్ పంపిణీ

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 5: వేలిముద్రలు పడక నిత్యావసర సరుకులకు దూరంగా ఉన్న రేషన్ కార్డుదారులకు శనివారం వీఆర్వోల మంజూరు పత్రాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని జేసీ ప్రసన్న వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వేలిముద్రలు పడని కార్డుదారులకు ఒకే రోజు వీఆర్వోల మంజూరు పత్రాల ద్వారా ప్రతి నెలా 6వ తేదీన ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు.

సంక్షిప్తం

రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల్లో జిల్లా విజేతలు వీరే


మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న జిల్లా మాస్టర్స్ అథ్లెట్స్

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 5: శ్రీకాకుళంలోని కోడిరామమూర్తి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన 37వ వార్షిక మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జిల్లా మాస్టర్స్ ప్రతిభ చాటి విజేతలుగా నిలిచారు. జిల్లా మాస్టర్స్ సంఘం అధ్యక్షుడు పాండురంగారెడ్డి విజేతలను ప్రకటించారు. అలాగే జిల్లా మాస్టర్ అథ్లెట్స్ ప్రారంభ వేడుకల్లో చక్కటి మార్చ్‌ఫాస్ట్ నిర్వహించినట్లు తెలిపారు.

విజేతలు: 80 సంవత్సరాల విభాగంలో షాట్‌పుట్‌లో పి.శంకర్‌రెడ్డి బంగారు పతకం, కే.రామమూర్తి కాంస్య పతకం, 70 సంవత్సరాల విభాగంలో జే.కొండారెడ్డి బంగారు పతకం, జోజిరెడ్డి కాంస్య పతకం సాధించారు. **మహిళల విభాగంలో:** 35పైన సుశీలబాయ్ వెండి పతకం, నీలంబండాని కాంస్య పతకం, సీమయలీజ బంగారు పతకం, హైజంప్‌లో జేసీహెచ్ కొండారెడ్డి వెండి పతకం, 45 సంవత్సరాల విభాగంలో వీ.సత్యమారుతమ్మ కాంస్య పతకం సాధించారు.

జన్మభూమిని అడ్డుకున్న సీపీఎం, ప్రజాసంఘాలు

కల్లూరు, జనవరి 5: నగరంలోని 29, 30 వార్డుల్లో శుక్రవారం చేపట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు అడ్డుకున్నారు. ఈ మేరకు పాణ్యం టీడీపీ ఇన్‌చార్జ్ ఏరాసు, కమిషనర్ హరినాథ్ రెడ్డికి ప్రజలు, సీపీఎం నాయకులు, ప్రజా సంఘం ప్రతినిధులు సమస్యలపై నిలదీశారు. కొంతసేపు అధికారులు చెప్పేది వినిపించుకోకుండా గందరగోళం సృష్టించారు. అభివృద్ధి పనులు, ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. వాతావరణం ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. 29వ వార్డులో నిరసనల మధ్యే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది.

'గొర్రెలకు బీమా అమలు చేయండి'

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 5: గొర్రెలు, మేకలు మృత్యువాత పడుతున్నాయని, ప్రభుత్వం వెంటనే బీమా పథకాన్ని పునరుద్ధరించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల జిల్లా సంఘం నాయకులు కోరుతున్నారు. సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం ఆ సంఘం కార్యదర్శి రంగస్వామి, గోపాల్ మదన్‌మోహన్ పశుసంవర్ధక శాఖ జేడీ సుదర్శన్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో గొర్రెల సంఘాలకు కేటాయించిన స్థలాలు కబ్జాకు గురయ్యాయని తెలిపారు. బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.

ఉగాది నుంచి చంద్రన్న పెళ్లి కానుక

- పేదలందరికీ సంక్షేమ ఫలాలు: ఏరాసు
- జన్మభూమిలో పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే చరిత



మాట్లాడుతున్న మాజీమంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి

కల్లూరు, జనవరి 5: అర్హులైన పేద కుటుంబాల్లోని ఆడపిల్లలకు ప్రభుత్వం ఉగాది నుంచి చంద్రన్న పెళ్లి కానుక అందించనుందని మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని 28, 29 వార్డుల్లో నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. పాణ్యం వైసీపీ ఎమ్మెల్యే గౌరు చరిత, నగర పాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి, ఎస్ఈ శివరామిరెడ్డి, ఎంఈ రమణమూర్తి, వార్డు ఇన్‌చార్జిలు శింగారం రంగా, సంజన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరాసు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ ఫలాలందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉగాది నుంచి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాల్లోని ఆడపిల్లలకు చంద్రన్న పెళ్లికానుక అందివ్వనున్నామని తెలిపారు. కమిషనర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఏరాసు రేషన్ కార్డులు, చంద్రన్న కిట్లు అందజేశారు.

జన్మభూమి మంచిదే: ఎమ్మెల్యే గౌరు చరిత

జన్మభూమి - మా ఊరు కార్యక్రమం మంచిదేనని, అధికారులందరూ ఒకే చోటికి రావడం వల్ల ప్రజలు సమస్యలు చెప్పడానికి, పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అమలు చేయాలని సూచించారు. కల్లూరు అర్బన్ వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వృత్తి విద్యాకోర్సులపట్ల ఆసక్తి కనబరచాలి

'సిద్ధార్థ'లో ఇండస్ట్రీ అకాడమియా పార్టనర్‌షిప్ ప్రారంభోత్సవంలో మంత్రి అమరనాథరెడ్డి


ఐఏపీ లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి

నారాయణవనం, జనవరి 5: ప్రతి విద్యార్థి వృత్తి విద్యా కోర్సులు చదువుతున్నప్పుడే పరిశ్రమలకు ఉపయోగపడే నైపుణ్యాన్ని పెంచుకోవాలని, కోర్సు పూర్తయిన వెంటనే ఉద్యోగం సంపాదించవచ్చని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా నారాయణవనం మండలంలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యా సంస్థలు, జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ పరిశ్రమల నిపుణులతో భాగస్వామ్యం (ఇండస్ట్రీ-అకాడమియా పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంత్రి అమరనాథరెడ్డి, ఎమ్మెల్యే ఆదిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో మరో 50 పరిశ్రమలతో కళాశాలను భాగస్వామ్యం చేసి విద్యార్థులు, అధ్యాపకులకు మంచి ప్లాట్‌ఫాం వేస్తామని, సీఎం ఆశీర్వాదంతో పుత్తూరులో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే ఆదిత్య మాట్లాడుతూ ఏపీ ప్రోగ్రాం దేశంలోనే ఎక్కడాలేని విధంగా పరిశ్రమలతో కళాశాలను అనుసంధానం చేయడం మన రాష్ట్రానికే కాకుండా జిల్లాకు పుత్తూరు సిద్ధార్థ కళాశాలకు దక్కడం గర్వకారణమన్నారు. మధ్యాహ్నం ముగింపు సమావేశానికి కలెక్టర్ ప్రద్యుమ్న ముఖ్య అతిథిగా హాజరై ఈ ఇండస్ట్రీ-అకాడమియా పార్టనర్‌షిప్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించడం శుభపరిణామని, దీని వల్ల 23 సంవత్సరాల వయసులోపే ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రారంభించి అందరికీ ఆదర్శంగా నిలిచిన కళాశాల చైర్మన్ అశోకరాజును అభినందించారు. కార్యక్రమంలో సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యా సంస్థల వైస్‌చైర్మన్ ఇందిరవేణి, ప్రిన్సిపాళ్లు చంద్రశేఖర్‌రెడ్డి, సంగమేశ్వరరాజు, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఘోష్, 30 పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

యాదవ సంక్షేమ సంఘం క్యాలెండర్ విడుదల

కర్నూలు(ఎడ్యుకేషన్): జనవరి 5: యాదవ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం కార్యాలయంలో వైసీపీ నాయకుడు రాంపుల్లయ్య యాదవ్, నర్సింహులు యాదవ్, నాయకులు మారెప్ప యాదవ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంపుల్లయ్య మాట్లాడుతూ యాదవులు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదికన రాజకీయాల్లో సీట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కృష్ణమూర్తి, వెంకటస్వామి, రామాంజనేయులు, దండు శేషు యాదవ్ పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే లక్ష్యం

ఎంపీ బుట్టా రేణుక


మాట్లాడుతున్న ఎంపీ బుట్టా రేణుక

సి.బెళగల్, జనవరి 5: మహిళల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని కర్నూలు పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక అన్నారు. శుక్రవారం సి.బెళగల్ మండలంలోని పోలకల్ గ్రామంలో ఎంపీడీవో సిద్ధలింగమూర్తి ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ చదువుతో పాటు అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ మాట్లాడుతూ చంద్రన్న బీమా, చంద్రన్న కానుక, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, రైతు రథం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రుణాలు అందజేసినట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కోడుమూరు సీఐ శ్రీనివాస్ స్పెషల్ పార్టీ పోలీసులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అన్వర్‌హుసేన్, ఎంపీడీవో సిద్ధలింగమూర్తి, డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌రావు, ఈవో ఆర్డీ సుమిత్రమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరి, ఎంపీపీ నాగమణి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాండురంగన్నగౌడ్, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీలు ఉన్నారు.

'సూర్యనారాయణ ఆశయ సాధనకు కృషి చేద్దాం'


నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

కల్లూరు, జనవరి 5: ప్రజల మనిషి కామ్రేడ్ సూర్యనారాయణ ఆశయ సాధనకు కలిసికట్టుగా కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కే. ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యనారాయణ భవన్‌లో కార్యదర్శి రాముడు అధ్యక్షతన 29వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కే.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల ప్రజాసమస్యలపై ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు చేశారన్నారు. అనంతరం సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బి.రామాంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, కే.వెంకటరాముడు, రమణమూర్తి, సీపీఎం నాయకులు సుధాకరప్ప, నరసింహులు, ధనలక్ష్మి, ప్రభాకర్, అరుణ, శ్యామలమ్మ, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 5: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నూతన క్యాలెండర్‌ను కలెక్టర్ సత్యనారాయణ, జేసీ ప్రసన్న వెంకటేష్ గురువారం కలెక్టర్ బంగ్లాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉండే వ్యవసాయ కూలీలకు గ్రామీణ పేదలకు విద్య, వైద్యం, ఉపాధి వంటి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేష్ సీతా నారాయణరెడ్డి, డ్వామా పీడీ పుల్లారెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికశాఖ సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ. నారాయణ, కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె.వెంకటరావులు పాల్గొన్నారు.

బీసీ న్యాయవాదుల సంఘం క్యాలెండర్..

కర్నూలు(లీగల్), జనవరి 5: రాష్ట్ర బీసీ న్యాయవాదుల సంఘం 2018 క్యాలెండర్‌ను బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, టి.నాగభూషణం నాయుడు, కే.కపిలేశ్వరయ్య, సీపీ మద్దిలేటి, బీకే రామశేషన్న, చక్రపాణి, ఆంజనేయులు, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

‘పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి’

ఓర్వకల్లు, జనవరి 5: దాతలు సహకరిస్తే పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందుతాయని గ్రీన్‌కో సోలార్ సివిల్ ఇంజనీర్ దాత ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సివిల్ ఇంజనీరు ప్రసాద్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 20 వేలు విలువచేసే కుర్చీ, టేబుల్, బీరువా, గ్రంథాలయ పుస్తకాలను విరాళంగా ఇచ్చారు. దాత ప్రసాద్‌ను హెచ్‌ఎం నూర్ అహమ్మద్, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నాగన్న, శ్రీనివాస్, అహమ్మద్, శేఖర్, పద్మావతి, సుహాసిని, పద్మజ, అన్నపూర్ణ, లక్ష్మీరమణ, సీఆర్పీ మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

‘ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి’





జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు చైర్‌పర్సన్ ఇందిరాసుభాషిణి, కోడుమూరు మండలం గోరంట్లలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి, గూడూరు మండలం గుడిపాడు జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో టైటిల్ డీడ్ పత్రాలను రైతులకు అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరమ్మ

గూడూరు, జనవరి 5: పేదలకు అందించే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ ఇందిరా సుభాషిణి అన్నారు. శుక్రవారం గూడూరు నగర పంచాయతీ పరిధిలోని 6, 7 వార్డులకు సంబంధించి పాతబస్టాండ్ పాఠశాల ఆవరణలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర చైర్‌పర్సన్ ఇందిరా సుభాషిణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కమిషనర్ నయూమ్ అహమ్మద్, కౌన్సిలర్ మధుసూదన్, టౌన్‌ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌పీరా, నగర పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అంకితమవుతా: విష్ణు

కోడుమూరు(రూరల్), జనవరి 5: ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి పనులు మాననని, మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానని నియోజకవర్గ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గోరంట్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి నెరవేరుస్తున్నట్లు తెలిపారు. కోడుమూరు ప్రజల దాహార్తి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. అంతకు ముందు విద్యావికాసంపై ఎంఈవో అనంతయ్యయాదవ్ ప్రసంగించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో మండల కన్వీనర్ కేఈ మల్లికార్జునగౌడ్, నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో ఆదయ్య, తహసీల్దార్ రామకృష్ణ, ఏవో అక్బర్‌బాషా, ఎంఈవో అనంతయ్యయాదవ్, టీడీపీ నేతలు, మాజీ సర్పంచ్ దుబ్బన్న, పట్టెకృష్ణ, అనుగొండ గంగాధర్ పాల్గొన్నారు. ఎస్‌ఐ మహేశ్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు.

ఆలయంలో విష్ణు పూజలు

గోరంట్ల లక్ష్మీమాధవస్వామి ఆలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ విష్ణువర్దన్‌రెడ్డి పూజలు నిర్వహించారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి విచ్చేసిన విష్ణు ముందుగా ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు శాలువా కప్పి స్వాగతించారు. టీడీపీ నేతలు విష్ణును పూలమాలలతో ముంచెత్తారు.

చంద్రబాబుతోనే సంక్షేమం: ఎంపీపీ

గూడూరు, జనవరి 5: చంద్రబాబుతోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని ఎంపీపీ ఈశ్వరమ్మ అన్నారు. శుక్రవారం గూడూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో సర్పంచ్ లక్ష్మమ్మ అధ్యక్షతన 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. చంద్రన్న బీమా, కొత్త రేషన్ కార్డులు, సాధికార మిత్రలకు ప్రశంసాపత్రాలను ఎంపీపీ ఈశ్వరమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కళ్యాణం, మండల టీడీపీ అధ్యక్షుడు సురేష్, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీవో నాగేశ్వరరెడ్డి, ఏవో మాధురి, ఏపీఎం శ్రీనివాసగౌడ్, పంచాయతీరాజ్ ఏఈ రామ్మోహన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ప్రసాద్, టీడీపీ నాయకుడు గుడిపాడు మహేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం: నోడల్ ఆఫీసర్ తాహెరాసుల్తానా

ఓర్వకల్లు, జనవరి 5: సమస్యల పరిష్కారమే జన్మభూమి ధ్యేయమని నోడల్ ఆఫీసర్ తాహెరాసుల్తానా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామంలో ఎంపీడీవో మాధవీలత, బైరాపురం గ్రామంలో తహసీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభల్లో నోడల్ ఆఫీసర్ తాహెరాసుల్తానా పాల్గొన్నారు. గ్రామంలో కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న బీమా, ఉపకార వేతనాల మంజూరు పత్రాలను అందజేశారు. గర్భిణులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతం నిర్వహించారు. 20 గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని టీవీల ద్వారా తిలకించారు. ఈ కార్యక్రమాల్లో ఈవోఆర్డీ తిమ్మక్క, ఏవో మధుమతి, ఇంజనీర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణరావు, ఏపీవో రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు పరమేశ్వరరెడ్డి, సర్పంచ్ రాజేశ్వరరెడ్డి, ఆయా శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతు రథం పథకం రైతాంగానికి వరం

గూడూరు, జనవరి 5: ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతు రథం పథకం వరం లాంటిదని మండల టీడీపీ అధ్యక్షుడు సురేష్, జడ్పీటీసీ సభ్యురాలు బీకే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం గూడూరు మండలంలోని పెంచికలపాడు గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు సురేష్, జడ్పీటీసీ సభ్యురాలు బీకే నాగజ్యోతి మాట్లాడారు. కోడుమూరు నియోజకవర్గంలో 53 ట్రాక్టర్లు మంజూరు కాగా అందులో గూడూరు మండలానికి 5 ట్రాక్టర్లు మంజూరయ్యాయన్నారు. పెంచికలపాడుకు చెందిన రైతులు సుజాత, సురేష్, శంకరయ్య ఆచారిలకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణ, బుజ్జిరెడ్డి, చిదంబరరెడ్డి, అలీఫ్‌బాషా, రైతులు పాల్గొన్నారు.





బైరాపురం జన్మభూమిలో పాల్గొన్న ఓర్వకల్లు మండల అధికారులు, లొద్దిపల్లెలో విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో మాధవీలత, రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్న గూడూరు మండల టీడీపీ అధ్యక్షుడు సురేష్, జడ్పీటీసీ సభ్యురాలు బీకే నాగజ్యోతి

‘వివాదాస్పద స్థలంలో నిర్మాణాలు చేపట్టవద్దు’

ఓర్వకల్లు, జనవరి 4: వివాదాస్పద భూమిలో ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని తహసీల్దార్ రజనీకుమారి ఆదేశించారు. మండల పరిధిలోని కాల్వ మజరా గ్రామమైన కాల్వబుగ్గ రామేశ్వర స్వామి ఆలయ సమీపాన 473/ఏ1 సర్వే. నెంబర్‌లో హుస్సేనాపురం గ్రామానికి చెందిన బోయ లక్ష్మీదేవి, సాయిబాబా ట్రస్ట్ వివాదస్పద భూమిని, రికార్డులను తహసీల్దార్ పరిశీలించారు. ఆ భూమి ఎవరిది.. అనే శీర్షిక ఆంధ్రజ్యోతిలో వెలువడడంతో తహసీల్దార్ రజనీకుమారి హుస్సేనాపురం గ్రామానికి చెందిన బోయ లక్ష్మీదేవి, సాయిబాబా ట్రస్ట్ కమిటీ సభ్యులను కార్యాలయానికి పిలిపించి వారి వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ నుంచి తుది నివేదిక వచ్చే వరకు ఆ భూమిలో నిర్మాణ పనులు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వేయర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ రజనీకుమారి

చంద్రన్న బీమా పేదలకు వరం: ఏరాసు

కల్లూరు, జనవరి 5: చంద్రన్న బీమా పేద ప్రజలకు వరమని మాజీ మంత్రి, టీడీపీ పాణ్యం ఇన్‌చార్జ్ ఏరాసు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పందిపాడు, రేమడూరు, పుసులూరు గ్రామాల్లో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ వాకిటి మాధవి, తహసీల్దార్ వై.నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో ఆజాంఖాన్, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ ఎన్‌వీ రామక్రిష్ణ, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమణయ్య, సిరిగిరి విష్ణువర్దన్‌రెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరాసు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అనంతరం ఏరాసు లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు అందజేశారు. సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, చిట్టెమ్మ, శివమ్మ నాయకులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఏరాసు

సంక్షిప్తం

10 నుంచి సీపీఎం మహాసభలు



పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

కోడుమూరు: సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని డివిజన్ కార్యదర్శి సోమన్న కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఆలూరులో ఈ నెల 10 నుంచి 12 వరకు పార్టీ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో నెలకొన్న తాగునీటి సమస్య, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, సాగునీటి ప్రాజెక్టు, కరువు, వంటి సమస్యలపై చర్చించనున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, గఫూర్‌మియా, వీరన్న, ఉసేన్, మద్దిలేటి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి షెడ్యూల్‌లో స్వల్ప మార్పు: ఎంపీడీవో

ఓర్వకల్లు, జనవరి 5: జన్మభూమి మా ఊరు షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు ఎంపీడీవో మాధవీలత శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6న నన్నూరు, మీదివేముల, 7న ఎన్.కొంతలపాడు, పాలకొలను, గుట్టపాడు గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నన్నూరు, మీదివేముల గ్రామాల్లో శనివారం జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి మాజీ మంత్రి, పాణ్యం టీడీపీ ఇన్‌చార్జ్ ఏరాసు ప్రతాప్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు.

‘ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు’



ఓర్వకల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఓర్వకల్లు, జనవరి 5: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని సర్పంచ్ పెద్దయ్య అన్నారు. శుక్రవారం ఓర్వకల్లులో విద్యా వికాసం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ విద్యార్థులు గ్రామంలో వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో పాఠశాలలు విద్యా వికాసంపై ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నారన్నారు. ఉచిత ప్రవేశం, పిల్లలకు ఉచిత పుస్తకాలు, దుస్తులు, ఉపకార వేతనాలు, మధ్యాహ్న భోజన పథకం, అనేక పథకాలు ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యపై అవగాహన ర్యాలీ

మంత్రాలయం రూరల్, జనవరి 5: మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్య ఆవశ్యకతపై శుక్రవారం నిర్వహించా డిప్యూటీ డీఈవో ఈరన్న మాట్లాడుతూ జన్మభూమిలో భాగంగా విద్యార్థులతో కలిసి గ్రామాల వీధుల్లో ర్యాలీ నిర్వహించామని అన్నారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్
- నియోజకవర్గంలో జన్మభూమి సభలు


చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న దృశ్యం


ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కేఈ

మంత్రాలయం/ఎమ్మిగనూరు(కౌతాళం), జనవరి 5: పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మాలపల్లి, పరమాన్‌దొడ్డి, సింగరాజనహళ్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. పింఛన్లు, గృహాలు, అర్హులైన వారికి రుణ మాఫీ, రేషన్‌కార్డులను తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. రాయలసీమ రైతుల అభివృద్ధి కోసం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు అందిస్తున్నామన్నారు. త్వరలో పులికనుమ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా బాలనాగిరెడ్డి అభివృద్ధి చేయలేదని అన్నారు. తాను ఓడిపోయినా నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నానన్నారు. మాలపల్లి గ్రామంలో ఫ్లోరైడ్ ఉందని, రెండు వాటర్‌ప్లాంట్లను ఏర్పాటుచేసి శుద్ధజలాన్ని అందిస్తున్నామన్నారు. అనంతరం మాలపల్లి గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చావిడి వెంకటేష్, సత్యనారాయణరెడ్డి, ఎస్ఎం గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో మధుసుధన్‌రెడ్డి, తహసీల్దార్ పద్మనాభరావు, సీఐ రాము, ఈవోఆర్డీ మల్లికార్జున, ఎస్ఐ రాజారెడ్డి, హౌసింగ్ డీఈ సంజీవరాయుడు, పీఆర్ ఏఈ నాగసుబ్బయ్య, ఇరిగేషన్ ఏఈ చెన్నకేశవనాయక్, ఏవో శివశంకర్, ఆర్అండ్‌బీ ఏఈ శ్రీహరి, పాల్గొన్నారు.

కౌతాళంలో..

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ చెన్నబసప్ప అన్నారు. శుక్రవారం బదినేహాల్, కుంటనహాల్ గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో బంగారమ్మ, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈవోఆర్డీ సూర్యనారాయణ, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు వెంకటపతిరాజు, తెలుగు యువత సుధీర్‌రెడ్డి, ఏవో నరసింహులు, ఇంజనీర్లు మద్దిలేటి, సోమన్న, కేశవరెడ్డి పాల్గొన్నారు.

పెద్దకడుబూరులో..

పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బసలదొడ్డి, చిన్నతుంబళం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ బాలనాగిరెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సమస్యలను పట్టించుకోకుండా సొంత వ్యాపారాలకే మొగ్గు చూపుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలి వేస్తున్నారన్నారు.

కోసిగి రూరల్‌లో..

శుక్రవారం చిన్నభూంపల్లి, అర్లబండ గ్రామాల్లో ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ తిక్కారెడ్డి, శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ నరసింహులు, దౌల పర్కీరమ్మ అధ్యక్షతన జన్మభూమి సభ నిర్వహించారు

సంక్షిప్తం

'రేపు 5కే రన్'

మంత్రాలయం రూరల్, జనవరి 5: ఈనెల 7న ఆదివారం 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ రాఘవేంద్ర సర్కిల్ నుంచి ప్రారంభమవుతుందని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు పాల్గొలన్నారు.

'పరిమితికి మించితే కేసులు'

మంత్రాలయం, జనవరి 5: ఆటోలు, వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీనివాస నాయక్ హెచ్చరించారు. శుక్రవారం జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. అధిక లోడ్‌తో వస్తున్న వాహనాలపై జరిమాన విధించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, జిల్లా అధికారుల అదేశాల మేరకు తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు.

'ఆలయాల అభివృద్ధికి కృషి'


నగదును అందజేస్తున్న తిక్కారెడ్డి

మంత్రాలయం, జనవరి 5: నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని టీడీపీ ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి అన్నారు. శుక్రవారం మాలపల్లిలో ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి రూ. లక్ష నగదును ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం కోసం మాట ఇచ్చానని రూ. లక్ష విరాళం ఇచ్చానన్నారు. చావిడి వెంకటేష్, సత్యనారాయణరెడ్డి, నరసన్న ఆచారి, లక్ష్మయ్య, వీరేష్, చంద్ర పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్సీ

మంత్రాలయం, జనవరి 5: మండలంలోని మాలపల్లి గ్రామంలో ఉన్న ఉర్దూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం గ్రామంలోని ఉన్న ఉర్దూ పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.20లక్షలతో గదులను నిర్మిస్తున్నారని, ముస్లింల కోరిక మేరకు ప్రహరీ నిర్మాణానికి మరో రూ.7లక్షల నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తిక్కారెడ్డి, సత్యనారాయణరెడ్డి, చావిడి వెంకటేష్ పాల్గొన్నారు.

వాహ్యాళి మహోత్సవం

ఎమ్మిగనూరు, జనవరి 5: నీలకంఠేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గో రోజు శుక్రవారం వాహ్యాళి నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తేరుబజారులో ఉత్సవమూర్తి స్వామి వారిని ఊరేగింపుగా బసవన్న ఆలయం దగ్గరకు తీసుకెళ్లారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరిగి యధాస్థానానికి తీసుకొచ్చి పూజలు నిర్వహించారు.

'మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 5 : వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని స్వచ్ఛ ఆంధ్రకు సహకరించాలని నినాదాలు చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కౌతాళంలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల్లో మరుగుదొడ్లపై అవగాహన కల్పించడానికే విద్యార్థులతో ర్యాలీ చేపట్టామన్నారు. ప్రభుత్వం అన్ని గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించినందున మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. ఎన్ఎస్ఎఫ్ అధికారి శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అలరించిన భక్త చింతామణి నాటకం

- కళాకారులకు నగదు అందజేసిన ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5: నీలకంఠేశ్వర జాతరను పురస్కరించుకొని ఎమ్మెల్యే బీవీ ఆద్వర్యంలో విశ్వమోహన కళానాట్యమండలిచే గురువారం రాత్రి ప్రదర్శించిన భక్త చింతామణి నాటకం అలరించింది. కళాకారులు తమ మాటలు, పాటలు, పద్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీవీ కుటుంబం కళలను, కళాకారులను నిరంతరం ప్రోత్సహిస్తుందని అన్నారు. . అనంతరం కళాకారులను సన్మానించి పారితోషికం అందించారు. ఎంపీపీ వాల్మీకి శంకరయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, టీడీపీ నాయకులు మిఠాయి నరసింహులు, రామలింగారెడ్డి, అడ్వకేట్ జయ్యన్న, డీలర్ ఈరన్న, కందనాతి శ్రీనివాసులు తదిత రులు పాల్గొన్నారు. సీఐ ప్రసాద్ ఆద్వర్యంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

'అక్షరాస్యతలో ముందుండేలా తీర్చిదిద్దుతాం'


మాట్లాడుతున్న సర్పంచ్ ముత్తురెడ్డి

కోసిగి రూరల్, జనవరి 5: అక్షరాస్యతలో వెనుకబడ్డ కోసిగిని అక్షరాస్యతలో ముందుంజలో ఉండేలా తీర్చి దిద్దుతామని సర్పంచ్ ముత్తురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీలో ఏర్పాటు చేసిన సభలో విద్యా వికాసం అనే అంశంపై గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇండ్లలోని పిల్లలను పనులకు తీసుకెళ్లకుండా బడికి పంపాలని కోరారు. . చదువుతోనే అభివృద్ధి చెందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రామంజనేయులు, ఈవోఆర్డీ అయ్యన్న, హెచ్ఎం కృష్ణమూర్తి, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి: సీపీఎం

మంత్రాలయం, జనవరి 5: కర్నూలులో ఈనెల 21న జరిగే సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల నాయకులు జయరాజు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు.

ప్రజా సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించు కోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అనిల్, వీరేష్, ప్రాణేష్, మోహన్, నరసయ్య, నరసింహులు పాల్గొన్నారు.

'జ్ఞానభూమిగా తీర్చిదిద్దుదాం'

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5 : రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపి జ్ఞానభూమిగా తీర్చిదిద్దుదామని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లూర్దయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం కళాశాలలో జన్మభూమి కార్యక్రమం సందర్భంగా విద్యా వికాసం నిర్వహించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు పద్మావతి, లక్ష్మయ్య, జీతేంద్ర నాథ్, ఎన్ఎస్ఎస్ హరికుమార్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోసిగి రూరల్, జనవరి 5: కోసిగి జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆ సంఘం మండల కన్వీనర్ మాధవగౌడ్, కో కన్వీనర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని, త్వరలో పీఆర్‌సీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి, జిలాని పాల్గొన్నారు.

'రైతుల అభివృద్ధే టీడీపీ లక్ష్యం'


చిన్నతుంబళం చెరువు నుంచి నీరు విడుదల చేస్తున్న దృశ్యం

మంత్రాలయం, జనవరి 5: రైతుల అభివృద్ధే టీడీపీ లక్ష్యమని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పెద్దకడుబూరు మండలం చిన్నతుంబళం గ్రామ సమీపంలో ఉన్న రాయల్ చెరువు నుంచి పొలాలకు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు ప్రాంతంలో రైతులు ఏడాదికి రెండు పంటలు పండించుకొని ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వంచ సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించిందన్నారు. అందులో భాగంగానే చిన్నతుంబళం చెరువు నుంచి రబీ పంటలకు సాగునీరు విడుదల చేశామని అన్నారు. ఈ చెరువు కింద దాదాపు వెయ్యి ఎకరాల సాగు నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిక్కారెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, నరవ రమాకాంతరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, ముత్తురెడ్డి, రామిరెడ్డి, వక్రాని వెంకటేశ్వర్లు, లింగన్నగౌడ్, వీరేష్‌గౌడ్, రమేష్, గోపాల్ రెడ్డి, టీడీపీ ఎల్లెల్సీ ఏఈ దేవదాసు పాల్గొన్నార

నందికొట్కూరు

అల్లూరులో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

నందికొట్కూరుటౌన్, జనవరి 5: మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. 12వ తేదీన పోటీలు ప్రారంభమవుతాయని, మొదటి బహుమతి రూ12వేలు, ద్వితీయ బహుమతి రూ. 8వేలు, తృతీయ రూ. 5వేలు, చతుర్ద బహుమతి రూ. 3వేల నగదు అందజేస్తామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ. 200 చెల్లించి జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పిస్తామన్నారు. వివరాలకు సెల్.9618615268, 996347202 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

సంక్షిప్తం

'కఠినంగా శిక్షించాలి'

నందికొట్కూరు రూరల్, జనవరి 5: రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో దళితులను గ్రామ బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాల మహానాడు అధ్యక్షుడు రాజు, కార్యదర్శి గాబ్రెల్ డిమాండ్ చేశారు. దళితులపై దాడులు పెరిగి పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నిందితులను అరెస్టు చేసి శిక్షించాలన్నారు.

'మార్కుల గ్రేడింగ్ పెరగాలి'



మార్షల్ ఆర్ట్స్ శిక్షణను పరిశీలిస్తున్న అనూరాధ

జూపాడుబంగ్లా, జనవరి 5: పదో తరగతిలో ఉత్తీర్ణతతో పాటు మార్కుల గ్రేడింగ్ శాతం పెరగాలని రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ రాష్ట్ర సమన్వయకర్త అనూరాధ అన్నారు. జూపాడుబంగ్లా ఆదర్శ పాఠశాల, హాస్టళ్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో విద్య, వసతులు, ఇతర పరిస్థితులను పరిశీలించి నివేదికను కమిషనర్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధికారులకు పంపుతామన్నారు. అనంతరం సింహపురి అవుట్‌సోర్సింగ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఇస్తున్న మార్షల్ ఆర్ట్స్ శిక్షణను పరిశీలించారు. జిల్లాలో 410 ప్రభుత్వ ఉన్నత జడ్పీ, ఆదర్శ, కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో రాజకుమారి, ప్రిన్సిపాల్ హుసేన్‌వలి పాల్గొన్నారు.

'పరిశుభ్రత పాటించాలి'



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జూపాడుబంగ్లా, జనవరి 5: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ గౌరీశంకర్‌శర్మ అన్నారు. జూపాడుబంగ్లాలో శుక్రవారం సాంఘిక సంక్షేమ గురుకు జూనియర్ కాలేజీ ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి స్వచ్ఛ జన్మభూమి, స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ భారత్ సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతవైపు అడుగులు వేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ కలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మీనాకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

జడ్పీచైర్మన్ మల్లెల రాజశేఖర్



చెరుకుచెర్లలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న జడ్పీచైర్మన్, మాండ్ర



80 బన్నూరులో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

జూపాడుబంగ్లా, జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి మాఊరు వేదికగా మారిందని జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మిడుతూరు మండలంలోని చెరకుచెర్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమిలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు తీసుకెళ్తున్నామని, ప్రతి ఒక్కరికీ జన్మభూమిలో న్యాయం జరుగుతుందన్నారు. శివానందరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కాతా రమేష్‌రెడ్డి, సర్పంచు సర్వోత్తమరెడ్డి పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల కోసం ఆందోళన

జూపాడుబంగ్లా, జనవరి 5: ప్రతి జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్నా రేషన్‌కార్డులు మంజూరు కాలేదని లబ్ధిదారులు జన్మభూమి సభలో ఆందోళన వ్యక్తం చేశారు. జూపాడు బంగ్లా మండలంలోని 80బన్నూరు గ్రామంలో శుక్రవారం సర్పంచు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు సభలోకి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. పశువైద్యశాఖ అధికారులు పెరటి కోళ్ల పంపిణీ చేశామని మాట్లాడుతుండగా ఉపసర్పంచు నాగరత్నం కలుగజేసుకొని కోళ్లు ఇచ్చి చికిత్సలు చేకుండా వదిలేశారన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటరమణయ్య, తహసీల్దార్ జాకీర్‌హుసేన్, ఎంపీడీవో సుబ్బారెడ్డి, వైద్యాధికారి రంగారెడ్డి, వ్యవసాయాధికారి వెంకటరంగారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీకి శంకుస్థాపన

నందికొట్కూరు రూరల్, జనవరి 5: మండలంలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి జడ్పీచైర్మన్ రాజశేఖర్, టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో నిర్వహించిన జన్మభూమిలో భాగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ.3.50కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, ఎంపీపీ ప్రసాదరెడ్డి, నోడల్ అధికారి సుదర్శన్‌కుమార్, ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ విజయభాస్కర్, సర్పంచ్ ఖలీలుల్లాబేగ్, మండల వ్యవసాయాధికారి శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

'పథకాలు సద్వినియోగం చేసుకోవాలి'

నందికొట్కూరుటౌన్, జనవరి 5: ప్రభుత్వం పేదలకోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ జేడీవో రమణి, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి అన్నారు. 10, 12వ వార్డులలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమిలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు, చంద్రబీమా, రేషన్‌కార్డులు, మరుగుదొడ్లు, గర్భిణులకు పోషకాహారం అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అనంతరం రేషన్‌కార్డులను, కొత్తపింఛన్లను అందజేశారు. ప్రజల నుంచి వినతులు, దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సబ్బమ్మ, మున్సిపల్ డీఈ నాగభూషణంరెడ్డి, కౌన్సిలర్లు రాజేశ్వరి, విజయ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమిలో అధికారుల నిలదీత

పగిడ్యాల, జనవరి 5: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముచ్చుమర్రి పర్యటన సమయంలో ముచ్చుమర్రి గ్రామానికి వంద గృహాలు అదనంగా మంజూరు చేస్తున్నామని హామీ ఇచ్చినప్పటికి హౌసింగ్ అధికారులు మంజూరు చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ముచ్చుమర్రి గ్రామస్థులు ఏఈ పురుషోత్తాన్ని నిలదీశారు. జన్మభూమి మా ఊరులో భాగంగా శుక్రవారం పాతముచ్చుమర్రిలో సర్పంచు శ్రీనివాసులు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. హౌసింగ్ ఏఈ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు వైస్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆధ్వర్యంలో జాబితా సిద్ధం చేస్తున్నట్లు చెప్పడంతో గ్రామానికి చెందిన బాలు, శ్రీనివాసులు, నాగలన్నతో పాటు మరికొంత మంది మండిపడ్డారు. గ్రామంలో లేకుండా ఎక్కడో ఉండి జాబితాలో పేర్లు నమోదు చేసుకుంటే అధికారులు ఎందుకు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోడల్ అధికారి వీరారెడ్డి స్పందించి అర్హులైన వారి జాబితాను త్వరలనే ఎంపిక చేస్తామన్నారు. కురువలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం రేషన్‌కార్డులు, ఉపకార వేతన పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ పుల్యాల దివ్య, అధికారులు పాల్గొన్నారు.



బ్రాహ్మణకొట్కూరులో భూగర్భ డ్రైనేజీకి శంకుస్థాపన చేస్తున్న జడ్పీచైర్మన్



నందికొట్కూరులో చంద్రన్న బీమా అందజేస్తున్న దృశ్యం



ముచ్చుమర్రిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

'పశుపోషణ చేపట్టాలి'

జూపాడుబంగ్లా, జనవరి 5: రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ చేపట్టాలని సెర్ప్ అధికారి డాక్టర్ మహమ్మద్ తెలిపారు. మండలంలో పశుగ్రాస క్షేత్రాలను రైతులు, వెలుగు అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం వెలుగు కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులు వ్యవసాయంతో పాటు గొర్రెలు, గేదెలు, కోళ్ల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. పశుగ్రాస క్షేత్రాలలో పచ్చిమేత, దాణ వేస్తే గేదెల్లో పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. రైతు ఉత్పత్తి దారుల సంఘం కో ఆర్డినేట్ పుల్లన్న మాట్లాడుతూ రైతు సంఘాలకు స్త్రీనిధి కింద జీవనోపాదుల కల్పనకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ పాల్గొన్నారు.



పశుగ్రాస క్షేత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

తర్తూరులో వైద్య శిబిరం

జూపాడుబంగ్లా, జనవరి 5: మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో శుక్రవారం కర్నూలు మైక్యూర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ధీరజ్ కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో దాదాపు 90మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్యశ్రీ, ఉద్యోగ హెల్త్ కార్డులకు తమ ఆస్పత్రిలో చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు.

మహానందిలో గుంటూరు డీఐజీ వేణుగోపాల్‌రావు



నంద్యాల టౌన్, జనవరి 5: మహానందిలో గుంటూరు రేంజ్ డీఐజీ, శ్రీశైలం నియోజకవర్గ జన్మభూమి పరిశీలకుడు వేణుగోపాల్‌రావు దైవదర్శనం చేసుకున్నారు. మహానంది మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని పరిశీలించి మహానందికి వెళ్లారు. దేవస్థానం అధికారులు డీఐజీ వేణుగోపాల్‌రావుకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.

నంద్యాల

కొనసాగుతున్న జన్మభూమి సభలు







నంద్యాల మండలం చాపిరేవులలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, గోస్పాడు మండలం పసురపాడులో అధికారుల ప్రతిజ్ఞ, బండిఆత్మకూరు మండలం జి.లింగాపురంలో బహుమతి ప్రదానం

నంద్యాల రూరల్,టౌన్ జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని నంద్యాల మండల నోడల్ అధికారి జయకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని చాపిరేవుల, పాండురంగాపురం గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయరామిరెడ్డి, ఆర్ఐ శివప్రసాద్‌రెడ్డి, డీఎఫ్‌వో శివప్రసాద్, ఈవోఆర్డీ దౌళ, సర్పంచ్ జూపల్లె వాణి, ఎంఈవో బ్రహ్మం, నాయకులు సూర్యచంద్రారెడ్డి, యశోదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో..

విద్యతో మానసిక వికాసం పెరుగుతుందని మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గోపవరంలో సమావేశం నిర్వహించారు. గ్రామంలో విద్యావికాసం అనే అంశంపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ, ఎంఈవో రామసుబ్బయ్య, హౌసింగ్ ఏఈ షఫీఉల్లా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాణ్యంలో..

సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చిందని పాణ్యం ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోనవరం, అనుపూరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు 27 రేషన్, 6 ఇంటి స్థలాలు, 44 గృహాలు, 12 పింఛన్ల దరఖాస్తులు అందాయి. కొత్తగా 35 పింఛన్లు మంజూరైనట్లు కార్యదర్శి శ్రీరాములు తెలిపారు. 33 పొదుపు గ్రూపులకు రూ.1.94 లక్షల వడ్డీలేని రుణాలు, పసుపుకుంకుమ పథకం కింద 44 గ్రూపులకు రూ.14 లక్షలు, 75 మంది విద్యార్థులకు రూ.90 వేలు మంజూరైనట్లు ఏపీఎం శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శంకర్, సర్పంచ్ భాస్కర్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

గోస్పాడులో..

ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందించేందుకు చేపట్టిన జన్మభూమి-మాఊరు వరం లాంటిదని మండల నోడల్ అధికారి నాగరాజు అన్నారు. శుక్రవారం పసురపాడు, ఎస్ నాగులవరం గ్రామాలలో సర్పంచ్‌లు పుండరీకాక్షరెడ్డి, సుందరమ్మల అధ్యక్షతన జన్మభూమి -మాఊరు కార్యక్రమం జరిగింది. ప్రజలు ఎన్టీఆర్ గృహాలు, ఇంటి స్థలాలు, పింఛన్లు కావాలని దరఖాస్తులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ, తహసీల్దార్ సుధాకర్, ఏఈలు సుగాలన్న, భాస్కర్, అశోక్‌కుమార్, ఏపీఎం ఎల్లయ్య, డీటీ రామనాథ్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు తులశీశ్వరరెడ్డి, బాలకృష్ణ, గౌడ్, అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్మలమ్మ, సారమ్మ పాల్గొన్నారు.

బండిఆత్మకూరులో..

దేశ సమగ్రాభివృద్ధి చదువుతోనే సాధ్యమని శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకులు, డీఐజీ గోపాలరావు అన్నారు. శుక్రవారం మండలంలోని జి లింగాపురంలో సర్పంచ్ బీబీ, జీసీ పాలెం గ్రామంలో ఉపసర్పంచ్ చిన్న లింగారెడ్డిల అధ్యక్షతన జన్మభూమి సభలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. అధికారుల వద్దకు సమస్యను తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో సుబ్బమ్మ, ఏవో నాగేశ్వరరెడ్డి, సీడీపీవో లీలావతి, ఏఈలు వాసుదేవుడు, జ్ఞాన సూర్యుడు, సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, డాక్టర్లు రూపేంద్రనాథ్‌రెడ్డి, యశోదర, ఏపీవో సుందరం, ఏపీఎం శ్రీకళ, ఆర్ఐ సుప్రియ, సూపర్ వైజర్ సరస్వతి పాల్గొన్నారు.

అధికారుల తీరుపై సర్పంచ్ భర్త ఆగ్రహం

బండిఆత్మకూరు మండలంలోని జి లింగాపురం గ్రామంలో జన్మభూమి సభలో సర్పంచ్ బీబీ భర్త బాబు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి ఎదుట ఆయన మాట్లాడుతూ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితా పంచాయతీ కార్యాలయాల్లో ప్రకటించలేదని ఎంపీడీవోపైన, నాలుగు జన్మభూముల్లో హైస్కూల్ గ్రౌండ్ లోతట్టు స్థలానికి మట్టి పూడిక తోలాలని విజ్ఞప్తి చేసినా ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు పట్టించుకోలేదన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు మండల అధికారుల కొలతల ప్రకారం రూ.15 వేలకు నిర్మించటం సాధ్యం కాదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

గడివేములలో..

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకే ప్రతి గ్రామంలో జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు గడివేముల మండలం ప్రత్యేక అధికారి అంజాద్ ఆలీ తెలిపారు. శుక్రవారం కొరటమద్ది, తిరుపాడు, గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు అధికారులు వివరించారు. సమస్యలపై కొరటమద్ది గ్రామంలో 45 అర్జీలు, తిరుపాడు గ్రామంలో 97 అర్జీలు వచ్చాయన్నారు. కొరటమద్దిలో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దినందుకు కొరటమద్ది సర్పంచ్‌ను అధికారులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ వెంకటేష్‌నాయక్, ఏపీవో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





గడివేముల మండలం తిరుపాడులో రేషన్ కార్డుల పంపిణీ, మహానంది మండలం గోపవరంలో విద్యార్థుల ర్యాలీ

ఉర్దూ పాఠశాలల స్థాయి పెంపు

పాణ్యం, జనవరి 5: మండలంలోని పాణ్యం, గోరుకల్లు గ్రామాల్లోని ప్రాథమిక ఉర్దూ బాలికల పాఠశాలలను అప్పర్ ప్రైమరీ పాఠశాలలుగా మార్చినట్లు శుక్రవారం ఎంఈవో కోటయ్య ప్రారంభించారు. అనంతరం పాణ్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెరగడానికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తోందన్నారు. స్థాయి పెరిగిన పాఠశాలలకు మూడు అదనపు గదులు మంజూరయ్యాయన్నారు. నిర్మాణానికి రూ. 6.75 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఉపసర్పంచ్ ఆటోమాబు, కో-ఆప్షన్ సభ్యుడు జాకీర్, హెచ్ఎం షాజహాన్, జాకీర్ హుసేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆదర్శ పాఠశాలల వసతులపై నివేదిక'



రికార్డులు పరిశీలిస్తున్న సుగుణాకర్‌రావు

నంద్యాల టౌన్, జనవరి 5: రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలలను పరిశీలించి మౌలిక వసతుల ఏర్పాట్లపై డిల్లీ అధికారులకు నివేదికను పంపిస్తామని రాష్ట్ర ఫైనాన్స్ అకౌంట్స్ ఆఫీసర్ సుగుణాకర్‌రావు అన్నారు. మహానంది మండలం ఎం.తిమ్మాపురంలోని ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సుగుణాకర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్‌లోని గదులను శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులను కోరారు. పాఠశాల సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి నెలలో డిల్లీలో జరిగే సమావేశంలో ఆదర్శ పాఠశాలలు, హాస్టళ్ల పని తీరుపై నివేదిక ఇస్తామన్నారు. అధికారి వెంట ఐడీఎస్ఎస్‌సీ కో-ఆర్డినేటర్ జనార్దన్ గౌడ్ ఉన్నారు.

వ్యభిచార గృహ నిర్వాహకుల అరెస్టు



నిర్వాహకులను అరెస్టు చేసిన దృశ్యం

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 5: నంద్యాల టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌జీవో కాలనీలో ఓ గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ గోపాలకృష్ణ తెలిపారు. ఎన్‌జీవో కాలనికి చెందిన వంశీకృష్ణ, ఆయన భార్య గత కొంతకాలంగా వ్యభిచారం నిర్వహిస్తుండేవారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి యువతులను రప్పించి వ్యభిచారం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. పోలీసు దాడుల్లో నిర్వాహకులు వంశీకృష్ణను, ఆయన భార్యను, ఏలూరుకు చెందిన మహిళను అదుపులోకి తీసుకున్నామన్నారు.

వాసవీ మాతకు పుష్పయాగం

నంద్యాల (కల్చరల్), జనవరి 5: నంద్యాల పట్టణంలోని మెయిన్ బజార్‌లోని వాసవీ కల్యాణ మండపంలో వాసవీ దీక్షాధారులు, వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వాసవీ మాతకు 102 మంది మహిళలచే వాసవీ మాతకు జలాభిషేకం చేశారు. అనంతరం మహా పుష్పయాగం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వాసవీ దీక్షాధారులు, భక్తులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు.. 9 బైకులు స్వాధీనం

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 5: వేర్వేరు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలు దొంగిలించిన ఇద్దరు దొంగలను నంద్యాల టూటౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు డీఎస్పీ గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. పట్టణంలోని దేవనగర్ వీధికి చెందిన రాగిమను నారాయణ నాగేంద్ర అలియాస్ వాసు, చాంద్‌బాడ వీధికి చెందిన సాయిశంకర్‌లు శుక్రవారం ఎస్‌బీఐ కాలనీ సెంటర్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. ఇరువురు దొంగిలించిన 9 నలుపు రంగు ప్యాషన్ ప్రో బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐలు అస్రార్‌బాషా, శ్రీనివాసులు, దేవేంద్రకుమార్, ఎస్ఐ ప్రియతమ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



బైక్‌లతో దొంగలను చూపిస్తున్న డీఎస్పీ

పత్తికొండ

పత్తికొండ - దేవనకొండ - మద్దికెర - తుగ్గలి

పోరాటాలకు సిద్ధం కావాలి: సీపీఎం

దేవనకొండ, జనవరి 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం డివిజన్, మండల నాయకులు వీరశేఖర్, శ్రీరాములు, బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో ఆలూరులో నిర్వహించే సీపీఎం జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని పొట్లపాడు, తెర్నేకల్లు, కరివేములు, పల్లెదొడ్డి గ్రామాల్లో జీపుజాతా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాణిక్యప్ప, రామానాయుడు, ప్రకాష్, యూసఫ్ బాషా, షేక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

'ధర్నాకు తరలిరండి'

పత్తికొండటౌన్, జనవరి 5: సీపీఎస్ రద్దుకు ఈనెల 9న జరిగే ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాల నిజేఏసీ చైర్మన్ సాయిబాబా, ఎన్జీవో సంఘం జిల్లా మాజీ నాయకుడు టీఎండీ హుసేన్ పిలుపునిచ్చారు. పెంకులబడి ఆవరణలో శుక్రవారం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రసాద్, రంగారెడ్డి, గట్టు తిమ్మప్ప, పెన్షన్ సంఘం నాయకులు హనుమంతప్ప, ఆర్ఐ రవికుమార్, లెక్చరర్ వీరేశప్ప, అల్లీపీరా తదితరులు పాల్గొన్నారు.

విద్యా వికాసంపై ర్యాలీ

తుగ్గలి, జనవరి 5: మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు విద్యావికాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలతో పాటు ర్యాలీని నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన సందేశాన్ని వీడియో ద్వారా విద్యార్థులకు వినిపించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, రామానాయుడు, సీఆర్పీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

'నీరు వదలకపోతే ఎలా?'

మద్దికెర, జనవరి 5: మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని జెండాకట్ట వీధిలో నీరు వదలకపోతే ఎలా అని ఆ కాలనీవాసులు ప్రశ్నించారు. గ్రామసచివాలయం ఎదుట కాలనీ మహిళలు ఆందోళన చేశారు. పదిహేను రోజులుగా నీరు వదలడం లేదని అన్నారు. ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురవడం వల్ల బావుల్లో, బోర్లలో నీరు పుష్కలంగా ఉందని మాకు ఎందుకు వదలడం లేదని అధికారులపై ఆగ్రహించారు. కాలనీలో నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని కార్యదర్శి నాగభూషణం హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

'మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

మద్దికెర, జనవరి 5: ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంఈవో రంగస్వామి, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అన్ని పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'జయప్రదం చేయాలి'

తుగ్గలి, జనవరి 5: సీపీఎం 21వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీరాములు పిలుపునిచ్చారు. 21వ మహాసభల పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు. ఆలూరులో 10,11,12 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రంగరాజు, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలూ ముఖ్యమే'

మద్దికెర, జనవరి 5: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ప్రధానోపాధ్యాయులు సాహిదాబేగం, పీఈటీ రంగస్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులు మంత్రాలయంలో జరిగిన ఆదోని డివిజన్ క్రీడా పోటీలలో అండర్-14, అండర్-17 హ్యాండ్‌బాల్‌లో రెండు విభాగాలలో విన్నర్, రన్నర్‌గా సాధించడం పట్ల పాఠశాల విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ నెట్టికంఠయ్య, ఉపాధ్యాయులు దేవేంద్రప్ప, భాస్కర్, సీపీఐ నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం

- పాల్గొన్న అధికారులు
- సమస్యలు విన్నవించిన ప్రజలు


మద్దికెరలో జన్మభూమిలో పాల్గొన్న అధికారులు


నెల్లిబండ గ్రామంలో రుణమాఫీ పత్రాల పంపిణీ

మద్దికెర, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని నోడల్ అధికారి నారాయణనాయక్, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో సుధాకర్‌రాజు అన్నారు. హంప గ్రామంలో సర్పంచ్ లోకిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రజలు ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. దళారులను నమ్మకుండా నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. అనంతరం రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసమ్మ, ఏఈలు శివరామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, ఏపీవో రామకృష్ణ, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని నోడల్ అధికారి పార్వతిదేవి అన్నారు. నెల్లిబండ, మాచాపురం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణవేణి, గిడ్డమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. నోడల్ అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పలు శాఖల అధికారులు సంక్షేమ పథకాలు, వాటిని ఎలా వాడుకోవాలన్న దానిపై ప్రజలకు వివరించారు. గతంలో రేషన్‌కార్డులు, ఫించన్లు, ఎన్టీఆర్‌గృహాల దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులైన వారికి మంజూరు చేశామని చెప్పారు. ఐసీడీఎస్ శాఖా ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ, ఆర్యోగ శాఖల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటుచేశారు. మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్, ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా, మండల వ్యవసాయాధికారి అల్తాఫ్ అలీఖాన్, సీహెచ్‌వో శాంత, డిప్యూటీ తహసీల్దార్ ఆదినారాయణ, ఈవోపీఆర్డీ ఆగస్టిన్, ఆర్ఐ హాజీమాలాంగ్‌బాబా, ఏఎస్‌వో ఆదినారాయణ, ఏపీవో కృష్ణమోహన్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లికార్జునగౌడ్, అధికారులు పాల్గొన్నారు.

పత్తికొండటౌన్..

మండలంలోని పెద్దహుల్తిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని గ్రామస్థులు అడ్డుకున్నారు. జన్మభూమి కార్యక్రమం సందర్భంగా స్థానిక పాఠశాల ఆవరణంలో జరిగిన సభకు గ్రామసర్పంచ్ తిప్పన్న అధ్యక్షత వహించారు. ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల పనితీరుపై వివరించారు. ఈ సందర్భంలోనే వైసీపీ గ్రామ నాయకులు కోలంట్ల నాగరాజు, నక్కల కారుమంచప్ప, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సిద్ధు ఆధ్వర్యంలో గ్రామస్థులుల మంచినీటి సమస్యపై అధికారులను నిలదీశారు. గ్రామానికి 3కిలోమీటర్ల దూరంలో ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమం దగ్గర బోరు నుంచి మంచినీరు సరఫరా అవుతుందని, అయితే ఆ బోరు ప్రైవేట్ వ్యక్తుల నుంచి 3సంవత్సరాలు లీజ్‌కు తీసుకున్నారని, గడువు తీరాక నీటి సమస్య తీవ్రతం అవుతుందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యపై సమాధానం చెప్పాలంటూ పట్టుపడడంతో అధికారులకు, గ్రామస్థులకు తీవ్రస్థాయిలో వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. పోలీసులు జోక్యం చేసుకుని సమస్యను తీవ్రం కాకుండా వారించారు. గ్రామసభను అర్ధాంతరంగా ముగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, ఎంఈవో కబీర్, ఈవోఆర్డీ ఏలీషాజయరాం, ఆర్ఐ రవికుమార్, ఏవో రాజాకిశోర్‌లతో పాటు వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు. అలాగే పుచ్చకాయలమాడ గ్రామంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది.

పోలీసుల సేవలు అభినందనీయం: కేఈ



బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

పత్తికొండటౌన్, జనవరి 5: సామాజిక సేవా కార్యక్రమాలకు పోలీసులు నడుంబిగించడం ఎంతో అభినందనీయమని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో దాతల సహకారం, పోలీస్ శాఖ సౌజన్యంతో నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్‌తో పాటు ఆదోని రహదారిలోని హంద్రీనీవా కెనాల్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన ఐల్యాండ్‌ల్యాంప్‌లను(ఫ్లడ్ లైట్లను) శుక్రవారం డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్‌శాఖలో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు చేరువయ్యే విధంగా సీఐ విక్రమ్‌సింహ, ఎస్ఐ మధుసూదన్‌లు సర్కిల్ పరిధిలో సేవా కార్యక్రమాలు నిర్వర్తించడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా పోలీస్ అంటే భయం ఉండకూడదని, గౌరవం ఉండాలని అన్నారు. సీఐ విక్రమసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ. శ్యాంబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, డీఎస్పీ బాబాఫకృద్దీన్, ఎస్ఐ మధుసూదన్‌రావు, కనీసవేతన బోర్డు డైరెక్టర్ అశోక్‌కుమార్, ఎస్సీసెల్ జిల్లా నాయకులు తిరుపాలు, మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసులు, సర్పంచ్‌ల సంఘం జిల్లాకార్యదర్శి లోక్‌నాథ్, నరసింహయ్యచౌదరి, అంజినయ్యగౌడ్, మాజీ ఎంపీపీ రాజునాయక్, పార్టీ మండల కన్వీనర్ చెన్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులుగౌడ్ పాల్గొన్నారు.

దేశభక్తి ముసుగులో అరాచకాలు: సీపీఐ



ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్‌రావు

పత్తికొండటౌన్, జనవరి 5: నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక దేశభక్తి ముసుగులో మతతత్వశక్తుల అరాచకాలు, హత్యాకాండలు అధికమయ్యాయని, వీటిని అడ్డుకోవడానికి కమ్యూనిస్టులు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్‌రావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. చదువుల రామయ్య భవన్‌లో పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాలతో పాటు పట్టణ సీపీఐ మహాసభలు శుక్రవారం జరిగాయి. ముందుగా పార్టీ పతాకాన్ని రాష్ట్రసమితి సభ్యుడు భీమలింగప్ప ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలని నెరవేర్చలేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడుశేఖర్, సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు నబిరసూల్, గురుదాసు, మండల కార్యదర్శులు కారన్న, హనుమప్ప, వెంకటేష్, పట్టణ కార్యదర్శి సురేంద్ర, ప్రజాసంఘాల నాయకులు రాజాసాహెబ్, కారుమంచి, కృష్ణ, తిమ్మయ్య, కాశీం, సుధాకర్, సుల్తాన్, గుండుబాషా, నెట్టికంఠయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ బీ గెస్ట్‌హౌస్ నుంచి ర్యాలీ

మహాసభల సందర్భంగా ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నంచి వందలాది మంది కార్యకర్తలు ఎర్రజెండాలతో పట్టణ వీధుల గుండా ర్యాలీ సాగింది. ప్రజానాట్య మండల కళాకారులు డప్పువాయిద్యాలకు నృత్యం చేస్తూ విప్లవగేయాలను ఆలపిస్తూ ముందుకు సాగించారు.

కొనసాగుతున్న తవ్వకాలు


తవ్వుతున్న కూలీలు

పత్తికొండు/తుగ్గలి, జనవరి 5: చెన్నంపల్లి కోటలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుగుతున్నాయి. శుక్రవారం 24వరోజు కూడా పనులు నామమాత్రంగా జరిగాయి. ఆర్డీవో ఓ బులేసు, తహసీల్దార్ గోపాల్‌రావు సాయం త్రం తవ్వకాలు జరుపుతున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. రెండు రోజుల్లో ఖనిజ నిక్షేపా లను గుర్తించే పరికరాలు వస్తాయని అధికా రులు చెప్పారు. అవి ఇంకా రాకపోవడంతో తవ్వకాలు నెమ్మదిగా జరుగుతున్నాయి.

డిజిటల్ క్లాస్‌రూం ప్రారంభం


ప్రారంభిస్తున్న అధికారులు, సర్పంచ్

దేవనకొండ, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యావికాసం శీర్షికన శుక్రవారం స్థానిక మెయిన్ ప్రాథమిక ప్రభుత్వ ఆదర్శపాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూంను సర్పంచ్ బడిగింజల లక్ష్మీదేవమ్మ, ఎంపీడీవో మహబూబ్‌బాషా, జిల్లాపరిషత్‌పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎండీబాషా అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి: సీపీఎం

దేవనకొండ, జనవరి 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం డివిజన్, మండల నాయకులు వీరశేఖర్, శ్రీరాములు, బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో ఆలూరులో నిర్వహించే సీపీఎం జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని పొట్లపాడు, తెర్నేకల్లు, కరివేములు, పల్లెదొడ్డి గ్రామాల్లో జీపుజాతా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాణిక్యప్ప, రామానాయుడు, ప్రకాష్, యూసఫ్ బాషా, షేక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం

- పాల్గొన్న అధికారులు
- సమస్యలు విన్నవించిన ప్రజలు



మద్దికెరలో జన్మభూమిలో పాల్గొన్న అధికారులు



నెల్లిబండ గ్రామంలో రుణమాఫీ పత్రాల పంపిణీ

మద్దికెర, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని నోడల్ అధికారి నారాయణనాయక్, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో సుధాకర్‌రాజు అన్నారు. హంప గ్రామంలో సర్పంచ్ లోకిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రజలు ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. దళారులను నమ్మకుండా నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. అనంతరం రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసమ్మ, ఏఈలు శివరామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, ఏపీవో రామకృష్ణ, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృష చేస్తామని నోడల్ అధికారి పార్వతిదేవి అన్నారు. నెల్లిబండ, మాచాపురం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణవేణి, గిడ్డమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. నోడల్ అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పలు శాఖల అధికారులు సంక్షేమ పథకాలు, వాటిని ఎలా వాడుకోవాలన్న దానిపై ప్రజలకు వివరించారు. గతంలో రేషన్‌కార్డులు, ఫించన్లు, ఎన్టీఆర్‌గృహాల దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులైన వారికి మంజూరు చేశామని చెప్పారు. ఐసీడీఎస్ శాఖా ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ, ఆర్యోగ శాఖల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటుచేశారు. మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్, ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా, మండల వ్యవసాయాధికారి అల్తాఫ్ అలీఖాన్, సీహెచ్‌వో శాంత, డిప్యూటీ తహసీల్దార్ ఆదినారాయణ, ఈవోపీఆర్డీ ఆగస్టిన్, ఆర్ఐ హాజీమాలాంగ్‌బాబా, ఏఎస్‌వో ఆదినారాయణ, ఏపీవో కృష్ణమోహన్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లికార్జునగౌడ్, అధికారులు పాల్గొన్నారు.

పత్తికొండటౌన్..

మండలంలోని పెద్దహుల్తిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని గ్రామస్థులు అడ్డుకున్నారు. జన్మభూమి కార్యక్రమం సందర్భంగా స్థానిక పాఠశాల ఆవరణంలో జరిగిన సభకు గ్రామసర్పంచ్ తిప్పన్న అధ్యక్షత వహించారు. ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల పనితీరుపై వివరించారు. ఈ సందర్భంలోనే వైసీపీ గ్రామ నాయకులు కోలంట్ల నాగరాజు, నక్కల కారుమంచప్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్ధు ఆధ్వర్యంలో గ్రామస్థులుల మంచినీటి సమస్యపై అధికారులను నిలదీశారు. గ్రామానికి 3కిలోమీటర్ల దూరంలో ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమం దగ్గర బోరు నుంచి మంచినీరు సరఫరా అవుతుందని, అయితే ఆ బోరు ప్రైవేట్ వ్యక్తుల నుంచి 3సంవత్సరాలు లీజ్‌కు తీసుకున్నారని, గడువు తీరాక నీటి సమస్య తీవ్రతం అవుతుందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యపై సమాధానం చెప్పాలంటూ పట్టుపడడంతో అధికారులకు, గ్రామస్థులకు తీవ్రస్థాయిలో వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. పోలీసులు జోక్యం చేసుకుని సమస్యను తీవ్రం కాకుండా వారించారు. గ్రామసభను అర్థాంతరంగా ముగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, ఎంఈవో కబీర్, ఈవోఆర్డీ ఏలీషాజయరాం, ఆర్ఐ రవికుమార్, ఏవో రాజాకిశోర్‌లతో పాటు వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు. అలాగే పుచ్చకాయలమాడ గ్రామంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది.

పోలీసుల సేవలు అభినందనీయం: కేఈ



బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

పత్తికొండటౌన్, జనవరి 5: సామాజిక సేవా కార్యక్రమాలకు పోలీసులు నడుంబిగించడం ఎంతో అభినందనీయమని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో దాతల సహకారం, పోలీస్ శాఖ సౌజన్యంతో నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్‌తో పాటు ఆదోని రహదారిలోని హంద్రీనీవా కెనాల్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన ఐల్యాండ్‌ల్యాంప్‌లను(ఫ్లడ్ లైట్లను) శుక్రవారం డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్‌శాఖలో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు చేరువయ్యే విధంగా సీఐ విక్రమ్‌సింహ, ఎస్ఐ మధుసూదన్‌లు సర్కిల్ పరిధిలో సేవా కార్యక్రమాలు నిర్వర్తించడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా పోలీస్ అంటే భయం ఉండకూడదని, గౌరవం ఉండాలని అన్నారు. సీఐ విక్రమసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ. శ్యాంబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, డీఎస్పీ బాబాఫకృద్దీన్, ఎస్ఐ మధుసూదన్‌రావు, కనీసవేతన బోర్డు డైరెక్టర్ అశోక్‌కుమార్, ఎస్సీసెల్ జిల్లా నాయకులు తిరుపాలు, మాజీ జెడ్‌పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసులు, సర్పంచ్‌ల సంఘం జిల్లాకార్యదర్శి లోక్‌నాథ్, నరసింహయ్యచౌదరి, అంజినయ్యగౌడ్, మాజీ ఎంపీపీ రాజునాయక్, పార్టీ మండల కన్వీనర్ చెన్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులుగౌడ్ పాల్గొన్నారు.

దేశభక్తి ముసుగులో అరాచకాలు: సీపీఐ



ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్‌రావు

పత్తికొండటౌన్, జనవరి 5: నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక దేశభక్తి ముసుగులో మతతత్వశక్తుల అరాచకాలు, హత్యాకాండలు అధికమయ్యాయని, వీటిని అడ్డుకోవడానికి కమ్యూనిస్టులు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్ రావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. చదువుల రామయ్య భవన్‌లో పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాలతో పాటు పట్టణ సీపీఐ మహాసభలు శుక్రవారం జరిగాయి. ముందుగా పార్టీ పతాకాన్ని రాష్ట్రసమితి సభ్యుడు భీమలింగప్ప ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలని నెరవేర్చలేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడుశేఖర్, సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు నబిరసూల్, గురుదాసు, మండల కార్యదర్శులు కారన్న, హనుమప్ప, వెంకటేష్, పట్టణ కార్యదర్శి సురేంద్ర, ప్రజాసంఘాల నాయకులు రాజాసాహెబ్, కారుమంచి, కృష్ణ, తిమ్మయ్య, కాశీం, సుధాకర్, సుల్తాన్, గుండు బాషా, నెట్టికంఠయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ బీ గెస్ట్‌హౌస్ నుంచి ర్యాలీ

మహాసభల సందర్భంగా ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ నంచి వందలాది మంది కార్యకర్తలు ఎర్రజెండాలతో పట్టణ వీధుల గుండా ర్యాలీ సాగింది. ప్రజానాట్య మండల కళాకారులు డప్పువాయిద్యాలకు నృత్యం చేస్తూ విప్లవగేయాలను ఆలపిస్తూ ముందుకు సాగించారు.

కొనసాగుతున్న తవ్వకాలు



తవ్వుతున్న కూలీలు

పత్తికొండు/తుగ్గలి, జనవరి 5: చెన్నంపల్లి కోటలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుగుతున్నాయి. శుక్రవారం 24వరోజు కూడా పనులు నామమాత్రంగా జరిగాయి. ఆర్డీవో ఓ బులేసు, తహసీల్దార్ గోపాల్‌రావు సాయం త్రం తవ్వకాలు జరుపుతున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. రెండు రోజుల్లో ఖనిజ నిక్షేపా లను గుర్తించే పరికరాలు వస్తాయని అధికా రులు చెప్పారు. అవి ఇంకా రాకపోవడంతో తవ్వకాలు నెమ్మదిగా జరుగుతున్నాయి.

డిజిటల్ క్లాస్‌రూం ప్రారంభం



ప్రారంభిస్తున్న అధికారులు, సర్పంచ్

దేవనకొండ, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యావికాసం శీర్షికన శుక్రవారం స్థానిక మెయిన్ ప్రాథమిక ప్రభుత్వ ఆదర్శపాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూంను సర్పంచ్ బడిగింజల లక్ష్మీదేవమ్మ, ఎంపీడీవో మహబూబ్ బాషా, జిల్లాపరిషత్‌పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రధానోపాధ్యాయుడు ఎస్ ఎండీబాషా అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

‘ధర్నాకు తరలిరండి’

పత్తికొండటౌన్, జనవరి 5: సీపీఎస్ రద్దుకు ఈనెల 9న జరిగే ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాల నిజేఏసీ చైర్మన్ సాయిబాబా, ఎన్జీవో సంఘం జిల్లా మాజీ నాయకుడు టీఎండీ హుసేన్ పిలుపునిచ్చారు. పెంకులబడి ఆవరణలో శుక్రవారం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రసాద్, రంగారెడ్డి, గట్టు తిమ్మప్ప, పెన్షన్ సంఘం నాయకులు హనుమంతప్ప, ఆర్ఐ రవికుమార్, లెక్చరర్ వీరేశప్ప, అల్లీపీరా తదితరులు పాల్గొన్నారు.

విద్యా వికాసంపై ర్యాలీ

తుగ్గలి, జనవరి 5: మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు విద్యావికాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలతో పాటు ర్యాలీని నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన సందేశాన్ని వీడియో ద్వారా విద్యార్థులకు వినిపించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, రామానాయుడు, సీఆర్పీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

‘నీరు వదలకపోతే ఎలా?’

మద్దికెర, జనవరి 5: మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని జెండాకట్ట వీధిలో నీరు వదలకపోతే ఎలా అని ఆ కాలనీవాసులు ప్రశ్నించారు. గ్రామసచివాలయం ఎదుట కాలనీ మహిళలు ఆందోళన చేశారు. పదిహేను రోజులుగా నీరు వదలడం లేదని అన్నారు. ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురవడం వల్ల బావుల్లో, బోర్లలో నీరు పుష్కలంగా ఉందని మాకు ఎందుకు వదలడం లేదని అధికారులపై ఆగ్రహించారు. కాలనీలో నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని కార్యదర్శి నాగభూషణం హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

‘మరుగుదొడ్లు నిర్మించుకోవాలి’

మద్దికెర, జనవరి 5: ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంఈవో రంగస్వామి, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అన్ని పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

‘జయప్రదం చేయాలి’

తుగ్గలి, జనవరి 5: సీపీఎం 21వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీరాములు పిలుపునిచ్చారు. 21వ మహాసభల పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు. ఆలూరులో 10,11,12 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రంగరాజు, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘క్రీడలూ ముఖ్యమే’

మద్దికెర, జనవరి 5: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ప్రధానోపాధ్యాయులు సాహిదాబేగం, పీఈటీ రంగస్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులు మంత్రాలయంలో జరిగిన ఆదోని డివిజన్ క్రీడా పోటీలలో అండర్-14, అండర్-17 హ్యాండ్‌బాల్‌లో రెండు విభాగాలలో విన్నర్, రన్నర్‌గా సాధించడం పట్ల పాఠశాల విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ నెట్టికంఠయ్య, ఉపాధ్యాయులు దేవేంద్రప్ప, భాస్కర్, సీపీఐ నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ

డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5: డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌లను ఎంపీ బుట్టారేణుక శుక్రవారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కరె కృష్ణ, గోట్ల చంద్రశేఖర్, మోహన్, ఈశ్వర్‌రెడ్డి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఊరంతా మురుగులోనే

- దేవిబెట్ట గ్రామంలో పడకేసిన పారిశుధ్యం
- వీధుల్లో పారుతున్న మురుగునీరు
- విధులు మరిచిన పంచాయతీ సిబ్బంది


గ్రామంలో మురుగు నీరు..


చేతిపంపు వద్దకూడా..

మండలంలోని దేవిబెట్ట గ్రామంలో మురుగు నీరు రోడ్లపైనే పారుతోంది. సీసీ రోడ్లు వేసి, డ్రైనేజీ నిర్మించకపోవడం, పారిశుధ్య పనులు చేపట్టకపోవడమే దీనికి కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఎమ్మిగనూరు రూరల్, జనవరి 5: మండలంలోని దేవిబెట్ట గ్రామం సమస్యల పుట్టగా మారింది. గ్రామంలో ఏ వీధిలో చూసినా మురుగు నీరే కనిపిస్తోంది. అసలు గ్రామంలో పంచాయతీ ఉందా.. అన్న అనుమానం కలుగక మానదు. ఒక్కనాడూ పారిశుధ్య పనులు చేసిన దాఖలాలు కనిపించవు. అసలు గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఉందా అన్న అనుమానం కలుగక మానదు. గ్రామంలో 378 గృహాలు ఉండగా దాదాపు 1965 మందికి పైగా జనాభా ఉంది. 2016-17 నుంచి రూ.6,50,612 నిధులు మంజూరయ్యాయి. అయితే నిధులు ఎక్కడ ఖర్చు చేశారో కూడా తెలియడం లేదు.

డ్రైనేజీలను మరిచారు

గ్రామంలో కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించి, డ్రైనేజీ నిర్మించడం మరిచారు. దీంతో సీసీ రోడ్లపై మురుగు నీరు ప్రవహించి, పాకరపట్టాయి. వాహన రాకపోకలు అటుంచితే కనీసం నడవడానికి కూడా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది.

తాగునీటి ట్యాంకు వద్ద మురుగే..

గ్రామానికి తాగునీరు సరఫరా చేసే మంచినీటి ట్యాంకు వద్ద కూడా మురుగు నీరు ఉండడంతో నీరు కలుషితమవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకు వద్ద ఉన్న చేతిపంపు వద్దకు వెళ్లడానికి కూడా వీలు లేకుండా పోయిందని గ్రామస్థులు అంటున్నారు.

అటకెక్కిన పారిశుధ్య పనులు

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేస్తోంది. అయితే దేవిబెట్ట గ్రామంలో మాత్రం పారిశుధ్య పనులు చేపట్టడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో దుర్వాసన, దోమల బెడదతో అల్లాడుతున్నామని అంటున్నారు. మురుగు నీటిలో వేస్ట్ ఆయిల్ చల్లి, బ్లీచింగ్ పౌడర్ చల్లితో కొంత ఉపయోగం ఉంటుదని అంటున్నారు. ఇప్పటికైనా సర్పంచ్, అధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీ నిర్మించాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజలు సహకరిస్తే డ్రైనేజీలు నిర్మిస్తాం



గ్రామంలో వీధులు ఇరుకుగా ఉన్నాయి. డ్రైనేజీ నిర్మాణం ప్రజలు సహకరిస్తేనే సాధ్యం. ఇండ్ల ముందు కట్టలు నిర్మించుకోవడంతో మురుగు నీరు రోడ్డుపైకి వస్తోంది. త్వరలో సమస్యను పరిష్కరిస్తాం.

- సందీప్, పంచాయతీ కార్యదర్శి, దేవిబెట్ట

సంక్షిప్తం

'నాణ్యమైన మాంసం విక్రయించాలి'


మాంసాన్ని పరిశీలిస్తున్న కమిషర్

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5 : వినియోగదారులకు నాణ్యమైన మాంసం విక్రయించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని మాంసం దుకాణాలను తనిఖీ చేశారు. రెండు దుకాణాల్లో మున్సిపాలిటీ ముద్ర లేకపోవడంతో హెచ్చరికలు జారీ చేశారు. కమేళాలలో వధించిన జీవాలకు మున్సిపాలిటి ముద్ర వేయించాలన్నారు.

'సీటీఎం కుట్రలను ఆపాలి'


అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న కార్మికులు

ఎమ్మిగనూరు, జనవరి 5: కర్నూలు సీటీఎం కుట్రలను ఆపాలని శుక్రవారం ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియర్ ఆధ్వర్యంలో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిం చారు. లాభాలు వచ్చే బళ్లారి, బెంగుళూరు, నెల్లూరు, రాయచూరు సర్వీసులను కర్నూలుకు తరలించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 17 రోజులుగా నిరహారదీక్షలు చేస్తున్నా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. సెక్రెటరీ శ్రీనివా సులు, నాయకులు చాంద్‌బాష, బీఎల్‌రాజు, తిరుమల్‌నాయుడు, ప్రసాద్, తిమ్మప్ప పాల్గొన్నారు.

'నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5: విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమౌవుతున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ నాయకులు వీరేష్ యాదవ్, ఉసేని, మౌనేశ్వరరెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. అనంతపురంలో ఫీజు కట్టలేదని జ్ఞానసాగర్‌ను వేధించడంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి రూ. 25లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

'అసెంబ్లీలో తీర్మానం చేయాలి'

గోనెగండ్ల, జనవరి 5: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసేలా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఏపీయూఎస్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రావు, జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్రీనివాసులు శుక్రవారం డిమాండ్ చేశారు. జెవీఆర్ శెట్టి, రంగస్వామినాయుడు పాల్గొన్నారు.

గుత్తి ఆర్డీటీపై చిత్తూరు జట్టు గెలుపు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐ

ఎమ్మిగనూరు/నందవరం, జనవరి 5: ఎమ్మిగనూరు జాతర సందర్భంగా జరుగుతున్న బీవీ అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో వీదేశీ అటగాళ్లు పాల్గొ న్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో ఇంజనీరింగ్ చదువుతున్న సౌతాఫ్రికా గాంబియా, లెసోస్ట్, లీసటో, క్రపాట్, యుగాండలతో పాటు నేపాల్ దేశానికి చెందిన ఉస్మాన్, ముస్తాక్, మోహాలోబీ, ఉస్మాన్, మొయో, కార్లోస్, యుగంతర్, బిబిక్, ఆద్మా, లామిబ్, అబా, సెస్సే, మొస్సే చిత్తూరు తరపున ఆడారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో గుత్తి ఆర్‌డీటీ జట్టుతో తలపడ్డారు. నిర్ణిత సమయంలో గుత్తి ఆర్‌డీటీ జట్టుపై 0-2 తో విజయం సాధించారు. మొదటి సారిగా విదేశీ అటగాళ్లు టోర్నమెంట్‌లో పాల్గొనడంతో పోటీలను తిలకించేందుకు విద్యార్థులు, యువకులు తరలివచ్చారు. రెండో రోజు పోటీలను శుక్రవారం పట్టణ ఎస్ఐ హరిప్రసాద్, నందవరం ఎస్ఐ జగన్మో హన్ యాదవ్, ఎంపీపీ శంకరయ్యలు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కౌన్సిలర్ రామకృష్ణ, పీఈటీలు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో విజేత ఏవీకే జట్టు

వాలీబాల్ పోటీల్లో ఏవీకే జట్టు విజేతగా నిలిచి నగదును గెలుచుకుంది. ముగతి గ్రామంలో మూడు రోజుల నుంచి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఇందులో మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి. శుక్రవాకరం చివరగా ఏవీకే, శ్రీరామ్ జట్లు తలపడ్డాయి. ఏవీకే జట్టు విజయం సాధించి షీల్డ్‌పాటు నగదును సొంతం చేసుకుంది. శ్రీరామ్ జట్టు రన్నరప్‌గా నిలిచి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. ఖాజా, షేక్షావలి, తుకారామ్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికే జన్మభూమి'


సమస్యలను వివరిస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారానికే పరిష్కరించేందుకే టీడీపీ ప్రభుత్వం జన్మభూమి- మాఊరును నిర్వహిస్తోంది. ఎమ్మెల్యే బీవీ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని వార్డుల్లో జన్మభూమి సభలో పాల్గొన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా, ఎన్టీఆర్ వైద్యసేవ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత టీడీపీదేనని అన్నారు. కౌన్సిలర్ దివ్యకళ, నాయకుడు సునీల్‌కుమార్‌లు వార్డు సమస్యలపై ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి విన్నవించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, కౌన్సిలర్ సుందరరాజు, అధికారులు పాల్గొన్నారు.

అడిగిన వారందరికీ వ్యక్తిగత మరుగుదొడ్డి

- అధికారులపై ఎమ్మెల్యే సీరియస్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నందవరం, జనవరి 5: అడిగిన వారందరికీ మరుగుదొడ్డి మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీవీ అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లపై అలక్ష్యం అన్న శీర్షికన ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. స్పందించిన ఎమ్మెల్యే శుక్రవారం మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేస్తామని, ఈ విషయంలో అధికారులపై ఒత్తిడికి తీసుకువచ్చామన్నారు. ప్రజలు మరుగుదొడ్డి కావాలని అడుగుతున్నా పట్టించుకోక పోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబితాలో పేరులేకున్నా మరుగుదొడ్డి కట్టుకునేందుకు ముందుకు వస్తే నిర్మించి ఇచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

తేరు బజారు కళకళ..


స్టాల్‌ను పరిశీలిస్తున్న యువతి

ఐస్క్రీం బాగుందే..

ఎమ్మిగనూరు, జనవరి 5: నీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా శుక్రవారం తేరుబజారు, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రకరకాల దుకాణాలు భారీగా వెలిశాయి. చిన్నారుల ఆట వస్తువులు మొదలుకొని మహిళల పసుపు, కుంకుమలు, గాజులు, రోల్డ్ గోల్డ్ అభ రణాలు, మిఠాయి దుకాణాలతో పాటు గృహోపకరణ వస్తువులు దుకాణాలను వ్యాపారులు ఏర్పాటు చేశారు. దీంతో తేరు బజారు జనసందోహంతో నిండింది.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5: పట్టణంలోని సున్నంబట్టి ప్రాంతానికి చెందిన యువకుడు మొహీనుద్దీన్ శుక్రవారం కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. వివరాల మేరకు.. ఉసేనమ్మ, నవాబ్ దంప తుల కుమారుడు తాపీ పని చేస్తున్నాడు. శుక్రవారం మద్యం సేవించి ఇంటికి వచ్చి కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించు కున్నా డు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటిన ఎమ్మిగనూరుకు, అనంతరం కర్నూలుకు తరలించారు.

ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు • నందవరం • గోనెగండ్ల

డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5: డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌లను ఎంపీ బుట్టారేణుక శుక్రవారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కరె కృష్ణ, గోట్ల చంద్రశేఖర్, మోహన్, ఈశ్వర్‌రెడ్డి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఊరంతా మురుగులోనే

- దేవిబెట్ట గ్రామంలో పడకేసిన పారిశుధ్యం
- వీధుల్లో పారుతున్న మురుగునీరు
- విధులు మరిచిన పంచాయతీ సిబ్బంది


గ్రామంలో మురుగు నీరు..


చేతిపంపు వద్దకూడా..

మండలంలోని దేవిబెట్ట గ్రామంలో మురుగు నీరు రోడ్లపైనే పారుతోంది. సీసీ రోడ్లు వేసి, డ్రైనేజీ నిర్మించకపోవడం, పారిశుధ్య పనులు చేపట్టకపోవడమే దీనికి కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఎమ్మిగనూరు రూరల్, జనవరి 5: మండలంలోని దేవిబెట్ట గ్రామం సమస్యల పుట్టగా మారింది. గ్రామంలో ఏ వీధిలో చూసినా మురుగు నీరే కనిపిస్తోంది. అసలు గ్రామంలో పంచాయతీ ఉందా.. అన్న అనుమానం కలుగక మానదు. ఒక్కనాడూ పారిశుధ్య పనులు చేసిన దాఖలాలు కనిపించవు. అసలు గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఉందా అన్న అనుమానం కలుగక మానదు. గ్రామంలో 378 గృహాలు ఉండగా దాదాపు 1965 మందికి పైగా జనాభా ఉంది. 2016-17 నుంచి రూ.6,50,612 నిధులు మంజూరయ్యాయి. అయితే నిధులు ఎక్కడ ఖర్చు చేశారో కూడా తెలియడం లేదు.

డ్రైనేజీలను మరిచారు

గ్రామంలో కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించి, డ్రైనేజీ నిర్మించడం మరిచారు. దీంతో సీసీ రోడ్లపై మురుగు నీరు ప్రవహించి, పాకరపట్టాయి. వాహన రాకపోకలు అటుంచితే కనీసం నడవడానికి కూడా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది.

తాగునీటి ట్యాంకు వద్ద మురుగే..

గ్రామానికి తాగునీరు సరఫరా చేసే మంచినీటి ట్యాంకు వద్ద కూడా మురుగు నీరు ఉండడంతో నీరు కలుషితమవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకు వద్ద ఉన్న చేతిపంపు వద్దకు వెళ్లడానికి కూడా వీలు లేకుండా పోయిందని గ్రామస్థులు అంటున్నారు.

అటకెక్కిన పారిశుధ్య పనులు

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేస్తోంది. అయితే దేవిబెట్ట గ్రామంలో మాత్రం పారిశుధ్య పనులు చేపట్టడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో దుర్వాసన, దోమల బెడదతో అల్లాడుతున్నామని అంటున్నారు. మురుగు నీటిలో వేస్ట్ ఆయిల్ చల్లి, బ్లీచింగ్ పౌడర్ చల్లితో కొంత ఉపయోగం ఉంటుదని అంటున్నారు. ఇప్పటికైనా సర్పంచ్, అధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీ నిర్మించాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజలు సహకరిస్తే డ్రైనేజీలు నిర్మిస్తాం



గ్రామంలో వీధులు ఇరుకుగా ఉన్నాయి. డ్రైనేజీ నిర్మాణం ప్రజలు సహకరిస్తేనే సాధ్యం. ఇండ్ల ముందు కట్టలు నిర్మించుకోవడంతో మురుగు నీరు రోడ్డుపైకి వస్తోంది. త్వరలో సమస్యను పరిష్కరిస్తాం.

- సందీప్, పంచాయతీ కార్యదర్శి, దేవిబెట్ట

గుత్తి ఆర్డీటీపై చిత్తూరు జట్టు గెలుపు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐ

ఎమ్మిగనూరు/నందవరం, జనవరి 5: ఎమ్మిగనూరు జాతర సందర్భంగా జరుగుతున్న బీవీ అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో విదేశీ అటగాళ్లు పాల్గొన్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్న సౌతాఫ్రికా గాంబియా, లెసోస్టే, లీసటో, కఫ్రాట్, యుగాండలతో పాటు నేపాల్ దేశానికి చెందిన ఉస్మాన్, ముస్తాక్, మోహాలోబీ, ఉస్మాన్, మొయో, కార్లోస్, యుగంతర్, బిబిక్, ఆద్మా, లామిబ్, అబా, సెస్సే, మొస్సే చిత్తూరు తరపున ఆడారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో గుత్తి ఆర్‌డీటీ జట్టుతో తలపడ్డారు. నిర్ణీత సమయంలో గుత్తి ఆర్‌డీటీ జట్టుపై 0-2 తో విజయం సాధించారు. మొదటి సారిగా విదేశీ అటగాళ్లు టోర్నమెంట్‌లో పాల్గొనడంతో పోటీలను తిలకించేందుకు విద్యార్థులు, యువకులు తరలివచ్చారు. రెండో రోజు పోటీలను శుక్రవారం పట్టణ ఎస్ఐ హరిప్రసాద్, నందవరం ఎస్ఐ జగన్మోహన్ యాదవ్, ఎంపీపీ శంకరయ్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కౌన్సిలర్ రామకృష్ణ, పీఈటీలు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో విజేత ఏవీకే జట్టు

వాలీబాల్ పోటీల్లో ఏవీకే జట్టు విజేతగా నిలిచి నగదును గెలుచుకుంది. ముగతి గ్రామంలో మూడు రోజుల నుంచి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఇందులో మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి. శుక్రవాకరం చివరగా ఏవీకే, శ్రీరామ్ జట్లు తలపడ్డాయి. ఏవీకే జట్టు విజయం సాధించి షీల్డ్‌పాటు నగదును సొంతం చేసుకుంది. శ్రీరామ్ జట్టు రన్నరప్‌గా నిలిచి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. ఖాజా, షేక్షావలి, తుకారామ్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికే జన్మభూమి'


సమస్యలను వివరిస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారానికే పరిష్కరించేందుకే టీడీపీ ప్రభుత్వం జన్మభూమి- మాఊరును నిర్వహిస్తోంది. ఎమ్మెల్యే బీవీ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని వార్డుల్లో జన్మభూమి సభలో పాల్గొన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా, ఎన్టీఆర్ వైద్యసేవ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత టీడీపీదేనని అన్నారు. కౌన్సిలర్ దివ్యకళ, నాయకుడు సునీల్‌కుమార్‌లు వార్డు సమస్యలపై ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి విన్నవించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, కౌన్సిలర్ సుందరరాజు, అధికారులు పాల్గొన్నారు.

అడిగిన వారందరికీ వ్యక్తిగత మరుగుదొడ్డి

- అధికారులపై ఎమ్మెల్యే సీరియస్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నందవరం, జనవరి 5: అడిగిన వారందరికీ మరుగుదొడ్డి మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీవీ అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లపై అలక్ష్యం అన్న శీర్షికన ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. స్పందించిన ఎమ్మెల్యే శుక్రవారం మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేస్తామని, ఈ విషయంలో అధికారులపై ఒత్తిడికి తీసుకువచ్చామన్నారు. ప్రజలు మరుగుదొడ్డి కావాలని అడుగుతున్నా పట్టించుకోక పోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబితాలో పేరులేకున్నా మరుగుదొడ్డి కట్టుకునేందుకు ముందుకు వస్తే నిర్మించి ఇచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

తేరు బజారు కళకళ..


స్టాల్‌ను పరిశీలిస్తున్న యువతి

ఐస్‌క్రీం బాగుందే..

ఎమ్మిగనూరు, జనవరి 5: నీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా శుక్రవారం తేరుబజారు, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రకరకాల దుకాణాలు భారీగా వెలిశాయి. చిన్నారుల ఆట వస్తువులు మొదలుకొని మహిళల పసుపు, కుంకుమలు, గాజులు, రోల్డ్ గోల్డ్ అభ రణాలు, మిఠాయి దుకాణాలతో పాటు గృహోపకరణ వస్తువులు దుకాణాలను వ్యాపారులు ఏర్పాటు చేశారు. దీంతో తేరు బజారు జనసందోహంతో నిండింది.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5: పట్టణంలోని సున్నంబట్టి ప్రాంతానికి చెందిన యువకుడు మొహీనుద్దీన్ శుక్రవారం కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. వివరాల మేరకు.. ఉసేనమ్మ, నవాబ్ దంప తుల కుమారుడు తాపీ పని చేస్తున్నాడు. శుక్రవారం మద్యం సేవించి ఇంటికి వచ్చి కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించు కున్నా డు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటిన ఎమ్మిగనూరుకు, అనంతరం కర్నూలుకు తరలించారు.

సంక్షిప్తం

'నాణ్యమైన మాంసం విక్రయించాలి'


మాంసాన్ని పరిశీలిస్తున్న కమిషర్

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5 : వినియోగదారులకు నాణ్యమైన మాంసం విక్రయించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని మాంసం దుకాణాలను తనిఖీ చేశారు. రెండు దుకాణాల్లో మున్సిపాలిటీ ముద్ర లేకపోవడంతో హెచ్చరికలు జారీ చేశారు. కమేళాలలో వధించిన జీవాలకు మున్సిపాలిటి ముద్ర వేయించాలన్నారు.

'సీటీఎం కుట్రలను ఆపాలి'


అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న కార్మికులు

ఎమ్మిగనూరు, జనవరి 5: కర్నూలు సీటీఎం కుట్రలను ఆపాలని శుక్రవారం ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియర్ ఆధ్వర్యంలో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిం చారు. లాభాలు వచ్చే బళ్లారి, బెంగుళూరు, నెల్లూరు, రాయచూరు సర్వీసులను కర్నూలుకు తరలించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 17 రోజులుగా నిరహారదీక్షలు చేస్తున్నా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. సెక్రెటరీ శ్రీనివా సులు, నాయకులు చాంద్‌బాష, బీఎల్‌రాజు, తిరుమల్‌నాయుడు, ప్రసాద్, తిమ్మప్ప పాల్గొన్నారు.

'నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5: విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమౌవుతున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ నాయకులు వీరేష్ యాదవ్, ఉసేని, మౌనేశ్వరరెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. అనంతపురంలో ఫీజు కట్టలేదని జ్ఞానసాగర్‌ను వేధించడంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి రూ. 25లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

'అసెంబ్లీలో తీర్మానం చేయాలి'

గోనెగండ్ల, జనవరి 5: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసేలా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఏపీయూఎస్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రావు, జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్రీనివాసులు శుక్రవారం డిమాండ్ చేశారు. జెవీఆర్ శెట్టి, రంగస్వామినాయుడు పాల్గొన్నారు.

ఆదోని టౌన్

ఆదోని - ఆలూరు - హొళగుంద - ఆస్పరి
హాలహర్వి - చిప్పగిరి

అరికెర గురుకుల పాఠశాల, కళాశాల పేరు మార్పు

ఆలూరు, జనవరి 5: ఆలూరు మండల పరిధిలోని అరికెర గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల పేరును మార్పు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ కిష్టప్ప శుక్రవారం తెలిపారు. బాల యోగి గురుకులంగా మార్పు చేసినట్లు తెలిపారు. ఇక నుంచి బాలయోగి గురుకుల పాఠశాలగానే దీన్ని గుర్తిస్తారని పేర్కొన్నారు.


అరికెర గురుకుల పాఠశాల, కళాశాల

సంక్షిప్తం

'మహాసభలు జయప్రదం చేయండి'

ఆస్పరి(ఆదోని), జనవరి 5: ఆలూరులో 10, 11, 12వ తేదీలలో జరిగే సీపీఎం 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నాయకుడు వీరశేఖర్, తాలుకా నాయకులు బాలకృష్ణ, రామానాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కైరుప్పల, బిల్లేకల్లు, వలగొండ, పుటకలమర్రి, ముత్తుకూరు, ములుగుందం, చిన్నహోతూరు, జొహరాపురం గ్రామాల్లో సీపీఎం జీపుజాతా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్యప్ప, చిన్నసుంకన్న, నర్సింహులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

అదుపుతప్పిన లారీ


డివైడర్‌పైకి వెళ్లిన లారీ

ఆలూరు, జనవరి 5: విజయవాడ నుంచి బళ్లారికి వెళ్తున్న ఏపీ 16 టీజీ 2679 నంబర్ గల లారీ గురువారం రాత్రి అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. దీంతో విద్యుత్ ఎల్ఈడీ స్తంభం నేలకొరిగింది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఆ సమయంలో రోడ్డుపై లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. రాత్రి సమయాల్లో డివైడర్ల దగ్గర సూచిక బోర్డులేక పలుసార్లు ప్రమాదాలకు కారణం అవుతుంది.

లారీ బోల్తా.. తప్పిన ప్రమాదం


ఆరేకల్లు దగ్గర బోల్తా పడిన లారీ

ఆదోని, జనవరి 5: మండలంలోని నాగలాపురం గ్రామ సమీపాన శుక్రవారం ఉదయం కోళ్లదాన లారీ బోల్తా పడింది. డ్రైవర్ నారాయణస్వామి మాత్రమే స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తాలుకా ఎస్ఐ సునీల్ వివరాల మేరకు.. పలమనేరు నుంచి రాయచూరుకు కోళ్ల దాన లోడుతో టీఎల్ 34వీ 2144 నెంబర్ గల లారీ బయలుదేరింది. శుక్రవారం ఉదయం నాగలాపురం గ్రామ సమీపాన కుక్క అడ్డు రావడంతో లారీ అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మినహా ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

ఆదోని, జనవరి 5: ప్రమాదాలను నివారించేందుకు శనివారం ఇస్పీ ఎస్ఐ రాజ్‌కుమార్ ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుంటే లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రైవర్ పక్కన కూడా ప్రయాణికులను ఎక్కించుకొని ఆటో నడుపుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం: మాజీ ఎమ్మెల్యే


మాంత్రికిలో సంక్రాంతి కానుకలను అందజేస్తున్న మీనాక్షినాయుడు


ఆదోనిలో మాట్లాడుతున్న మెప్మా పీడీ రామాంజనేయులు


బెల్డోణలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

ఆదోని, జనవరి 5: జన్మభూమి-మా ఊరులో వచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు తెలిపారు. శుక్రవారం ఆదోని మండలం మాంత్రికి గ్రామంలో జన్మభూమిలో భాగంగా సంక్రాంతి చంద్రన్న కానుకలను కార్డుదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రూ.10వేల ఆదాయం వచ్చేలా సీఎం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కుటుంబ వికాసం, సమాజ వికాసం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 15 సూత్రాలు అమలు చేశారన్నారు. అర్హులై ఉండి పింఛన్లు రాలేని వారు జన్మభూమిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, ఏపీడీ మల్లేశ్వరి, ఎంపీటీసీ నర్సయ్యగౌడ్, టీడీపీ మండల అధ్యక్షుడు దేవేంద్రప్ప, మాబ్బాషా పాల్గొన్నారు.

'పథకాలను వినియోగించుకోవాలి'

ఆదోనిటౌన్, జనవరి 5: సంక్షేమ పథకాలను మహిళలు వినియోగించుకోవాలని మెప్మా పీడీ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని శక్తిగుడి, హనుమాన్‌నగర్, మరాఠిగేరి, క్రాంతినగర్ ప్రాంతాలలో జన్మభూమి నిర్వహించారు. శక్తిగుడి ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో పీడీ రామాంజనేయులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. శుక్రవారం జరిగిన జన్మభూమిలో ప్రజల నుంచి దరఖాస్తుల సంఖ్య రెండంకెలు కూడా దాటలేదు. శక్తిగుడి ప్రాంతంలో 24, మరాఠిగేరిలో 12 దరఖాస్తులు అందాయి. మొత్తం 4 ప్రాంతాలలో కలిసి 70 దరఖాస్తులు అధికారులు అందుకున్నారు. అందులో పింఛన్లు, రేషన్ కార్డులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయి. కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎంఈ విశ్వనాథ్, డీఈలు రామమూర్తి, సత్యనారాయణ, హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి, టీపీవో రంగస్వామి, మెప్మా ప్రాజెక్టు అధికారి శేకన్న, మహిళా కౌన్సిలర్ రత్నప్రభ, మహేష్, రామచంద్ర, తాయన్న, జన్మభూమి కమిటీ సభ్యుడు నల్లన్న, గైక్వాడ్ వివ్వనాథ్‌రావు పాల్గొన్నారు.

'రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం'

చిప్పగిరి, జనవరి 5: రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీఎం చంద్రబాబునాయుడకే సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు మీనాక్షినాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని బెల్డోణ గ్రామంలో సర్పంచ్ భీమలింగప్ప అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ వస్తున్నారని అన్నారు. రూ.72కోట్లతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. నగరడోన రిజర్వాయర్‌కు రూ.50కోట్లు మంజూరయ్యాయని, వేదవతి ప్రాజెక్టు నిర్మాణమే లక్ష్యంగా త్వరలో ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పర్యటించనున్నట్లు తెలిపారు. బెల్డోణ, మల్లికార్జునపల్లి రస్తాకు రూ.60లక్షలు మంజూరు చేయాలని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌ను సర్పంచ్ భీమలింగప్ప కోరారు. అనంతరం మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ వెంకటేశులు, సొసైటీ అధ్యక్షుడు నిరంజన్‌ప్రసాద్, వైస్ సర్పంచ్ ముద్దప్ప, స్పెషల్ అధికారి రామచంద్రారెడ్డి, తహసీల్దార్ వలిబాషా, ఎంపీడీవో అల్లాబకాష్, ఈవోఆర్‌డీ భాస్కర్‌రావు, పీఆర్ ఏఈ అన్వర్‌హుసేన్, ఏవో రవీంద్రకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు రామదుర్గం తిమ్మయ్య, సన్నప్ప, ఎంపీటీసీ నర్సింహులు, నీటి సంఘం ప్రెసిడెంట్లు శీనా, మీసాల బసప్ప, మాల అంజినయ్య, కొండా నెట్టెప్ప, కుమార్‌గౌడ్, భోగేస్‌స్వామి, జనార్దనస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'గ్రామాల అభివృద్ధికే జన్మభూమి'

హాలహరి, జనవరి 5: సంక్షేమ పథకాలతో పాటు గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపించేందుకే జన్మభూమి చేపట్టారని నోడల్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గూళ్యం గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహ నిర్మాణాలు, వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులను కోరారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందేలా చూస్తామన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అక్బర్‌బాషా, తహసీల్దార్ హుసేన్ సాబ్, ఏవో షేక్షావలి, పశువైద్యాధికారి అనిల్, వైద్యాధికారి రవి, ఈవోఆర్‌డీ రవికిశోర్, సర్పంచ్ జీకే రాజశేఖరగౌడ్, ట్రాన్స్‌కో ఏఈ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్ అన్నారు. శుక్రవారం హెబ్బటం, లింగంపల్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. హెబ్బటం పెద్దవంక చెరువుకు గండి పడినా పట్టించుకోవడం లేదని మాజీ ఎంపీటీసీ దేవిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్లు, రేషన్‌కార్డులు సక్రమంగా అందడం లేదని గ్రామస్థులు అధికారులకు మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, సీడీపీవో కోటేశ్వరి, ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో దాసరిమేరి, ఏవో నరేంద్రకుమార్, ఏఈలు బాలచంద్ర, టీడీపీ నాయకులు లక్ష్మయ్య, పక్కీరప్ప, వెంకప్ప, ఈరన్న పాల్గొన్నారు.

'పేదల సంక్షేమం కోసమే పథకాలు'

ఆలూరు రూరల్, జనవరి 5: పేదల సం క్షేమం కోసమే రాష్ట్ర ప్రభు త్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని నోడల్ అధికారి రాజశేఖర్, తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం ముద్దనగేరి, కురుకుంద గ్రామంలో జన్మభూమి నిర్వహించా రు. గర్భిణులకు సీమం తం నిర్వహించారు. రైతులకు రుణ మాఫీ పత్రాలు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజమ్మ, ఎంపీటీసీ మల్లికార్జునగౌడ్, జిల్లా టీడీపీ కార్యదర్శి నారాయణరెడ్డి, నాయకు లు తిమ్మారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఆరోగ్య స్వామి, ఏపీవో చక్రవర్తి, ఏఈలు చౌడారెడ్డి, వెంకటేశ్వర్లు, ఏవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్‌డీ మంజుల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవిజయమ్మ పాల్గొన్నారు.

'చంద్రన్న బీమా పేదలకు వరం'

ఆస్పరి(ఆదోని), జనవరి 5: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న చంద్రన్న బీమా పథకం పేదలకు వరమని మండల ప్రత్యేకాధికారి చెంగల్‌రాయుడు, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో సలీంబాషా అన్నారు. శుక్రవారం మండలంలోని బనవనూరు, ములుగుందం గ్రామాల్లో సర్పంచ్‌లు కేశమ్మ, హనుమంతమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బనవనూరులో భర్తను కోల్పోయిన రంగమ్మకు చంద్రన్న బీమా రూ.2లక్షల చెక్కును అందజేశారు. కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఈవోఆర్‌డీ వీరరాజు, ఏఈలు ఖాదర్ బాషా, విజయ్‌కుమార్, ఏపీఎం సూర్యప్రకాష్, ఏపీవో బొజ్జయ్య, నాయకులు రంగన్న, తిక్కయ్య పాల్గొన్నారు.


గూళ్యం జన్మభూమిలో పాల్గొన్న అధికారులు


హెబ్బటంలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్


బనవనూరులో రంగమ్మకు చెక్కు అందిస్తున్న ప్రత్యేకాధికారి

ఆదోని

ఆదోని - ఆలూరు - హొళగుంద - ఆస్పరి
హాలహర్వి - చిప్పగిరి

పోలీసుల హెచ్చరికలు బేఖాతర్

ఆలూరు, జనవరి 5: ప్రమాదాల నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం అన్ని పోలీస్ స్టేషన్లలో ఆటో డ్రైవర్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అధిక వేగం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం ఆలూరులో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని పోవడం కనిపించింది. అందులో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు వెళ్లడం గమనార్హం.


పరిమితికి మించి ఆటోలో వెళ్తున్న దృశ్యం

వేరుశనగ రైతుల అవస్థలు


మేనేజర్‌ను చుట్టుముట్టిన రైతులు

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 5: గోదాముల, లారీల సమస్యతో మద్దతు ధరకు విక్రయించుకునేందుకు వచ్చిన వేరుశనగ రైతుల అవస్థలు పది రోజులైనా తీరలేదు. శుక్రవారం తూతూ మంత్రంగా నాలుగు లారీలు మాత్రమే వచ్చి వేరుశనగ బస్తాలను లోడ్ చేశారు. వందల మంది రైతులు తమ బస్తాలను కూడా తీసుకోవాలని కేడీసీఎంఎస్ మేనేజర్ శంకర్‌ను చుట్టుముట్టారు. ఇప్పటికే రోజుల తరబడి బస్తాల వద్దే కాపలకాస్తూ ఇబ్బంది పడుతున్నామన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తూకాలు వేసిన వెంటనే రైతులను గ్రామాలకు పంపించాలని అధికారులకు ఆదేశించినా ఫలితం లేకుండా పోయింది.

'విద్య ద్వారానే బంగారు భవిష్యత్తు'

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 5: విద్య ద్వారానే ప్రతి ఒక్కరికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం కిల్చిన్‌పేట పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు, విద్యా వికాసం కార్యక్రమంలో భాగంగా వీధులలో విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, చదువుల ద్వారానే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. క్రీడలు, ముగ్గుల పోటీలలో ప్రతిభను కనబరచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సునీల్‌రాజ్‌కుమార్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోటి పాల్గొన్నారు.

పురపాలక ఉన్నత పాఠశాలలో..

విద్యా వికాసంలో భాగంగా పురపాలక ఉన్నత పాఠశాల, నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. బడి బయట ఉన్న పిల్లలందరూ బడిలో ఉండాలని ప్రధానోపాధ్యాయులు సిద్దప్ప, మోహన్‌రావు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉరుకుందప్ప, నాగరాజు, రవి, కల్యాణ్‌రామ్ పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో..

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివిధ పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు రంగోళి, వ్యాసరచన, వక్తృత్వ, పోస్టర్ పెయింట్ పోటీలను చేపట్టారు. న్యాయనిర్ణేతలుగా డా.నళిని, డా.నీరజాక్షి, పి.సుశీల, శివసాయికుమార్, రామకృష్ణ, జగన్మోహన్‌రెడ్డి, రామ్‌కిషన్ వ్యవహరించారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.స్వరూపరాణి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ డివిజనల్ ఆఫీసర్ జోనాథన్‌విక్లిఫ్, శాబిర్, ఉమా, గోవింద పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న గుడిసె కృష్ణమ్మ

నాగనాథనహల్లిలో..

మండలంలోని నాగనాథనహల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా వికాసంలో భాగంగా ర్యాలీ చేపట్టారు. విద్య యొక్క ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు వివరించారు. విద్యార్థులు విద్యావికాసం అక్షర రూపంలో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆనందరాజు, ఉపాధ్యాయులు హసీనా పాల్గొన్నారు.

సంక్షిప్తం

'మరో జలాశయాన్ని నిర్మించాలి'

హాలహర్వి, జనవరి 5: మండలంలోని చింతకుంట గ్రామంలో నిర్మించిన జలాశయంతో పాటు మరొక జలాశయాన్ని నిర్మిస్తే గ్రామానికి తాగునీటి సమస్య ఉండదని ఎంపీపీ బసప్ప అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వేసవిలో ఏర్పడే తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని అధికారులు మరో జలాశయాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయాన్ని జడ్పీ చైర్మన్, జడ్పీ సీఈవోలకు నివేదికలు పంపామన్నారు. 12 గ్రామాలకు తాగునీటి సమస్య తీర్చాలంటే ఈ జలాశయం నీరు సరిపోవడంలేదన్నారు. 30 రోజులకే జలాశయంలో నీరు ఖాళీ అవుతుందన్నారు. ముందస్తుగా అధికారులు మరో జలాశయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా ఆయన కోరారు.

'రేపు కంటి వైద్య శిబిరం'

ఆలూరు, జనవరి 5: ఆనందసాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కమ్మరచేడు గ్రామంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకుడు శ్రీకంఠమూర్తి శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కంటి వైద్య నిపుణులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందిస్తారని తెలిపారు. వివరాలకు 9441218208 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

'వర్గీకరణపై బీజేపీ వైఖరి తెల్చాలి'

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 5: ఎస్సీ వర్గీకరణపై బీజేపీ వైఖరి తెల్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగప్ప అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణను చేస్తామని బీజేపీ హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి మూడేళ్లు అయినా ఇంత వరకు వర్గీకరణపై నోరు మెదపడం లేదన్నారు. అనంతరం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కునిగిరి నాగరాజుకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో గిడ్డయ్య, ఈశ్వర్, హుసేని, జగన్, వీరేష్ పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి బాలుడికి తీవ్ర గాయాలు

ఆదోని, జనవరి 5: పట్టణంలోని కల్లుబావి కాలనీకి చెందిన వీరేష్(11) అనే బాలుడు విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలపాలయ్యాడు. తమ ఇంటి పక్కన నూతన ఇంటి నిర్మాణం జరుగుతుండగా వీరేష్ ఆడుకుంటూ ఉన్నాడు. పక్కన ఉన్న సర్వీస్ వైరును తాకాడు. విద్యుత్ సరఫరా అవుతుండడంతో షాక్‌కు గురయ్యాడు. తల్లిదండ్రులు గమనించి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషయంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. ఆస్పత్రి ఔట్ పోస్టు కానిస్టేబుల్ చింతలయ్య కేసు నమోదు చేశారు.

'మాదాసి కురువలు అన్ని రంగాల్లో రాణించాలి'

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 5: మాదాసి కురువలు అన్ని రంగాల్లో రాణించి హక్కుల కోసం ఉద్యమించాలని రాష్ట్ర మాదాసి, మాదారి కురువ అధ్యక్షుడు సుంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ మనేకుర్తి రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. శుక్రవారం హొళగుందలో మండల గౌరవ అధ్యక్షుడు కాలికాప్రసాద్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ఎల్లార్తి దర్గన్న, మండల కార్యదర్శి అయ్యాలప్ప, చంద్రశేఖర్, శేషప్ప, సురేష్, రాజు, నాగరాజు పాల్గొన్నారు.


క్యాలెండర్లను విడుదల చేస్తున్న నాయకులు

'సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి'


సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న యూటీఎఫ్ మహిళా నాయకురాళ్లు

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 5: విద్యార్థులంతా సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు రామశేషయ్య మండల మహిళా నాయకురాళ్లు జ్యోతి, రేణుకాదేవి అన్నారు. శుక్రవారం ఎస్కేడీ కాలనీలోని బీసీ బాలికల కాలేజీ వసతి గృహంలో యూటీఎఫ్ ఆధ్వర్యం లో సావిత్రీబాయి పూలే జయంతోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ముందుకు ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా, మహిళలకు విద్యను అందించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. కార్యక్రమంలో వసతి గృహం వార్డెన్ వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమూర్తి, జిల్లా యూటీఎఫ్ నాయకుడు భాస్కర్, మండల నాయకులు గాదిలింగప్ప, శంకరయ్య, శేకన్న, నారాయణ, శివకుమార్ పాల్గొన్నారు.

'కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్‌కు గదిని కేటాయించండి'

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 5: ఎన్నో ఏళ్లుగా మార్కెట్ యార్డులో తమ అసోసియేషన్ కార్యాలయానికి ప్రత్యేక గది లేక ఇబ్బందులు పడుతున్నామని ఓ గదిని కేటాయించాలని కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గుడిసె శ్రీరాములు, బత్తిని బ్రహ్మయ్య, బత్తిని లక్ష్మీనారాయణ, గౌండ పద్మనాభయ్యశెట్టి కోరారు. శుక్రవారం యార్డు సెక్రటరీ లావణ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500 మందికి పైగా కమీషన్ ఏజెంట్లు ఉన్నామని, ఏదైనా సమావేశం ఏర్పాటు చేసుకోవాలంటే యార్డులో స్థలంలేక అవస్థలు పడుతున్నామన్నారు. తమకంటు ఒక కార్యాలయం ఉంటే అందులో సమస్యలను చర్చించుకోవచ్చని సూచించారు. గతంలో మాదిరి తమకు కూడా ఓ గదిని ఇవ్వాలని కోరారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోని, జనవరి 5: మండలంలోని పెద్దహరివాణంలో కర్ణాటక మద్యం ప్యాకెట్లు విక్రయిస్తుండగా ఎక్సైజ్ ఎస్ఐలు శ్రీధర్, రాజశేఖర్, రమేష్ దాడులు చేసి అదే గ్రామానికి చెందిన నర్సిరెడ్డి, నర్సప్పను అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుంచి 130 కర్ణాటక మద్యం ప్యాకెట్లతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆదోని శివారు ప్రాంతాల్లో కర్ణాటక చీప్‌లిక్కర్ ప్యాకెట్లను విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందని, అలాంటి వారిపై నిఘా ఉంచామన్నారు. అలాగే నాటు సారా స్థావరాలపై దాడులు చేస్తామన్నారు.

'విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి'

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 5: ఎల్లార్తి గ్రామంలో గాదిలింగప్ప తాత విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే శిక్షించాలని మాదాసి, మాదారి కురువ గౌరవ అధ్యక్షుడు కాలికాప్రసాద్ డిమాండ్ చేశారు. తాలుకా ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ కూడా ఈ సంఘటన పట్ల విచారం వ్యక్తం చేశారన్నారు. సమావేశంలో నాయకులు వీరనాగప్ప, శేషిరెడ్డి, గాదిలింగప్ప, రాష్ట్ర నాయకులు రాజశేఖర్, నాగరాజు, దర్గన్న, సుంకన్న పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కాళింగప్రసాద్

'కొత్త పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలి'

ఆదోని టౌన్, జనవరి 5: పట్టణంలోని సరాఫ్‌బజార్ ప్రాంతంలో ఉన్న వెంగళాపురం ఆంజనేయస్వామి దేవాలయానికి వెంటనే కొత్త పాలక వర్గాన్ని నియమించాలని కర్నూలులోని దేవాదాయ శాఖ ఉప కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బసవన్నగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అనేక వందల సంవత్సరాల క్రితం వ్యాసరాయలు స్థాపించిన దేవాలయానికి చరిత్ర ఉందన్నారు. ఈ దేవాలయం రాఘవేంద్రస్వామి మఠం పరిధిలో ఉం డగా పాలకవర్గం ఆలయ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆలయానికి చెందిన కమర్షియల్ షాపులను హిందువులకే అద్దెకు ఇవ్వాల్సి ఉండగా సొంత లాభం కోసం పాలకవర్గం అన్యమతస్థులకు ఇచ్చిందని ఆరోపించారు. వెంటనే ఆలయానికి కొత్త పాలక వర్గం ఏర్పాటు చేస్తే ఆలయ అభివృద్ధి జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, సీనియర్ బీజేపీ నాయకుడు గోవిందురాజులుగౌడ్, ముందడుగు వేదిక జిల్లా అధ్యక్షుడు చంద్రన్నదేశాయి, భజరంగ్‌దళ్ రాష్ట్ర సహాయ ప్రముఖ్ ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.


ఉప కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అరికెర గురుకుల పాఠశాల, కళాశాల పేరు మార్పు

ఆలూరు, జనవరి 5: ఆలూరు మండల పరిధిలోని అరికెర గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల పేరును మార్పు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ కిష్టప్ప శుక్రవారం తెలిపారు. బాలయోగి గురుకులంగా మార్పు చేసినట్లు తెలిపారు. ఇక నుంచి బాలయోగి గురుకుల పాఠశాలగానే దీన్ని గుర్తిస్తారని పేర్కొన్నారు.


అరికెర గురుకుల పాఠశాల, కళాశాల

సంక్షిప్తం

'మహాసభలు జయప్రదం చేయండి'

ఆస్పరి(ఆదోని), జనవరి 5: ఆలూరులో 10, 11, 12వ తేదీలలో జరిగే సీపీఎం 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నాయకుడు వీరశేఖర్, తాలుకా నాయకులు బాలకృష్ణ, రామానాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కైరుప్పల, బిల్లేకల్లు, వలగొండ, పుటకలమర్రి, ముత్తుకూరు, ములుగుందం, చిన్నహోతూరు, జొహరాపురం గ్రామాల్లో సీపీఎం జీపుజాతా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్యప్ప, చిన్నసుంకన్న, నర్సింహులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

అదుపుతప్పిన లారీ


డివైడర్‌పైకి వెళ్లిన లారీ

ఆలూరు, జనవరి 5: విజయవాడ నుంచి బళ్లారికి వెళ్తున్న ఏపీ 16 టీజీ 2679 నంబర్ గల లారీ గురువారం రాత్రి అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. దీంతో విద్యుత్ ఎల్‌ఈడీ స్తంభం నేలకొరిగింది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఆ సమయంలో రోడ్డుపై లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. రాత్రి సమయాల్లో డివైడర్ల దగ్గర సూచిక బోర్డులేక పలుసార్లు ప్రమాదాలకు కారణం అవుతుంది.

లారీ బోల్తా.. తప్పిన ప్రమాదం


ఆరేకల్లు దగ్గర బోల్తా పడిన లారీ

ఆదోని, జనవరి 5: మండలంలోని నాగలాపురం గ్రామ సమీపాన శుక్రవారం ఉదయం కోళ్లదాన లారీ బోల్తా పడింది. డ్రైవర్ నారాయణస్వామి మాత్రమే స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తాలుకా ఎస్‌ఐ సునీల్ వివరాల మేరకు.. పలమనేరు నుంచి రాయచూరుకు కోళ్ల దాన లోడుతో టీఎల్ 34వీ 2144 నెంబర్ గల లారీ బయలుదేరింది. శుక్రవారం ఉదయం నాగలాపురం గ్రామ సమీపాన కుక్క అడ్డు రావడంతో లారీ అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మినహా ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

ఆదోని, జనవరి 5: ప్రమాదాలను నివారించేందుకు శనివారం ఇస్వీ ఎస్‌ఐ రాజ్‌కుమార్ ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుంటే లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రైవర్ పక్కన కూడా ప్రయాణికులను ఎక్కించుకొని ఆటో నడుపుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం: మాజీ ఎమ్మెల్యే


మాంత్రికిలో సంక్రాంతి కానుకలను అందజేస్తున్న మీనాక్షినాయుడు


ఆదోనిలో మాట్లాడుతున్న మెప్మా పీడీ రామాంజనేయులు


బెల్డోణలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

ఆదోని, జనవరి 5: జన్మభూమి-మా ఊరులో వచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు తెలిపారు. శుక్రవారం ఆదోని మండలం మాంత్రికి గ్రామంలో జన్మభూమిలో భాగంగా సంక్రాంతి చంద్రన్న కానుకలను కార్డుదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రూ.10వేల ఆదాయం వచ్చేలా సీఎం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కుటుంబ వికాసం, సమాజ వికాసం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 15 సూత్రాలు అమలు చేశారన్నారు. అర్హులై ఉండి పింఛన్లు రాలేని వారు జన్మభూమిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, ఏపీడీ మల్లేశ్వరి, ఎంపీటీసీ నర్సయ్యగౌడ్, టీడీపీ మండల అధ్యక్షుడు దేవేంద్రప్ప, మాబ్బాషా పాల్గొన్నారు.

'పథకాలను వినియోగించుకోవాలి'

ఆదోనిటౌన్, జనవరి 5: సంక్షేమ పథకాలను మహిళలు వినియోగించుకోవాలని మెప్మా పీడీ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని శక్తిగుడి, హనుమాన్‌నగర్, మరాఠిగేరి, క్రాంతినగర్ ప్రాంతాలలో జన్మభూమి నిర్వహించారు. శక్తిగుడి ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో పీడీ రామాంజనేయులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. శుక్రవారం జరిగిన జన్మభూమిలో ప్రజల నుంచి దరఖాస్తుల సంఖ్య రెండంకెలు కూడా దాటలేదు. శక్తిగుడి ప్రాంతంలో 24, మరాఠిగేరిలో 12 దరఖాస్తులు అందాయి. మొత్తం 4 ప్రాంతాలలో కలిసి 70 దరఖాస్తులు అధికారులు అందుకున్నారు. అందులో పింఛన్లు, రేషన్ కార్డులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయి. కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎంఈ విశ్వనాథ్, డీఈలు రామమూర్తి, సత్యనారాయణ, హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి, టీపీవో రంగస్వామి, మెప్మా ప్రాజెక్టు అధికారి శేకన్న, మహిళా కౌన్సిలర్ రత్నప్రభ, మహేష్, రామచంద్ర, తాయన్న, జన్మభూమి కమిటీ సభ్యుడు నల్లన్న, గైక్వాడ్ విశ్వనాథ్‌రావు పాల్గొన్నారు.

'రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం'

చిప్పగిరి, జనవరి 5: రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీఎం చంద్రబాబునాయుడుకే సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు మీనాక్షినాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని బెల్డోణ గ్రామంలో సర్పంచ్ భీమలింగప్ప అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ వస్తున్నారని అన్నారు. రూ.72కోట్లతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. నగరడోన రిజర్వాయర్‌కు రూ.50కోట్లు మంజూరయ్యాయని, వేదవతి ప్రాజెక్టు నిర్మాణమే లక్ష్యంగా త్వరలో ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పర్యటించనున్నట్లు తెలిపారు. బెల్డోణ, మల్లికార్జునపల్లి రస్తాకు రూ.60లక్షలు మంజూరు చేయాలని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌ను సర్పంచ్ భీమలింగప్ప కోరారు. అనంతరం మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ వెంకటేశులు, సొసైటీ అధ్యక్షుడు నిరంజన్‌ప్రసాద్, వైస్ సర్పంచ్ ముద్దప్ప, స్పెషల్ అధికారి రామచంద్రారెడ్డి, తహసీల్దార్ వలిబాషా, ఎంపీడీవో అల్లాబకాష్, ఈవోఆర్‌డీ భాస్కర్‌రావు, పీఆర్ ఏఈ అన్వర్‌హుసేన్, ఏవో రవీంద్రకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు రామదుర్గం తిమ్మయ్య, సన్నప్ప, ఎంపీటీసీ నర్సింహులు, నీటి సంఘం ప్రెసిడెంట్లు శీనా, మీసాల బసప్ప, మాల అంజినయ్య, కొండా నెట్టెప్ప, కుమార్‌గౌడ్, భోగేస్‌స్వామి, జనార్దనస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'గ్రామాల అభివృద్ధికే జన్మభూమి'

హాలహరి, జనవరి 5: సంక్షేమ పథకాలతో పాటు గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపించేందుకే జన్మభూమి చేపట్టారని నోడల్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గూళ్యం గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహ నిర్మాణాలు, వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులను కోరారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందేలా చూస్తామన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అక్బర్‌బాషా, తహసీల్దార్ హుసేన్ సాబ్, ఏవో షేక్షావలి, పశువైద్యాధికారి అనిల్, వైద్యాధికారి రవి, ఈవోఆర్‌డీ రవికిశోర్, సర్పంచ్ జీకే రాజశేఖర్‌గౌడ్, ట్రాన్స్‌కో ఏఈ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్ అన్నారు. శుక్రవారం హెబ్బటం, లింగంపల్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. హెబ్బటం పెద్దవంక చెరువుకు గండి పడినా పట్టించుకోవడం లేదని మాజీ ఎంపీటీసీ దేవిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్లు, రేషన్‌కార్డులు సక్రమంగా అందడం లేదని గ్రామస్థులు అధికారులకు మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, సీడీపీవో కోటేశ్వరి, ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో దాసరిమేరి, ఏవో నరేంద్రకుమార్, ఏఈలు బాలచంద్ర, టీడీపీ నాయకులు లక్ష్మయ్య, పక్కీరప్ప, వెంకప్ప, ఈరన్న పాల్గొన్నారు.

'పేదల సంక్షేమం కోసమే పథకాలు'

ఆలూరు రూరల్, జనవరి 5: పేదల సం క్షేమం కోసమే రాష్ట్ర ప్రభు త్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని నోడల్ అధికారి రాజశేఖర్, తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం ముద్దనగేరి, కురుకుంద గ్రామంలో జన్మభూమి నిర్వహించా రు. గర్భిణులకు సీమం తం నిర్వహించారు. రైతులకు రుణ మాఫీ పత్రాలు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజమ్మ, ఎంపీటీసీ మల్లికార్జునగౌడ్, జిల్లా టీడీపీ కార్యదర్శి నారాయణరెడ్డి, నాయకు లు తిమ్మారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఆరోగ్య స్వామి, ఏపీవో చక్రవర్తి, ఏఈలు చౌడారెడ్డి, వెంకటేశ్వర్లు, ఏవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్‌డీ మంజుల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవిజయమ్మ పాల్గొన్నారు.

'చంద్రన్న బీమా పేదలకు వరం'

ఆస్పరి(ఆదోని), జనవరి 5: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న చంద్రన్న బీమా పథకం పేదలకు వరమని మండల ప్రత్యేకాధికారి చెంగల్‌రాయుడు, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో సలీంబాషా అన్నారు. శుక్రవారం మండలంలోని బనవనూరు, ములుగుందం గ్రామాల్లో సర్పంచ్‌లు కేశమ్మ, హనుమంతమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బనవనూరులో భర్తను కోల్పోయిన రంగమ్మకు చంద్రన్న బీమా రూ.2లక్షల చెక్కును అందజేశారు. కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఈవోఆర్‌డీ వీరరాజు, ఏఈలు ఖాదర్ బాషా, విజయ్‌కుమార్, ఏపీఎం సూర్యప్రకాష్, ఏపీవో బొజ్జయ్య, నాయకులు రంగన్న, తిక్కయ్య పాల్గొన్నారు.


గూళ్యం జన్మభూమిలో పాల్గొన్న అధికారులు


హెబ్బటంలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్


బనవనూరులో రంగమ్మకు చెక్కు అందిస్తున్న ప్రత్యేకాధికారి

స్వచ్ఛభారత్‌లో అందరూ భాగస్వాములు కావాలి

ఆత్మకూరు, జనవరి 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ అమర్‌నాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపిశెట్టి వసుంధర తదితరులు ఉన్నారు.

దుస్తుల పంపిణీ

పాములపాడు, జనవరి 5: వేంపెంట గ్రామం మధ్యలో నిర్మిస్తున్న పవర్‌ప్లాంట్‌కు అనుమతులను రద్దు చేయాలని కోరుతూ.. గ్రామస్థులు చేపడుతున్న రిలే నిరాహాదీక్షలకు ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. శుక్రవారం గ్రామానికి చెందిన కుటుంబరావు, బానకచర్లకు చెందిన జయలక్ష్మి దీక్షాదారులకు స్వెటర్లు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ప్రసాద్, ఏసురత్నం, సామేలు, రామన్నగౌడ్ మాట్లాడుతూ.. వేంపెంట ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనందరావు, నాగేశ్వరరావు, పరమేష్, స్వామన్న, చెంచయ్య తదితరులు ఉన్నారు.

8 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 5: సున్నిపెంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు 2006 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు హరీష్, కె.అఖిల్, యస్.కుమార్ తెలిపారు. పోటీలలో మొదటి బహుమతి రూ.20,116, ద్వితీయ బహుమతి రూ.15,116, తృతీయ బహుమతి రూ.8,116 బహుమతులు అందజేస్తామన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు ఎంట్రీ ఫీజు రూ.500చెల్లించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9502722811, 7382710708 సంప్రదించాలన్నారు.

'విద్యతోనే మానవ వికాసం'



గిరిజనులకు విద్యపై అవగామన కల్పిస్తున్న అధ్యాపకులు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 5: విద్యతోనే మానవ మేధస్సు వికసిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.మాల్యాద్రి తెలిపారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యా వికాసం అంశంపై కళాశాలలో జన్మభూమి కొఆర్డినేటర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్యం నుంచి విద్యాభ్యాసంపై అసక్తి పెంచుకోవాలన్నారు. అధ్యాపకులు రాజన్న, జ్యోతి విద్యార్థులతో కలిసి రాజీవ్ కాలనీలో పర్యటించి గిరిజనులకు విద్యాభ్యాసంపై వివరించారు.

విద్యతోనే ఉన్నత స్థాయి

ప్రతి ఒక్కరికి విద్యతోనే సమాజంలో గౌరవం ఉన్నత స్థాయి లభిస్తుందని మండల తహశిల్దార్ కెవి.శ్రీనివాసులు తెలిపారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సున్నిపెంటలోని కృష్ణవేణి కళ్యాణ మండపంలో గ్రామస్థాయి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీవీ.హరిబాబు, ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులురాజు, వీఆర్వో రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గల్లంతవడం ఖాయం

▸▸టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ఆత్మకూరు, జనవరి 5: రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో వైసీపీ గల్లంతవుతుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మకూరు ప్రాంత రైతులకు ఆనందాన్ని పంచేలా సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబు పూర్తి చేయడం సంతోషకరమన్నారు. ఈ పథకం పూర్తయితే ఆత్మకూరు మండలం సస్యశ్యామలం కానుందని వివరించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పథకం వేగవంతంగా పూర్తయ్యేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. శ్రీశైల నియోజకవర్గానికి చెందిన శిల్పా చక్రపాణిరెడ్డి స్వార్థం కోసమే పార్టీ మారినట్లు విమర్శించారు. అలాగే కృష్ణా పుష్కరాల్లో అంతులేని అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. దీనిపై సీఎం చంద్రబాబుతో చర్చించి విచారణ కమిటీ వేయిస్తామని పేర్కొన్నారు. ఇదిలావుంటే జగన్ చేస్తున్న పాదయాత్ర అబాసుపాలవుతోందని అన్నారు. ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరై ఆ తర్వాత పాదయాత్రలో పాల్గొనడం విడ్డూరమని తెలిపారు. జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని, ఆ పార్టీ అడ్రస్ గల్లంతవుతోందని



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

జోస్యం చెప్పారు. 7న సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు వస్తున్న సీఎం చంద్రబాబు పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకెపోగు ప్రభాకర్, నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శివరామిరెడ్డి, మాజీ టీడీపీ అధ్యక్షుడు గౌస్‌ఆజం ఉన్నారు.

ఆత్మకూరురూరల్‌లో: ఈ నెల 7వ తేదిన సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను శుక్రవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పరిశీలించారు.

ఆయా శాఖల అధికారులతో చర్చించి పనుల పురోగతిపై చర్చించారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సదుపాయాలు కల్పించాలని సూచించారు. అనంతరం సభాస్థలికి, హెలిఫ్యాడ్ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు.

రక్షణగోడ పనులు ప్రారంభం


శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 5: శ్రీశైలం డ్యాం కూలిన రక్షణ గోడకు మరమ్మతు శుక్రవారం పనులు ప్రారంభించారు. డ్యాం మెంటెనెన్స్ డివిజన్ ఆధ్వర్యంలో సుమారు రూ.10లక్షలతో ఈ భద్రతా పనులు చేపట్టారు. అక్టోబర్ కురిసిన వర్షాలకు శ్రీశైలం డ్యాం వద్ద ఉన్న రక్షణ గోడ కూలిపోయింది. అయితే ప్రతిరోజు ఈ రక్షణ గోడ వద్ద సందర్శకులు, పర్యాటకులు ఎంతోమంది ఇక్కడే ఉండి డ్యాం అందాలను తిలకిస్తుంటారు. అయితే గోడలేక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రమాదాలు జరగకుండా ఉండేందకు ఉన్నతాధికారుల అనుమతితో డ్యాం మెంటెనెన్స్ డివిజన్ ఇంజనీర్లు రక్షణ పనులు ప్రారంభించారు.



మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

శ్రీశైలం నీటిమట్టం 869.40 అడుగులు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 5: శ్రీశైలం డ్యాం నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6గంటల సమయానికి 869.40అడుగులుగా నమోదయ్యాయి. ఇదే సమయానికి శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో, ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో ఎటువంటి విద్యుదుత్పత్తి చేయడం లేదు. జలాశయ బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 2,000క్యూసెక్కులు, హంద్రీ-నీవా సుజల స్రవంతికి 2,701క్యూసెక్కుల నీరు, తెలంగాణ ప్రాంతంలోని మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,600క్యూసెక్కుల నీరు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి 220క్యూసెక్కుల నీరు మొత్తం జలాశయం నుంచి ఔట్‌ఫ్లోగా 6,521క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడచిన 24గంటల వ్యవధిలో ఎడమగట్టు నుంచి 0.388మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను



ఉత్పత్తిచేసి గ్రిడ్‌కు అందించారు. ఈ ఉత్పాదనకుగాను జలాశయం నుంచి 711క్యూసెక్కుల నీటిని వినియోగించుకుని అనంతరం దిగువ సాగర్‌కు విడుదల చేశారు.

సిద్ధాపురంలో ఎక్సైజ్ దాడులు



సోదాలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఆత్మకూరురూరల్, జనవరి 5: మండలంలోని సిద్దాపురం గ్రామంలో శుక్రవారం నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సూపరిండెంటెంట్ ఫయాజుద్దిన్ తెలిపారు. సారా తయారీకి సిద్దంగా వుంచిన 5400లీటర్ల బెల్లపు ఊట, 35లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. పాములపాడు మండలంలోని ఇస్కాల, చెలిమిల్ల, కొత్తపల్లి మండలంలోని దుద్యాల గ్రామాల్లో దాడులు చేసినట్లు తెలిపారు. సారా విక్రయిస్తున్న తమ్మిశెట్టి ఆంజనేయులు, పీట్ల శ్రీదేవి అనే ఇద్దరిని అరెస్టు చేశారు. అలాగే వారి వద్ద నుంచి 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిన్‌డెంట్ హెప్సిబారాణి, ఎక్సైజ్ సీఐలు జానకిరామ్, జయరామ్‌నాయుడు, చంద్రహాస్, సుబ్బారెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సుహాసిని, లలిత, విజయ్, ఎక్సైజ్ ఎస్సైలు రవిచంద్ర, సురేష్, శిరీషా, నాగరాజు, శ్రీనివాసులు, శ్రీరాములు ఉన్నారు.

ఆర్టీసీ డిపో మేనేజర్లతో ఆర్‌ఎం సమీక్ష

కర్నూలు(రూరల్), జనవరి 5: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని స్పెషల్ సర్వీసులపై జిల్లాలోని అన్ని డిపో మేనేజర్లతో కర్నూలు రీజనల్ మేనేజర్ చంద్రశేఖర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఆర్టీసీ జోనల్ స్థాయి సిబ్బంది శిక్షణ కళాశాలలో నిర్వహించారు. సంక్రాంతి పండుగకు సుదూర ప్రాంతాల ప్రయాణికుల సౌకర్యార్థం కోసం జిల్లా నుంచి సుమారు 450 సర్వీసులను అదనంగా తిప్పేందుకు ఏర్పాటు చేశారు. అందులో రీజియన్ వ్యాప్తంగా డిపోల వారీగా ఎన్ని బస్సులు కేటాయించే అంశాన్ని కులంకుశంగా చర్చించారు. ఇదే సర్వీసులను ఫిబ్రవరి 14న జరిగే శివరాత్రి ఉత్సవాలకు సైతం కొనసాగించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శైవక్షేత్రాలకు రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సులను పెంచేందుకు ప్రణాళికను రచించారు. వాటితోపాటు నెల సమీక్షలో భాగంగా సంస్థ లాభనష్టాల గురించి చర్చించారు.

రైతులకు రాయితీపై పైపులు మంజూరు

కొత్తపల్లి, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం పండ్లతోటల పెంపకం కోసం ఏపీమైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా రాయితీతో పీవీసీ పైపులను మంజూరు చేసినట్లు మహానంది ఇరిగేషన్ సిస్టమ్స్ జిల్లా కోఆర్డినేటర్ వీరేష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన 5 మంది రైతులకు పీవీసీ పైపులు, ల్యాబరల్, పిల్లర్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లింగాపురంలో కోటేశ్వరరావు, రవికుమార్, తులసీ, సంజీవులు, ప్రభావతి అనే మంది రైతులకు రాయితీతో పైపులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సంస్థ సివిల్ కోఆర్డినేటర్ సురేష్, రైతులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో సమస్యల తిష్ట

» ఆరేళ్లుగా విద్యార్థినుల ఇక్కట్లు » మౌలిక సదుపాయాలు కరువు
» పట్టించుకోని అధికారులు


ప్రహరీ లేని ఆత్మకూరు కేజీబీవీ పాఠశాల

ఆత్మకూరు, జనవరి 5: ఆత్మకూరు పట్టణ శివార్లలో ఉన్న కస్తుర్బా గాంధీ పాఠశాలను సమస్యలు వేధిస్తున్నాయి. 2011లో పాఠశాలను ప్రారంభించారు. 6 నుంచి 10వ తరగతి వరకు 250 విద్యార్థిను లు చదు వుతున్నారు. పాఠశాలలో కేవలం ఐదు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. మరుగుదొడ్ల సరిపడన్నీ లేవు. పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో రాత్రి వేళల్లో విషపురుగులు, పందులు, కుక్కలు వస్తున్నాయి. అలాగే క్రీడాప్రాంగణం లేక విద్యార్థినులు క్రీడల్లో రాణించలేకపోతున్నారు. అంతేకాకుండా పట్టణ శివార్లలో పంటపొలాల మధ్య పాఠశాల ఉండడంతో రోడ్డు సౌకర్యం కూడా లేదు. అలాగే వీధిలైట్లు ఏర్పాటు చేయక పోవడంతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుంది. పాములు, విషకీటకా లు పాఠశాలలోకి వస్తుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని విద్యార్థినులు ఆందోళన చెందుతున్నారు. కేజీబీవీ పాఠశాలల్లో ఇంటర్ విద్యను

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



కస్తుర్బాగాంధీ పాఠశాల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం.

- శ్యామల, కేజీబీవీ ప్రత్యేక అధికారి, ఆత్మకూరు

అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నా ప్రకటనలకే పరిమితమ వుతుంది. విద్యార్థులకు హాస్టల్ వసతి లేక పోవడంతో తరగతి గదుల్లోనే ఉంటున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి కస్తుర్బా పాఠశాల సమస్యలను పరిష్కరించేందుకు శ్రద్ధ వహించాలని విద్యార్థినులు కోరుతున్నారు.


ప్రార్థన చేస్తున్న విద్యార్థినులు

‘ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం’

ఆత్మకూరు: ప్రజాసంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్ మహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 6, 7 వార్డుల్లో జన్మ భూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ ప్రభుదాస్, డిప్యూటీ తహసీల్దార్ లోకేష్, మా జీ ఎంపీపీ వంగాల శివరామిరెడ్డి, సింగిల్ విం డో చైర్మన్ జెడ్.శ్రీనివాసరెడ్డి, టీడీపీ పట్ట ణాధ్య క్షుడు వరాల మాలిక్, కౌన్సిలర్ అల్లిసా ఉన్నారు.

పాములపాడు: సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక జన్మభూమి- మాఊరు కార్యక్రమమని మండల నోడల్ అధికారి మస్తాన్‌వలి అన్నారు. శుక్రవారం మండలంలోని జూటూరు గ్రామంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని సర్పంచ్ విజయలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. జూటూరులో ప్రాథమిక పాఠశాలకు గదుల కొరత, ఐహెచ్ఎల్ బిల్లుల మంజూరు, రెండో వా ర్డులో నీటి సరఫరా, రహదారి నిర్మాణం వంటి సమస్యలను నోడల్ అధికారి దృష్టికి తీ సు కొచ్చారు. అనంతరం రేషన్‌కార్డులు, చం ద్రన్న కానుకలు, రుణ విముక్తి పత్రాలను పం పిణీ


ఆత్మకూరులో రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న చైర్మన్


జూటూరులో...

చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశ రథ రామయ్య, తహసీల్దార్ నాగేంద్రరావు, ఎంఈవో బాలాజీనాయక్, ఈవోఆర్డీ మునిస్వా మి, ఏవో విష్ణు, నాయకులు కుమార్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

వెలుగోడు: అర్హులందరికీ సం క్షేమ పథకాలు మంజూరు చేయడమే జన్మభూమి- మాఊరు కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మండల నోడల్ అధికారి లాలాలజపతిరావు అన్నారు. శుక్రవారం మండలంలోని రేగడగూడూరు గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివనాగప్రసాద్, డీటీ శ్రీనివాసగౌడ్, ఏవో సునిత, ఎంఈవో బ్రహ్మంనాయక్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని మండల ప్రత్యేక సత్యరాజ్, త హసీల్దార్ రాజశేఖరబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఇందిరేశ్వరం గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సౌజన్య, జెడ్పీటీసీ వెంకటరాముడు, వైస్‌ఎంపీపీ పుల్లారెడ్డి సర్పంచ్‌లు కృష్ణమూర్తి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తిరుపమయ్య, టీడీపీ మండలాధ్యక్షులు కృష్ణ గౌడ్, ఎంఈవో జానకీరామ్ ఉన్నారు.

కొత్తపల్లి, జనవరి 5: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న ప్రతి దరఖాస్తుకు న్యాయం చేస్తామని నోడల్ అధికారి సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గోకవరం గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కమలాకర్, తహసీల్దార్ రామకృష్ణుడు పెన్షన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. అలాగే గ్రామ మాజీ సర్పంచ్ ఉసేన్‌రెడ్డి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫర్నీచర్ ఏర్పాటుకు రూ.2వేలను విరాళంగా అందజేశారు. అంతేకాకుండా మధ్యాహ్నం భోజన తయారీ కోసం వంటగదిని కూడా తానే పూర్తిగా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్పలత, ఏవో నాగేంద్రప్రసాద్, హౌసింగ్ ఏఈ రంగస్వామి ఉన్నారు.

‘ఆలయ భూములకు రిజిస్ట్రేషన్లు చేయరాదు’

పాములపాడు, జనవరి 5: ఆలయ భూములకు రిజిస్ట్రేషన్లు చేయరాదని వేంపెంట గ్రూపు దేవస్థాన ఈవో రామాంజనేయ శర్మ తెలిపారు. శుక్రవారం జూటూరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆదేశాల మేరకు దేవాలయం భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదని గ్రామాల్లో నోటీసులు అతికించినట్లు పేర్కొన్నారు. పదిరోజుల్లో ఎవరైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

‘ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేయాలి’

కొత్తపల్లి, జనవరి 5: మండలంలోని జడ్డువారిపల్లి, కొత్తపల్లి గ్రామాలకు ఎత్తిపోతల పథకాల నిర్మాణం కోసం ప్రభుత్వం ఆమోదం తెలపాలని సీపీఎం నాయకులు నక్కస్వాములు, సంజీవరాయుడు డిమాండ్ చేశారు. కృష్ణానదీ పక్కనే ఉన్నప్పటికీ మండలంలో నేటికి వర్షాధారంపైనే ఆధారపడాల్సి వస్తోందన్నారు. జడ్డువారిపల్లి, కొక్కెరంచ, ఎదురుపాడు గ్రామాల మధ్య నేటికి 500 ఎకరాల మెట్ట భూములకు నీళ్లు పారడం లేదని కొత్తపల్లి, లింగాపురం, నందికుంట, దుద్యాల పొలిమేరలో కూడా దాదాపు 2వేల ఎకరాల వరకు మెట్ట భూములు ఉన్నాయన్నారు. జడ్డువారిపల్లి, కొత్తపల్లి ఎత్తిపోతల పథకాన్ని ఆమోదిస్తే.. మండలమంతా సస్యశ్యామలం అవుతోందని చెప్పారు.

పనులు ప్రారంభించాలి

పాములపాడు, జనవరి 5: ఇస్కాల ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించాలని సీపీఎం నాయకులు రామేశ్వరరావు, వెంకటేశ్వరరావు, స్వామన్న డిమాండ్ చేశారు. శుక్రవారం పాములపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం చంద్రబాబు ఇస్కాల ఎత్తిపోతలను మంజూరు చేసి 2500 ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ, కేసీ కాల్వ, ఎస్ఆర్‌బీసీ కాల్వల వల్ల ఈ ప్రాంతంలోని వ్యవసాయ బావుల్లో నీరులేక సాగు, తాగునీటి కష్టాలు ఏర్పడ్డాయని చెప్పారు. సీఎం పథకానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

‘కొలనుభారతి ఆలయ జమా ఖర్చులు తెలపాలి’

కొత్తపల్లి, జనవరి 5: కొలనుభారతి అమ్మవారికి ప్రతి ఏటా ఎంత ఆదాయం సమకూరుతోంది, వాటి ఖర్చుల వివరాలు తెలపాలని ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు పుల్లయ్యగౌడ్ సంబంధిత అధికారులను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పాలకవర్గం ఏర్పడి రెండేళ్లయినా.. అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు ఎందుకు వేలం వేయలేదని ప్రశ్నించారు. అలాగే హుండీ లెక్కింపు కూడా ఏడాది దాటినా లెక్కించలేదని ధ్వజమెత్తారు. అదే విధంగా అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణ పనులు కూడా నిలిచిపోయాయని చెప్పారు. క్షేత్రం పట్ల దేవాదాయశాఖ నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు.

బనగానపల్లె టౌన్

'6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి'

కొలిమిగుండ్ల, జనవరి 5: స్థానిక మోడల్ స్కూల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మాధవి శుక్రవారం తెలిపారు. 5వ తరగతి చదువుతున్న బాలబాలికలు ప్రవేశానికి అర్హులని, వారికి అర్హత పరీక్ష ఏప్రిల్ 8వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 10 నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'సూర్యనారాయణ ఆశయ సాధనకు కృషి చేయాలి'



నివాళి అర్పిస్తున్న కార్మికులు

బేతంచెర్ల, జనవరి 5: సూర్యనారాయణ ఆశయ సాధనకు ప్రతి కార్మికుడు, కార్యకర్త కృషి చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎల్లయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. సీఐటీయూ కార్యాలయంలో ఈశ్వరయ్య అధ్యక్షతన సూర్యనారాయణ 30వ వర్ధంతి శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఐటీయూ కార్యాలయం నుంచి లారీ, జీపు, హమాలీ, ఉపాధి, వివిధ కార్మిక సంఘాలకు చెందిన 200 మంది వాహనాల్లో సిమెంట్‌నగర్‌లోని ఆయన సమాధి వద్ద నివాళి అర్పించారు.

విరాళంగా పుస్తకాలు



పుస్తకాలు అందజేస్తున్న అనూరాధ

బనగానపల్లె, జనవరి 5: బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2008-11 బ్యాచ్ విద్యార్థిని అనూరాధ రూ.11వేలు విలువ చేసే పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ప్రిన్సిపాల్ స్వర్ణలతాదేవికి శుక్రవారం అందచేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు నాగేంద్రరెడ్డి, సెక్రటరీ చంద్రశేఖర్, అధ్యాపకుడు వెంకటేశ్వర రెడ్డి, నాగార్జున రాజు, రామసుబ్బారెడ్డి, జగన్నాథ రెడ్డి ఉన్నారు.

మహిళపై దాడి

కొలిమిగుండ్ల, జనవరి 5: మండల పరిధిలోని కోరుమానుపల్లెలో శుక్రవారం పద్మావతి అనే మహిళపై అదే గ్రామానికి చెందిన కొండయ్య, నాగేంద్రతో పాటు మరో వ్యక్తి దాడి చేశారు. పొలం రస్తా విషయంలో వీరు పద్మావతితో గొడవ పడ్డారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

సంజామలలో సీహెచ్‌సీ

- రూ.1.20 కోట్లతో భవన నిర్మాణం
- జూన్ నాటికి మెరుగైన వైద్యసేవలు

సంజామల, జనవరి 4: సంజామల ప్రజలకు త్వరలో మెరుగైన వైద్యసేవలు అందనున్నాయి. పీహెచ్‌సీని ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేస్తూ సీహెచ్‌సీగా మార్చనుంది. ప్రస్తుతం 24 గంటలు వైద్యశాలగా ఉన్న ఈ ఆరోగ్య కేంద్రం సీహెచ్‌సీ స్థాయితో శస్త్ర చికిత్స సేవలు అందనున్నాయి. సీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.1.20 కోట్లు వెచ్చించింది. పీహెచ్‌సీ ఆవరణలోనే 12 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భవన నిర్మాణం పూర్తి అయ్యాయి. ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీహెచ్‌సీ ఏర్పాటు చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో మెరుగైన వైద్య సేవలు :
మండల ప్రజలకు సంజామలలో సీహెచ్‌సీ ఏర్పాటు చేయడంతో జూన్ నాటికి రోగులకు మెరుగైన వైద్యసేవలుఅందనున్నాయి. మండలంలోని గర్భిణులు ప్రసవం కోసం కోవెలకుంట్ల, జమ్మలమడుగు, నంద్యాల పట్టణాలకు వెళ్లేవారు. వీరికి ప్రసవాలతో కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు కూడా అందుబాటులోకి వస్తాయి. చిన్నపిల్లలకు ప్రత్యేక వైద్యం, దంత వైద్యం మండల ప్రజలకు వైద్యఆరోగ్య శాఖ అందుబాటులోకి తీసుకరానుంది.



సంజామలలోని సీహెచ్‌సీ భవనం

హర్షణీయం



మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయం. సీహెచ్‌సీ ఏర్పాటుతో వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు.

- కార్తీక్ , కానాల

పేదలకు వరం



సీహెచ్‌సీ ఏర్పాటు పేదలకు వరం. చిన్నపిల్లలు, వృద్ధులు, బాలింతలకు వైద్యం అందిస్తే కష్టాలు ఉండవు. ప్రైవేటు డాక్టర్ల వద్దకు వెళ్లాల్సిన పని ఉండదు.

- ఓబులేసు, సంజామల

'బీజేపీ మాదిగలకు నమ్మకద్రోహం చేసింది'



మాట్లాడుతున్న దండు వీరయ్య మాదిగ

బనగానపల్లె, జనవరి 5: అధికారంలోకి వచ్చాక షెడ్యూల్డ్ కులాలను వర్గీకరణ బిల్లు తెస్తామని చెప్పి భారతీయ జనతా పార్టీ మాదిగలకు నమ్మక ద్రోహం చేసిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య మాదిగ విమర్శించారు. శుక్రవారం స్థానిక అతిథి గృహంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు వర్గీకరణ విషయంలో తటస్థంగా ఉండడం శోచనీయమన్నారు. వర్గీకరణపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకొనిపోవాలని డిమాండ్ చేశారు. మాదిగ చర్మకారు, డప్పు కళాకారులను ప్రభుత్వం ఆదుకొని రూ.3వేలు పింఛన్ ఇవ్వాలని, రూ.5లక్షల వరకు పూచీకత్తు లేని రుణాలు ఇవ్వాలని, చెప్పులు కుట్టుకొనే వారికి బంక్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పూలరాజు మాదిగ, బేతంచెర్ల మండల అధ్యక్షుడు రామసుబ్బయ్య, బాలమద్దిలేటి, రామకృష్ణ, కడియం శ్రీను, చౌడయ్యపాల్గొన్నారు.

ఆల్‌రౌండ్ చాంపియన్ నెహ్రూ హై స్కూల్



గెలుపొందిన విద్యార్థులతో హరినాథ్‌రెడ్డి

బనగానపల్లె, జనవరి 5: కోవెలకుంట్ల జోనల్ క్రీడలు, ఆటల పోటీల్లో నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఆల్‌రౌండ్ చాంపియన్ షిప్‌సాధించారు. అండర్-14 విభాగంలో హాకీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్‌లో ప్రథమస్థానం, 100 మీటర్ల విభాగంలో శంకర్ రెడ్డి ప్రథమ, రవీంద్రనాయక్ ద్వితీయ, లాంగ్ జంప్‌లో మనోజ్ ద్వితీయ, శంకర్‌రెడ్డి తృతీయ, హై జంప్‌లో వికాస్ ద్వితీయ, శంకర్‌రెడ్డి తృతీయ, ఫుట్‌బాల్‌లో సాజిద్ ప్రథమ, బాల తేజ తృతీయ, డిస్కర్స్ త్రోలో రాజుసింగ్ ద్వితీయ, రిలే విభాగంలో తృతీయ స్థానం సాధించారని కరెస్పాండెంట్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. అండర్-17 విభాగంలో హాకీ, త్రోబాల్, హ్యాండ్‌బాల్‌లో ప్రథమ స్థానం, 200 మీటర్ల పందెంలో వీరేష్ తృతీయ, 100 మీటర్ల పందెంలో నాగార్జున ద్వితీయ స్థానం, హై జంప్‌లో గురుప్రసాద్ తృతీయ, రిలే విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులను హెచ్‌ఎం కమల్‌తేజారెడ్డి, డైరెక్టర్ రవితేజారెడ్డి అభినందించారు.

జోనల్ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

అవుకు, జనవరి 5: జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో మండలంలోని గుండ్లశింగవరం ఉన్నత పాఠశాల విద్యార్థులుప్రతిభ చాటారు. డిసెంబర్ చివర్లో అవుకులో నిర్వహించిన అండర్-17 కబడ్డీ విభాగంలో విన్నర్‌గా, ఫుట్‌బాల్‌లో రన్నర్స్‌గా, 200 మీటర్ల విభాగంలో ప్రథమ స్థానం, అండర్-14 విభాగంలో 400 మీటర్ల విభాగంలో తృతీయ స్థానం సాధించారని ప్రధానోపాధ్యాయుడు రామ్‌నాయక్ శుక్రవారం తెలిపారు. విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు.

'స్వచ్ఛభారత్ అందరి బాధ్యత'

కోవెలకుంట్ల, జనవరి 5: స్వచ్ఛభారత్ అందరి బాధ్యత అని శ్రీ విద్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ విద్య ఉన్నత పాఠశాల ఆవరణలోని ఆటస్థలంలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకొనేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో నరేష్, కరెస్పాండెంట్ నాగలక్ష్మిబాయి, డాక్టర్ నాగచైతన్య, రమేష్ పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శశికళ అధ్యక్షతన కళాశాలలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కళాశాల ఆవరణలోని రహదారి పక్కన పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి శివారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బనగానపల్లెలో..

బనగానపల్లె, జనవరి 5: స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు శుక్రవారం స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు.

ఇన్‌చార్జి హెచ్‌ఎం ఫాతిమా ఆధ్వర్యంలో విద్యార్థినులు వివిధ రకాల వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రక్తదానం చేయాలని, బహిరంగ మల విసర్జన చేయకూడదని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలి: ఎమ్మెల్యే బీసీ

బేతంచెర్ల, జనవరి 5: పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో 140 మంది కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని అడిగిన కార్మికులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని పాణ్యం మాజీ ఎమ్మెల్యే , డీజేఎంఎం అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి యాజమాన్యానికి సూచించారు. మండల పరిధిలోని సిమెంట్‌నగర్ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో శుక్రవారం సాయంత్రం విధులు తొలగించిన కార్మికులు గేటు వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి ఫ్యాక్టరీకి చేరుకొని కార్మికులతో గేట్ మీటింగ్, యాజమాన్యంతో చర్చలు జరిపారు. పాణ్యం సిమెంట్‌ఫ్యాక్టరీ ఎండీ శ్రీధర్ రెడ్డితో తొలగించిన కార్మికులకు రావాల్సిన జీతభత్యాలను వెంటనే చెల్లించాలని, వారిని విధుల్లోకి తీసుకోవాలని సూచించడంతో శ్రీధర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజేఎంఎం ఉపాధ్యక్షుడు రామచంద్రుడు, సహ ఉపాధ్యక్షుడు నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగమద్దయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కంబయ్య పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న కాటసాని

'పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు'



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

అవుకు, జనవరి 5: పార్టీలకఅతీతంగా టీడీపీ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వేములపాడులో నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో సీసీ రోడ్ల ఏర్పాటుకు రూ.కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి భూమి పూజ చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లుల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని, లేకుంటే చర్యలు తప్పవని కార్యదర్శి నాగార్జునను హెచ్చరించారు. గృహాల కోసం 153, రేషన్‌కార్డుల కోసం 10, పింఛన్ల కోసం 29, అన్నవరంలో రేషన్‌కార్డుల కోసం 9, గృహాల కోసం 135, పింఛన్ల కోసం 18 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, సంగపట్నం నాయకుడు ఉగ్రసేనారెడ్డి, వేములపాడు మాజీ సర్పంచు సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచు సురేష్‌కుమార్, తహసీల్దారు సంజీవయ్య, ఈవో పీఆర్డీ వెంకటరంగనాయక్ పాల్గొన్నారు.

బనగానపల్లె మండలంలో..



మురుగు నిల్వ ఉండడంతో అధికారులను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లె రూరల్, జనవరి 5: గ్రామాల్లో అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తే సహించనని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి హెచ్చరించారు. మండలంలోని పెద్దరాజు పాలెంలో శుక్రవారం సాయంత్రం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ప్రధాన రహదారిలో మురుగు నిల్వ ఉండడంపై మండిపడ్డారు. సీసీ రోడ్డు నిర్మాణానికి కొందరు వ్యక్తులు అడ్డు పడుతున్నారని ఆయన దృష్టికి తేవడంతో రెండు రోజుల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. గ్రామంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. అనంతరం ఆయా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించారు. గ్రామంలో మినీ వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ నాగరాజుయాదవ్, సర్పంచు జనార్దన్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటరెడ్డి, తహసీల్దారు నూకరాజు, ఎస్‌ఐ రాకేష్, ఎంఈవో స్వరూప, సీడీపీవో భవాని పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలు వినియోగించుకోండి'

బనగానపల్లె రూరల్, జనవరి 5: అర్హులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సోమశేఖర రెడ్డి, ఎంపీడీవో వెంకటరెడ్డి, తహసీల్దారు నూకరాజు పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దారు ఆధ్వర్యంలో పసుపలలో ఎంపీడీవో ఆధ్వర్యంలో కృష్ణగిరి గ్రామంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి పసుపల గ్రామంలో 116, కృష్ణగిరి గ్రామంలో 14 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పసుపులలో డాక్టర్ నాగసాయి, కృష్ణగిరిలో డాక్టర్‌సుబ్బయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.

సంజామల మండలంలో..

సంజామల, జనవరి 5: మండలంలోని ముదిగేడు, ఎగ్గోని గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలను నిర్వహించారు. వెలుగు అధికారులు, సిబ్బంది చంద్రన్న బీమాపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు, మరుగుదొడ్లు మంజూరు చేయాలని వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.

కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు, సంజామల పీహెచ్‌సీ డాక్టర్ గోపాల్, డిప్యూటీ తహసీల్దారు విజయకుమార్, ఆర్‌ఐ ప్రసాద్ బాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో..



చంద్రన్న సంక్రాంతి కిట్‌ను పంపిణీ చేస్తున్న నోడల్ ఆఫీసర్ పుల్లయ్య

కొలిమిగుండ్ల, జనవరి 5: మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో ఎంపీడీవో శోభారాణి, గొర్విమానుపల్లెలో తహసీల్దారు ఆంజనేయులు ఆధ్వర్యంలో జన్మభూ మి గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ పుల్లయ్య మాట్లాడుతూ గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. గొర్విమానుపల్లెలో టీడీపీ మండల అధ్యక్షుడు రామేశ్వర రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పైపులైన్ నిర్మించడానికి ఎమ్మెల్యే బీసీ రూ.16 లక్షలు మంజూరు చేశారని గుర్తుచేశారు. పెట్నికోటలో వైసీపీ నాయకుడు పాపిరెడ్డి మాట్లాడుతూ పాలిష్ ఫ్యాక్టరీలకు ప్రస్తుతం 7 గంటలు మాత్రమే కరెంట్ సరఫరా జరుగుతోందని, 24 గంటలు పాటు సరఫరా చేయాలని కోరారు.

కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు ఫకూర్ అహ్మద్, ఈవోఆర్డీ విజయరాజు, రామేశ్వర రెడ్డి, పాపిరెడ్డి, హౌసింగ్ ఏఈ వాసుదేవరెడ్డి, ఏపీఎన్వోభా భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ పులి ప్రకాష్ రెడ్డి, సర్పంచు తులశమ్మ, రామాంజనేయులు, పీఆర్‌ఏఈ ఇబ్రహీంఖాన్, ఆర్‌ఐ శివరామారావు, అధికారులు పాల్గొన్నారు.

బేతంచెర్ల మండలంలో..



చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న తహసీల్దారు

బేతంచెర్ల, జనవరి 5: మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె, ఆర్ బుక్కాపురం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. ఆయా గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన జన్మభూమి గ్రామ సభలు నోడల్ అధికారి వెంకటరమణ, తహసీల్దారు అంజనాదేవిలు నిర్వహించారు. సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హుల వారందరికి వర్తింపజేయాలని ఎంపీపీ కృష్ణమ్మ, మండల ఉపాధ్యక్షుడు మునీశ్వర రెడ్డి అధికారులను కోరారు.

ఆర్ కొత్తపల్లెలో 16 మందికి కొత్త రేషన్‌కార్డులు, ముగ్గురికి ఇళ్ల పట్టాలు, ఆర్ బుక్కాపురంలో 15 మందికి కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎంపీపీ కృష్ణమ్మ, మునీశ్వర రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ అశోక్‌కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌కుమార్, ఎంఈవో సోమశేఖర్ పాల్గొన్నారు.

కోవెలకుంట్ల మండలంలో..

కోవెలకుంట్ల: మండలంలోని బిజినవేముల, వెలగటూరు గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి కొండారెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకులు ప్రహ్లాదరెడ్డి, వరప్రసాద్ రెడ్డి, ధనుంజయుడు బిజినవేములలో 17 రేషన్‌కార్డులు, వెలగటూరులో 4 రేషన్‌కార్డులు, బిజినవేములలో 91 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1200 ప్రకారం ఉపకార వేతనాల మం జూరు పత్రాలు, స్వయం సహాయక సంఘాలకు రూ.1,33,803 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, మరుగుదొడ్లకు బిజినవేములలో 195, వెలగటూరులో 76 దరఖాస్తులు అందినట్లు డిప్యూటీ తహసీల్దారు హుస్సేన్‌బాషా తెలిపారు.

కార్యక్రమంలో సర్పంచులు ప్రశాంతి, ఎల్‌వీ సుధాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు అవుకు రాధాకృష్ణ, బాలయ్య, ఎంపీడీవో రామకృష్ణ, వెలుగు ఏపీఎం బాబు, ఎంఆర్‌ఐ బాషా పాల్గొన్నారు.

నేడు శివవరానికి ఎమ్మెల్యే

అవుకు, జనవరి 5: మండలంలోని శివవరం గ్రామంలో శనివారం నిర్వహించే జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి హాజరవుతున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామంలో రూ.60 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహిస్తారన్నారు. గ్రామంలో జరిగే అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

బనగానపల్లె, జనవరి 5: మండలంలోని పాతపాడు ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం మద్దిలేటి ఆధ్వర్యంలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులు వివిధ పాటలకు సాంప్రదాయ పద్ధతిలో నృత్యం చేశారు. కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శ్రీదేవి, శైలజకుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాతా

సంజామల, జనవరి 5: ఆర్థిక అక్షరాస్యతపై శుక్రవారం కళాజాత నిర్వహించారు. ఆకుమళ్ల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాముడు ఆధ్వర్యంలో రాముడు ఆధ్వర్యంలో కళాజాత ఏర్పాటు చేశారు. కడప జిల్లా మైదుకూరు మండలం కేఎస్ రూరల్ మీడియా కళాజాత బృందం సభ్యులు రమేష్, వెంకటరమణలు కళాజాత నిర్వహించారు. ఆర్థిక అక్షరాస్యత, సామాజిక ఆర్థిక భద్రత, డిజిటల్ లావాదేవీలు, రూపేకార్డు, పొదుపు మహిళల రుణాలు, డిపాజిట్లపై వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డు ఆఫీసర్ నవీన్‌కుమార్; బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

అదుపు తప్పి ట్రాక్టరు బోల్తా

అవుకు, జనవరి 5: మండలంలోని గుండ్లశింగవరం సమీపంలో ట్రాక్టరు అదుపు తప్పి బోల్తా పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. తాడిపత్రి నుంచి ఇటుకల లోడును తీసుకొని బనగానపల్లెకు వెళ్తుండగా గుండ్లశింగవరం సమీపంలోకి వచ్చే సరికి ట్రాక్టరు అదుపు కాక పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. డ్రైవర్ కుళ్లాయప్పను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

పింఛన్ల పంపిణీ

కోవెలకుంట్ల, జనవరి 5: ప్రకృతి పీఠం అధ్యక్షుడు నరసింహారెడ్డి శుక్రవారం వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. నరసింహారెడ్డి సొంత నిధులతో 50 మందికి, దాతలతో మరో 50 మందికి పంపిణీ చేశారు. జనవరి నెల నుంచి కేవలం 100 మంది వృద్ధులు, వికలాంగులకు రూ.200 ప్రకారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జమాల్‌రెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం నారాయణ స్వామి న్యాయవాది విష్ణుమనోహర్ రెడ్డి పాల్గొన్నారు.



పింఛన్ పంపిణీ చేస్తున్న నరసింహారెడ్డి

కుక్కల దాడిలో 12 గొర్రెల మృతి

డోన్(రూరల్), జనవరి 5: డోన్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కుక్కలు దాడి చేసిన సంఘటనలో 12గొర్రెపిల్లలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన మద్దిలేటి గొర్రె మంద మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే శుక్రవారం కుక్కల మందపై దాడి చేశాయి. ఈ దాడిలో 12గొర్రెపిల్లలు మృతిచెందాయి. దీంతో తనకు రూ.60వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

ప్రజల వద్దకే ప్రభుత్వం

కోట్రికె గాయత్రీదేవి

డోన్, జనవరి 5: టీడీపీ ప్రభుత్వం ప్రజల వద్దకే వచ్చి సంక్షేమ ఫలాలు అందిస్తోందని డోన్ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రికె గాయత్రిదేవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 6, 7వవార్డులలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రిదేవి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అర్హులైన పేదలందరికీ పింఛన్లు, పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నారన్నారు. మూడున్నరేళ్లలో డోన్ మున్సిపాలిటీలో ఎంతో అభివృద్ధిని సాధించామన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేలు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం ఎన్నో అవకాశాలను కల్పిస్తోందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలు నిర్వహించి బహుమతులను చైర్‌పర్సన్ అందజేశారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోట్రికె ఫణిరాజ్, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ కేశవయ్యగౌడ్, జిల్లా టీడీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ విజయభట్టు, కిషన్‌సింగ్, వెంకటరాముడు, మధుసూదన్‌గౌడ్, గురుస్వామియాదవ్, రవూఫ్, కౌన్సిలర్లు ఆదినారాయణరెడ్డి, సుల్తాన్‌బీ, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్‌రాజు పాల్గొన్నారు.

కమలాపురం జన్మభూమి రసాభాస: డోన్ మండలంలోని కమలాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం రసాభాసాగా మారింది. సర్పంచ్ రేగటి రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జన్మభూమి సభ జరిగింది. ఈ సభ అంతా రసాభాసాగా సాగింది. మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపుల్లో దళారులు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారని పలువురు నిరసన గళం విప్పారు. ఒక్కో మరుగుదొడ్డికి రూ.3వేలు వసూళ్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దీంతో కొద్దిసేపు సభలో గందరగోళం ఏర్పడింది. మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపుల్లో దళారుల ప్రమేయం లేకుండా చూడాలని పలువురు డిమాండ్ చేశారు. దీంతో లబ్ధిదారులకు నేరుగా బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని ఈవోఆర్డీ మణిమంజరి హామీ ఇచ్చారు. గ్రామంలోని ఇద్దరు వితంతువులు, పలువురు వృద్ధులు పింఛన్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అర్హులకు పింఛన్లు వచ్చేలా చూస్తామని తహసీల్దార్ మునిక్రిష్ణయ్య హామీ ఇచ్చారు. అదే విధంగా చిన్నమల్కాపురం గ్రామంలో సర్పంచ్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఎంపీపీ టి.ఇ.లక్ష్మిదేవి హాజరయ్యారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులను అందజేశారు. అదే విధంగా చంద్రన్న బీమా కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్యాథరిన్, ఏఈ నారాయణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు తిమ్మయ్యయాదవ్, చిన్నతిమ్మయ్య యాదవ్, వలసల బాలుడు పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న చైర్‌పర్సన్ గాయత్రిదేవి



రుణమాఫీ పత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

వెల్దుర్తి, జనవరి5: గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని నోడల్ ఆఫీసర్ జుబేదా బేగం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రత్నాపల్లె, ఎల్.నగరం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టు తిరుగుకుండా అధికారులే మీ వద్దకు వచ్చి మీ సమస్యలు పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శైలజా, తహసీల్దార్ రామాంజులునాయక్, ఎంపీడీవో అబ్దుల్‌వహీద్, అధికారులు పాల్గొన్నారు.

ప్యాపిలి, జనవరి 5: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా గొర్రెల పెంపకందాఆరుల సంఘం చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బొంచెర్వుపల్లి, రాచర్ల, అలేబాదు, మునిమడుగు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ చంద్రన్న బాట కార్యక్రమంతో మారుమూల గ్రామాలు సైతం నందనవనంగా మారాయన్నారు. ఉపాధి బిల్లులు కూడా ఏడాది నుంచి రావడం లేదని గగ్గోలు పెట్టారు. అనంతరం ఆయా గ్రామాల్లో చంద్రన్న కానుకలు, డ్వాక్రా రుణమాఫీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, తహసీల్దార్ గోవింద్‌సింగ్, మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు, టీడీపీ నాయకులు అలేబాదు పరమేష్, సర్పంచులు సువర్ణమ్మ, మహాలక్ష్మి, టీడీపీ నాయకులు బొంచెర్వుపల్లి క్రిష్ణయ్య, కాంతారావు, శ్రీరాములు, మధుసూదన్‌రెడ్డి, రజనీయాదవ్, ఆర్టీసీ కృష్ణమూర్తి, వెంకటరాముడు, మల్లయ్య, మల్లారెడ్డి, రాచర్ల శ్రీరాములు, ఓబులేసు, పెద్దరాజు, శ్రీధర్, మాబుసాబ్, అధికారులు పాల్గొన్నారు.

క్రిష్ణగిరి, జనవరి 5: జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని మాజీ జడ్పీటీసీ సభ్యులు కేఈ జయన్న అన్నారు. శుక్రవారం టి.గోకులపాడు, తొగర్చేడు గ్రామాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్క్రీనింగ్ కమిటీ సభ్యులు ఆలంకొండ నబిసాహెబ్, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కటారుకొండ మర్రిశ్రీరాములు ప్రత్యేకాధికారి రఘునాథరెడ్డి, తహసీల్దార్ రామసుబ్బయ్య, ఎంపీడీవో మురళీమోహనమూర్తి, ఉపతహసీల్దార్ రూపలత, ఏఈలు వహీద్‌సాహెబ్, ఇర్ఫాన్ పాలొల్గొన్నారు.

'మురుగు నీటిని ఆపాలి'

డోన్(రూరల్), జనవరి 5: కమలాపురం గ్రామంలో దళితుల కాలనీకి వెళ్లే మురుగునీటిని ఆపాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగనాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం కమలాపురం గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో తహసీల్దార్ మునిక్రిష్ణయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు సుంకయ్య, రాధాక్రిష్ణ, నక్కిశ్రీకాంత్, నారాయణ, సురేంద్ర, అబ్బాస్, శివన్న పాల్గొన్నారు.

సూర్య నారాయణకు నివాళి

డోన్(రూరల్), జనవరి 5: సీపీఎం నాయకుడు సూర్యనారాయణ 30వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం డోన్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు కొండయ్య, మద్దయ్య, శివరామ్, రామాంజనేయులు, భాస్కర్‌రెడ్డి, నాగమద్దయ్య పాల్గొన్నారు.

చెక్‌బౌన్స్ కేసులో ఏడాది జైలు శిక్ష

డోన్, జనవరి 5: చెక్‌బౌన్స్ కేసులో ఏడాది జైలు శిక్ష విధిస్తూ డోన్ కోర్టు జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఆంజనేయులు శుక్రవారం తీర్పు చెప్పారు. పట్టణానికి చెందిన గురుదేవి నాలుగేళ్ల క్రితం ప్రభుత్వాసుపత్రిలో ఏఎన్ఎంగా పనిచేసే సుశీలమ్మకు రూ.4లక్షలు అప్పుగా ఇచ్చింది. ఈ అప్పును చెల్లించేందుకు సుశీలమ్మ చెక్‌ను గురుదేవికి ఇచ్చారు. అయితే చెక్ బౌన్స్ కావడంతో కోర్టును ఆశ్రయించారు. వాదనలు, ప్రతివాదనలు విన్న తర్వాత డోన్ కోర్టు జడ్జి ఆంజనేయులు ఏడాది జైలు శిక్షను సుశీలమ్మకు విధిస్తూ తీర్పు చెప్పారు. అదే విధంగా రూ.4.30లక్షల జరిమానా విధిస్తూ గురుదేవికి చెల్లించాలని తీర్పు చెప్పారు.

సారా విక్రేతల అరెస్టు

డోన్(రూరల్), జనవరి 5: డోన్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని బుక్కాపురం గ్రామంలో సారా విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ సోమశేఖర్‌రావు శుక్రవారం తెలిపారు. వారి వద్ద నుంచి 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎల్.బండ గ్రామంలో నాటుసారా తయారీ కేంద్రంపై దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో 670లీటర్ల బెల్లం ఊట, 10లీటర్ల సారా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, రాధ, రాణి, విజయచంద్రుడు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్యాపిలి, జనవరి 5: మండలంలోని మునిమడుగు గ్రామంలో ఇటీవల నాగశేషులు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి టీడీపీ నాయకుడు అలేబాదు పరమేష్ శుక్రవారం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని భార్య లక్ష్మీదేవికి ఈ మొత్తాన్ని అందజేశారు.

హంద్రీ కాలువలో మృతదేహం

వెల్దుర్తి, జనవరి 5: మండలంలోని మల్లెపల్లి గ్రామ సమీపం వద్ద ఉన్న హంద్రీ-నీవా కాలువలో ఓ వ్యక్తి మృతదేహం కొట్టుకవచ్చింది. మృతదేహంపై ఎరుపు కలర్ డ్రాయర్ మాత్రమే ఉండి, మూడురోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కర్నూలుకు తరలించి ఎస్ఐ ఖాజావలి తెలిపారు. లస్కర్ చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేటి నుంచి తాత్కాలికంగా వేరుశనగ కొనుగోళ్లు బంద్

డోన్, జనవరి 5: డోన్ మార్కెట్‌యార్డులోని వేరుశనగ కొనుగోలు కేంద్రంలో శనివారం నుంచి తాత్కాలికంగా కొనుగోళ్లను బంద్ చేసినట్లు మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్ శుక్రవారం తెలిపారు. మార్కెట్‌యార్డులోని గోదాములన్నీ ఇప్పటికే కొనుగోలు చేసిన వేరుశనగ బస్తాలతో నిండిపోయాయన్నారు. ఆవరణలోని షెడ్లలోనూ వేరుశనగ బస్తాలు నిండిపోయాయన్నారు. మొత్తం ఒకలక్షా50వేల బస్తాలు నిల్వ ఉండడంతో కొనుగోలు చేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. మార్కెట్‌యార్డులో నిల్వ ఉన్న బస్తాలను రవాణా చేసిన తర్వాత మళ్లీ రైతుల నుంచి వేరుశనగ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు సహకరించి దిగుబడులు తీసుకరావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

'పొదుపు మహిళలకు రూ.69 లక్షల వడ్డీ మాఫీ'

డోన్, జనవరి 5: డోన్ మున్సిపాలిటీలోని పొదుపు మహిళలకు రూ.69 లక్షల వడ్డీ మాఫీ అయినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రికే గాయత్రిదేవి శుక్రవారం తెలిపారు. వడ్డీ మాఫీని పొదుపు మహిళల ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు వడ్డీ మాఫీ విడుదల చేశారని పేర్కొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీల్లోని వివిధ 30 పొదుపు గ్రూపులకు రూ.3లక్షల రివాల్వింగ్ ఫండ్ మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. ఒక్కొక్క గ్రూపుకు రూ.10వేలు ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో వైద్యశిబిరం

డోన్, జనవరి 5: సౌత్‌సెంట్రల్ రైల్వే గుంతకల్లు డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రాక్ మెన్లకు వైద్యశిబిరం నిర్వహించారు. చర్మవ్యాధి నిపుణుడు రమేష్, ఆర్థోపెడిక్ నిపుణులు మురళీ, ఈఎన్‌టీ దామోదర్, రైల్వే హాస్పిటల్ అడ్మిని శశివర్మ, డాక్టర్లు విజయలక్ష్మి దాదాపు 100మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజన్ అధ్యక్షుడు ఖాజా, బ్రాంచ్ చైర్మన్ మధుసూధన్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వర్కింగ్ చైర్మన్ మల్లికార్జున, వైస్‌చైర్మన్ బషీర్‌నాయక్, సభ్యులు రవిశేఖర్, రహిమాన్, రంజిత్, చంద్రశేఖర్, అసన్‌అలీఖాన్, రామకుమార్ పాల్గొన్నారు.